19-11Pg1FB.qxd:19-11Pg1FB.qxd 01/01/01 10:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 291 పేజీలు: 12 వెల: 6.50

కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన గెహ్లోత్

9లో




సోమవారం రియోడిజెనీరోలో జరిగిన జి-20 సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ ప్రభృతులు

## పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

### జి-20 ప్రారంభ సదస్సులో ప్రధాని మోడీ

**రియోడిజెనీరో, నవంబరు 18:** పేదరికం, ఆకలిదప్పులనుంచి ప్రజలను విముక్తిచేసే కార్యాచరణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జి20 దేశాలకు ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. >>2

# ఏడు కీలక బిల్లులు ఆమోదం



'స్థానిక' పోటీకి సంతానం నిబంధన ఇకలేదు..

ఆరోగ్యవర్సిటీ, పంచాయతీరాజ్ సవరణ, లాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లులు ఆమోదం

మెడికల్ ప్రాక్టీషనర్ల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు,వీటిని అసెంబ్లీ నిశితంగా చర్చించి ఆమోదించారు.అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 2017-18, 2018-19, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ. ప్రవేశ పెట్టారు.

డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.తీసుకు వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ.. ఓటింగ్ నిర్వహించాలనుకున్నారు.అయితే సభ బిల్లును ఆమోదించింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరపున పంచాయితీరాజ్ డిమాండ్‌కింద 11,846.92 కోట్ల గ్రాంట్, గ్రామీణాభివృద్ధి గ్రాంట్ కింద 7949.87కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభలో ప్రవేశపెట్టా

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్.. నైపుణ్యాభివృద్ధి,శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద500.51 కోట్ల గ్రాంట్ పెట్టపెట్టారు. **ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.** వైద్యం ఆరోగ్యం కింద 18421.04 కోట్ల గ్రాంట్. **ఎస్సీసంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి..** సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్ **స్త్రీ.శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి** మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్.. ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్.. లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ **ఎన్ఎండీ ఫరూఖ్** మైనారిటీల సంక్షేమం కింద 2808.75 కోట్ల గ్రాంట్.. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ 1227 కోట్లు గ్రాంట్ సభ ముందు పెట్టారు, శాసనసభలో ముందుగా ప్రశ్నోత్తరాలు. అనుసరణగా జీరో అవర్ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున ఏపీ పంచాయతీరాజ్ సవరణ 2024 బిల్లు ప్రవేశ పెట్టారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఏపీ మునిసిపల్ లా సవరణబిల్లు 2024 ప్రవేశ పెట్టారు,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు 2024, ఏపీ ఆయుర్వేదిక్, హోమియోపతిక్ మెడికల్ >>2

## 3గంటలలోపే వెంకన్న దర్శనం!



శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుతో అమలు

టిటిడి ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం పెంపు

అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్, లేదా ప్రభుత్వశాఖలకు బదలీ


టిటిడి బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు సర్వదర్శనంలో రెండు, మూడు గంటల్లోపే దర్శనభాగ్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశంలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్దంచేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి, నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు చూస్తామని వెల్లడించింది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. ఉద్యోగులను విఆర్ఎస్‌లో పంపడమా లేక ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించారు. శ్రీవారిని దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పు చేసి ప్రత్యామ్నాయంగా అదేవిధానంలో భక్తులకు దర్శనం కల్పించడం >>2

## కేబినెట్ భేటీ వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహానికి కుటుంబసభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం సాయంత్రంవరకు సీఎం అక్కడే ఉంటారు. ఈకారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేశారు.ఈ సమావేశం ఈ నెల 20వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది.

## ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం



### ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్దిష్ట కాలవ్యవధితో ప్రణాళికలు రూపొందించి విద్యుత్తు రంగంతో పాటు రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామన్నారు.ఎక్స్ వేదిక సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ట్వీట్‌లో ప్రజలకు పలు విషయాలు వెల్లడించారు.రాష్ట్రాభ్యున్నతి కోసం అసెంబ్లీలో ఏడు కీలక బిల్లులు పెట్టి ఆమోదం పొందామన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది. ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు >>2





సోమవారం టిటిడి బోర్డు తొలి సమావేశ దృశ్యం

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!

>>తోబాటు ఆదాయవనరులను ఇబ్బంది లేకుండా నేరుగా నిధులు టిటిడికి జమఅయ్యేలా చూడనున్నారు. రోజువారీగా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల కోటా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసిలతోబాటు వివిధ రాష్ట్రాల పర్యాటకశాఖలకు ఇచ్చే 4వేలఎస్ఇడి దర్శన టిక్కెట్ల కోటాను పూర్తిగా రద్దుచేయాలని నిర్ణయించారు. టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశం సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా ఎనిమిదిగంటలపాటు జరిగింది. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తీసుకున్న నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ముఖ్యంగా 2019వ సంవత్సరం నుండి ప్రస్తుతం కొనసాగుతున్న శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేసి ప్రత్యామ్నాయంగా మరో విధానంలో ఇదే దర్శనాలు అమలుచేయాలని, నిధులను నేరుగా టిటిడిలో జమఅయ్యేలా చూడాలని నిర్ణయించారు. తిరుమలకొండకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాల మెనూలో అదనంగా కొత్త ఆహారపదార్థాన్ని చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శారదాపీఠానికి చెందిన మఠం నిర్మాణంలో అవతవకలు, ఆక్రమణలు జరిగినట్లు టిటిడి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భవనం లీజును రద్దుచేయాలని తీర్మానించారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అంకితభావసేవలందించిన ఉద్యోగులకు ఇచ్చే బ్రహ్మోత్సవ బహుమానాన్ని 10శాతం పెంచాలని నిర్ణయించారు. తద్వారా శాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించేందుకు ఆమోదించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి సంబంధించిన కానుకల డిపాజిట్లను ప్రైవేట్ బ్యాంకుల్లో నుండి వెనక్కుతీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిర్ణయించారు. ఈ అంశంపై వచ్చే సమావేశంలో మరింత కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఇక తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి అలిపిరి వద్ద పర్యాటక కార్పొరేషన్ ద్వారా దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కుతీసుకుని టిటిడికి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు. తిరుమలోని డంపింగ్‌యార్డులో ఉన్న చెత్తను మూడు నెలల్లోపే తరలించాలని నిర్ణయం. తిరుపతిలోని శ్రీనివాససేతు వారధికి గరుడవారధిగా పేరు మార్చడానికి నిర్ణయం తీసుకున్నారు.తిరుపతి అలిపిరి మార్గంలో ముంతాజ్ హోటల్‌కు గత ప్రభుత్వం ఇచ్చినలీజును రద్దుచేస్తున్నట్లు ఛైర్మన్ నాయుడు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ధర్మకర్తలమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఎక్స్ ఖాతాలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంతో పోస్ట్ చేశారు. పాకిస్థాన్‌లో హిందూ సోదరీమణులు ఇలాంటి దారుణాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుందన్నారు. హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది" అని పవన్ కల్యాణ్ భావోద్వేగం వ్యక్తం చేశారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 555271
2nd Prize Rs.7000/- 32381
3rd Prize Rs.3500/-
05127 05987 07094 27083 39852
55912 63025 79796 96769 97075
4th Prize Rs.200/-
1277 1662 1809 2420 3284
3469 7234 8828 9185 9593
5th Prize Rs.100/-
1364 1747 4039 5573 6207
8003 9266 9294 9587 9747
6th Prize Rs.50/-
0087 1455 3072 4830 6387 7773
0104 1720 3100 4868 6400 8031
0233 1780 3149 5066 6636 8213
0345 1783 3182 5145 6726 8220
0612 1843 3438 5261 6782 8273
0708 1950 3551 5304 6907 8378
0720 1963 3553 5359 6973 8388
0727 2052 3673 5393 7105 8418
0742 2230 3719 5556 7351 8452
0840 2243 3871 5559 7383 8599
0894 2259 4253 5711 7413 8736
1098 2360 4378 5759 7431 8854
1143 2366 4399 5996 7439 8889
1172 2405 4431 6160 7449 8927
1183 2437 4436 6256 7456 9985
1389 2637 4503 6311 7596
1418 3041 4543 6316 7683

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 381664
2nd Prize Rs.7000/- 75463
3rd Prize Rs.3500/-
06330 11101 37577 43633 71614
81184 81959 82953 85935 89171
4th Prize Rs.200/-
1706 2711 3659 4105 5064
5209 6116 7719 8073 9096
5th Prize Rs.100/-
0574 4258 4972 5726 7930
8377 8649 8662 9342 9854
6th Prize Rs.50/-
0081 1701 3409 5703 6688 8733
0123 1713 3441 5704 6705 8780
0134 1915 3871 5751 6744 8852
0150 2041 3898 5803 6808 9003
0171 2081 3950 5815 7163 9347
0254 2129 4390 6090 7493 9394
0965 2325 4465 6098 7665 9454
0986 2335 4904 6172 7932 9518
1045 2365 4932 6268 7945 9586
1119 2682 4957 6280 7973 9610
1172 2730 4993 6348 8256 9629
1262 2800 5100 6353 8303 9771
1421 2911 5176 6358 8305 9789
1448 2992 5273 6360 8368 9842
1468 3122 5398 6461 8375 9973
1561 3310 5458 6550 8436
1588 3363 5547 6553 8610

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 794589
2nd Prize Rs.7000/- 71025
3rd Prize Rs.3500/-
11918 12803 13668 15379 43654
50875 59497 66865 69875 88995
4th Prize Rs.200/-
0134 1338 3406 5499 6573
6818 7065 8284 8299 8748
5th Prize Rs.100/-
4021 4519 4797 5630 6641
7146 7231 7917 8838 9048
6th Prize Rs.50/-
0136 2310 3656 4741 6826 8780
0149 2380 3662 4939 6899 8890
0151 2405 3695 4956 7265 8945
0214 2503 3756 5192 7446 9032
0215 2678 3817 5208 7612 9137
0449 2755 3863 5522 7666 9199
0843 2797 3971 5558 7855 9322
1137 2863 4054 5875 7929 9385
1142 2955 4073 6008 8161 9386
1170 3000 4150 6121 8186 9417
1302 3343 4245 6242 8199 9442
1678 3403 4252 6284 8315 9461
1686 3408 4359 6356 8485 9540
1809 3424 4365 6425 8517 9596
1899 3456 4377 6443 8548 9768
1916 3479 4469 6522 8623
2184 3617 4664 6781 8727

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 478688
2nd Prize Rs.7000/- 25967
3rd Prize Rs.3500/-
07692 32571 33107 36718 47157
47309 69535 81731 90577 96298
4th Prize Rs.200/-
1779 2403 2573 3376 3428
4546 5659 6018 6469 6991
5th Prize Rs.100/-
0575 0602 3287 4848 5730
5833 5873 7452 8229 9659
6th Prize Rs.50/-
0050 1852 3581 5914 6964 8636
0113 1853 3601 5921 7046 8640
0297 1939 3641 5929 7150 8709
0473 2034 3731 5986 7312 8786
0683 2164 3843 6012 7408 8800
0749 2358 4023 6070 7495 8875
0803 2517 4245 6272 7771 8902
0888 3025 4619 6454 8002 8926
1062 3071 4754 6555 8007 9302
1064 3103 4804 6578 8032 9431
1143 3108 4860 6720 8083 9468
1191 3139 4978 6756 8146 9576
1255 3194 5030 6765 8167 9719
1312 3218 5163 6839 8183 9945
1551 3355 5265 6846 8333 9961
1634 3526 5583 6871 8371
1814 3549 5830 6951 8615

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256862
2nd Prize Rs.7000/- 38613
3rd Prize Rs.3500/-
18952 23773 47552 47640 54293
69803 75665 77917 79054 93163
4th Prize Rs.200/-
0411 0555 0900 0924 1351
3518 4999 7577 8536 8920
5th Prize Rs.100/-
0653 1608 2887 3380 3976
4386 5836 8182 8840 9387
6th Prize Rs.50/-
0208 2388 4126 5670 6767 8453
0303 2606 4159 5724 6791 8523
0305 2639 4160 5783 6891 8721
0518 2881 4397 5806 7087 8806
0791 2954 4583 5898 7230 8882
1123 3003 4586 6007 7323 9064
1388 3339 4757 6023 7337 9167
1664 3456 4794 6188 7342 9215
1749 3581 4986 6209 7422 9257
1751 3591 5100 6288 7583 9263
1863 3607 5130 6494 7774 9264
1965 3638 5215 6526 7840 9284
2070 3691 5298 6611 7902 9578
2269 3821 5397 6659 8186 9888
2303 3879 5473 6708 8198 9909
2321 4035 5480 6724 8253
2356 4092 5551 6758 8254

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 869773
2nd Prize Rs.7000/- 29235
3rd Prize Rs.3500/-
12018 24541 31248 40593 46994
58951 68654 82250 92142 92571
4th Prize Rs.200/-
0807 1332 1436 2062 3495
5584 6073 7913 9375 9763
5th Prize Rs.100/-
0674 0926 1893 2742 4447
4740 4754 7163 7561 7599
6th Prize Rs.50/-
0093 1466 3408 5174 6726 8273
0343 1605 3586 5212 6916 8624
0349 1651 3629 5483 7097 8840
0366 1828 3770 5520 7149 8947
0385 2092 3788 5606 7182 8979
0595 2248 3830 5720 7246 9009
0632 2465 3910 5836 7350 9053
0635 2493 3970 6124 7381 9106
0661 2543 4031 6139 7417 9627
0832 2555 4261 6170 7457 9666
0887 2597 4382 6380 7683 9708
0996 2600 4466 6412 7756 9716
1002 2691 4597 6439 7782 9830
1193 2716 4752 6466 7916 9904
1245 2920 4858 6570 7933 9978
1263 3176 5101 6652 8031
1440 3223 5149 6711 8206

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 347294
2nd Prize Rs.7000/- 09603
3rd Prize Rs.3500/-
00534 09363 10078 15570 17983
32625 58668 72066 96947 98871
4th Prize Rs.200/-
0984 1298 2695 3437 3847
4338 5464 6527 6730 8652
5th Prize Rs.100/-
0768 2735 3630 3686 4153
5615 6589 8232 8407 9848
6th Prize Rs.50/-
0058 1613 3382 5372 7321 8507
0255 1728 3395 5478 7333 8554
0323 1866 3435 5502 7735 8621
0385 2031 4030 5693 7760 8762
0407 2091 4055 5697 7812 9024
0448 2140 4218 5729 7832 9048
0505 2280 4378 5767 7912 9181
0578 2315 4525 5776 7917 9326
0603 2370 4566 6021 7968 9348
0624 2469 4805 6110 8187 9411
0814 2480 4868 6273 8210 9458
0882 2650 4995 6363 8222 9516
0920 3029 5039 6497 8320 9662
1107 3264 5093 6562 8365 9772
1350 3293 5250 6891 8392 9955
1532 3317 5295 7016 8475
1609 3355 5341 7128 8489

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 513227
2nd Prize Rs.7000/- 23938
3rd Prize Rs.3500/-
06272 09849 17042 22491 23142
38552 50729 55401 71902 72942
4th Prize Rs.200/-
1335 1705 2037 2518 5007
6740 6975 8114 8314 8555
5th Prize Rs.100/-
0737 1213 2265 3599 5543
6058 6239 6782 7013 9134
6th Prize Rs.50/-
0058 1532 2900 4814 6585 8041
0134 1669 2987 4950 6631 8352
0210 1687 3067 5036 6768 8538
0376 1699 3159 5061 6877 8638
0485 1743 3443 5292 6884 8815
0560 1780 3477 5479 6946 9147
0655 1845 3518 5660 6998 9241
0704 2030 3524 5665 7102 9242
0723 2036 3698 5717 7275 9250
0816 2065 3726 5736 7391 9358
1152 2139 3859 5766 7421 9361
1177 2295 4244 5870 7462 9457
1185 2394 4274 6180 7940 9674
1236 2648 4399 6467 7942 9708
1311 2651 4426 6468 7991 9818
1328 2810 4436 6477 8010
1481 2856 4797 6551 8032

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734605
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00465 04553 11830 21966 29253
30482 64126 73750 87763 88827
4th Prize Rs.200/-
1299 3396 4099 4121 4306
6781 7496 7777 8461 9446
5th Prize Rs.100/-
0291 1640 2826 3234 4720
5055 6573 8097 8991 9007
6th Prize Rs.50/-
0008 1426 3163 5137 7119 8697
0047 1482 3332 5170 7176 8895
0307 1776 3336 5207 7494 8901
0388 1801 3727 5390 7526 8904
0477 2066 4048 5418 7678 9070
0497 2117 4192 5691 7724 9096
0538 2148 4474 5789 8030 9103
0551 2177 4486 5795 8044 9361
0628 2281 4509 5802 8085 9458
0790 2284 4525 5971 8171 9475
0816 2336 4655 6003 8172 9751
0849 2493 4807 6198 8276 9794
0919 2539 4820 6353 8281 9817
1037 2736 4929 6376 8303 9870
1044 3029 4932 6451 8349 9946
1120 3097 5078 6667 8365
1152 3134 5097 6841 8656

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 838274
2nd Prize Rs.7000/- 36149
3rd Prize Rs.3500/-
11609 28359 38351 38355 46032
65940 72961 78209 79123 94323
4th Prize Rs.200/-
0029 2676 3975 4985 5116
5357 5393 7689 7785 9345
5th Prize Rs.100/-
0355 1600 4140 4660 6209
6751 8018 8736 9087 9835
6th Prize Rs.50/-
0086 1605 3304 5059 7061 8638
0133 1666 3374 5192 7129 8730
0285 1707 3669 5527 7203 8832
0400 1831 3762 5681 7412 8847
0409 1955 3798 5952 7479 9191
0422 2052 3903 5954 7584 9242
0450 2141 4101 6030 7610 9313
0489 2157 4207 6046 7637 9520
0562 2379 4249 6196 7691 9593
0679 2533 4265 6212 7725 9625
0826 2706 4288 6448 7791 9661
0882 2752 4499 6556 7805 9666
0917 2799 4649 6637 7960 9711
0941 2851 4730 6947 8213 9893
1245 3020 4795 6948 8435 9992
1331 3021 4828 6962 8480
1486 3027 5024 7040 8610

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 824846
2nd Prize Rs.7000/- 68373
3rd Prize Rs.3500/-
13427 35214 35561 46290 46582
57502 79330 81425 81891 92844
4th Prize Rs.200/-
2463 5799 6469 7939 7957
8533 8562 8563 9637 9751
5th Prize Rs.100/-
3531 5577 6280 6390 6719
7811 8310 8683 9001 9657
6th Prize Rs.50/-
0041 1648 3495 5331 6401 8800
0090 1822 3528 5396 6543 8802
0171 2063 3594 5414 6641 8857
0177 2110 3660 5498 6710 8927
0262 2141 3699 5724 6828 9338
0505 2243 3787 5757 7361 9361
0520 2387 3915 5836 7386 9379
0535 2472 3985 5956 7584 9475
0565 2568 4016 6103 7732 9505
0634 2596 4147 6141 7969 9645
0742 2697 4387 6193 8146 9665
0781 3125 4453 6222 8169 9802
0872 3202 4463 6251 8259 9826
1014 3214 4785 6278 8391 9912
1377 3318 4922 6307 8441 9947
1400 3372 5117 6372 8600
1439 3437 5131 6383 8647

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 178165
2nd Prize Rs.7000/- 56614
3rd Prize Rs.3500/-
12339 12771 23248 34301 45258
56900 67864 78895 89498 91849
4th Prize Rs.200/-
0076 0218 1761 1900 3107
4103 7538 7631 9418 9476
5th Prize Rs.100/-
1806 2916 3305 3985 4702
5398 5422 6764 8237 9213
6th Prize Rs.50/-
0074 1187 3546 5037 6617 8097
0143 1214 3548 5111 6621 8283
0146 1281 3671 5316 6730 8673
0297 1409 3804 5322 6782 8674
0336 1804 3878 5351 6798 8712
0371 1983 4066 5457 6825 8787
0461 2151 4197 5491 6892 8908
0600 2256 4283 5524 7013 9318
0613 2455 4546 5536 7042 9474
0706 2776 4645 5593 7221 9607
0746 2804 4656 5806 7240 9625
0753 2876 4682 5891 7294 9672
0866 3252 4723 5950 7645 9739
0885 3272 4790 6007 7879 9747
0969 3279 4826 6330 7969 9814
1085 3473 4886 6609 7979
1154 3540 4998 6613 8068


# ఏడు కీలక బిల్లులు ఆమోదం

>> ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లు 2024, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడు ఏపీ కోఆపరేటివ్ సొసైటీస్ సవరణ బిల్లు 2024 బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అదే విధంగా అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 201718, 201819, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎమ్మెల్యేలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి తీసుకుని వచ్చారు. 2024–25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్ పై చర్చ చేపట్టనున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ డిమాండ్ కింద 11,846.92 కోట్ల గ్రాంట్ గ్రామీణాభివృద్ధి డిమాండ్ కింద 7949.87 కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్ చర్చ జరిగింది.

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్, నైపుణ్య భివృద్ధి, శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద 500.51 కోట్ల గ్రాంట్, మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్యం ఆరోగ్యం కింద 18421.04కోట్ల గ్రాంట్, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్, ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్, లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ ఎన్.ఎండి.ఫరూఖ్ మైనారిటీల సంక్షేమం కింద రూ.2808.75 కోట్ల గ్రాంట్, అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ రూ.1227 కోట్లు గ్రాంట్ పై చర్చ చేపట్టారు.మొత్తం నేటి ఉదయం వేల బిల్లపై చర్చ జరిగింది.కీలకాంశాలపై సభలో చర్చ జరిగింది.సభలో జీరో అవర్లో బీజెపి ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు " జగన్ అవినీతిపై ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు" చేయాలని డిమాండ్ చేసారు.ఆ సమయంలో సభాపతి స్దానంలో కనుమూరి రామకృష్ణంరాజు ఉన్నారు.లంచ్‌బ్రేక్ అనంతరం సభ:లో కొద్ది సేపు ఆయా అంశాలపై చర్చ జరిగింది. నేటకి శాసనసభను వాయిదా స్పీకరు అయ్యన్న పాత్రుడు వేసారు. ఏపీలో నేటిఅసెంబ్లీ సమావేశాలను స్పీకరు అయ్యన్న హుందగా నడిపించారు. ప్రశ్నోత్తరాలు,జీరో అవర్లలో ఆయన ఎంఎల్ఏలు,మంత్రులను సున్నితంగా మందలిస్తూ సభ కొనసాగించారు.

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

>> బ్రెజిల్ రాజధాని రియోడిజెనీరోలో జరిగిన జి20 అగ్రదేశాల సమావేశంలో పాల్గొన్న ప్రధానిమోడీ ప్రారంభోపన్యాసంచేసారు. ఈ ఏడాదిజి20 అధ్యక్ష దేశం ఒకే పుడమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు అన్న నినాదంతో సదస్సు ను నిర్వహిస్తోంది. వేదికపై ఇతర అగ్రరాజ్యాధినేతలతో కలిసి పాల్గొన్న మోడీ మాట్లాడుతూ భారత్‌లోపేదరిక నిర్మూలనకు చేపట్టిన కార్యాచరణను వివరించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. 80 కోట్లమందికి ఉచిత ఆహారధాన్యాలను పంపిణీచేస్తున్నామని భారత్ ఆహారభద్రతకు అత్యధికప్రాధానయతనిస్తోందని పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాలనుంచి భవిష్యత్తువైపునకు దూసుకుపోయే విధంగా అమలుచేసిన కార్యాచరణకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత అభివృద్ధికి భారత్ ఇతోధిక కృషిచేస్తోందన్నారు. కేవలం భారత్‌కే పరిమితం కాకుండా ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాలకు కూడా ఆహారభద్రతను పటిష్టంచేసే కార్యాచరణను వర్తింపచేసామన్నారు. బ్రెజిల్ ఈసందర్భంగా సదస్సు నుంచే ప్రపంచ వ్యాప్తంగా పేదరికం, ఆకలిదప్పులకు వ్యతిరేకంగా గ్లోబల్ అలయెన్స్ ఏర్పాటుకు ముందుకురావడం ముదావహమని అన్నారు. ప్రస్తుతం దక్షిణాదిప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువులు సంక్షోభాలను ఎదుర్కొంటున్నదని ప్రస్తుతభౌగోళిక వివాదాలే ఇందుకు దోహదంచేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. దక్షిణాదిదేశాల మౌలికకీలక అవసరాలకు ముందు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అంతకుముందు జి20 సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోడీకి బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా నేతృత్వంలో ఘనస్వాగతం పలికారు. ప్రధానిమోడీని ఆలింగనంచేసుకుని భుజంపై చేయివేసి మరీ లులాడిసిల్వా అభినందనలు తెలిపారు. బ్రెజిల్, దక్షిణాఫ్రికాతోపాటుభారత్ జి20 ట్రోయికాలోభాగం. మంగళవారం జరిగే శిఖరాగ్రసమావేశానికి హాజరయ్యే నాయకుల్లో ప్రధానిమోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్;యుస్ అధ్యక్షుడు జోబైడెన్‌లు కూడా ఉన్నారు. శిఖరాగ్రసమావేశంలో ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై భారత్ వైఖరిని మోడీ ఈ వేదికపైనుంచి స్పష్టంచేస్తారన్నది అంచనా.

# గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనుల ప్రయోజనాల కోసం ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.గిరిజన శివారు ప్రాంతాలకు రవాణా సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తుంది.భారీగా నిధులు కేటాయించి ప్రతిపైసా వ్యయం చేసేందుకు కార్యచరణ చేపటిన్టంది.తాజా బడ్జెట్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.73 02 కోట్లు కేటాయించింది.వీటిని ఐదు నెలల్లో వ్యయం చేసి అభివృద్ధికి బీజం వేయాలని భావిస్తోంది.. ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలు అరకొరగానే ఉన్నాయి. ఇక గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం సంగతి చెప్పనక్కర్లేదు. వారికి గిరిజనులకు కనీస సౌకర్యాల కల్పన దశాబ్దాల తరబడి సాకారం కావడం లేదు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయింపుల పేరుతో చూపించినప్పటికీ ఆ నిధులు వారి కోసం కాకుండా ఇతర పథకాలకు మళ్లించడంతో అభివృద్ధి ఫలాలు వీరికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ఇప్పటికీ అనేక గిరిజన తండాలు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలకు నోచుకోలేదు. రాష్ట్రంలో నేటికీ రోడ్డు సౌకర్యం లేని గిరిజన ఆవాసాలు 2,162 ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. దీంతో రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఆయా తండాల గిరిజనులు తమ అవసరాల కోసం నిత్యం మైళ్ల కొద్దీ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుంది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన సారస్ ఆజీవికా మేళా ఎగ్జిబిషన్‌ను సందర్శించిన కేంద్రమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

>> శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను. ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి పునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదాయం లేదు, కనీసం పెన్షన్లు. జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నాయి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్థవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం.టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు. ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టంకంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్థ, చీకటి పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం. విద్యుత్ రంగంలో రూ.1.29లక్షల కోట్ల నష్టంప్రభుత్వ టెర్రరిజంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయి. సోలార్, విండ్ తో చేసుకున్న రూ.1.29 వేల కోట్లు విద్యుత్ రంగంలో నష్టం వచ్చిందిఒప్పందాల ప్రకారం విద్యుత్ తీసుకోలేదు...కోర్టు తీర్పుతో రూ.9 వేల కోట్లు అప్పనంగా ఇవ్వాల్సి వచ్చింది. రూ.7.91 పైసలు పెట్టి బయట మార్కెట్ లో విద్యుత్ కొన్నారు. తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. 40 లక్షల మంది భవన నిర్మాన కార్మికులు ఆధారపడిన ఇసుకను దోచుకున్నారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోచుకున్నారు. ఇక మద్యం పాలసీ అయితే ఇప్పటికీ అర్థం కావడం లేదు. మద్యం తయారు చేసే కంపెనీలను బెదిరించి బలవంతంగా లాక్కుని సొంత బ్రాండ్లు తయారు చేశారు. వాళ్లే తయారు చేయడం, షాపులకు పంపిణీ చేయడం, అమ్మకం కూడా వాళ్లే చేశారు. ఆన్ లైన్ నగదు విధానం లేకుండా చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కు కలెక్షన్ సొమ్ము వచ్చేది. మొన్నటిదకా రాష్ట్రంలో సైకో బ్రాండ్స్ దొరికేవి...కానీ ఇప్పుడు ప్రపంచంలోని అన్ని బ్రాండ్లు లభిస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీశారు. శాంతి భద్రతలు ఇలా కూడా చేశారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించారు. ఆస్తులను ధ్వంసం చేశారు. తోటలు నరికేశారు..భూములు కబ్జా చేశారు. భూములను 22ఏకింద మార్చి వారి పేరుపై మార్చుకోగానే తొలగిస్తారు. కరోనా రాకుండా ఉండేందుకు డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే వేధించి పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై పడేసి చనిపోయేలా చేశారని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైద్యసేవల నిర్వీర్యంపై విచారణ: మంత్రి సత్యకుమార్ యాదవ్

## ప్రశ్నోత్తరాల సమయంలో సోమిరెడ్డికి బదులిచ్చిన మంత్రి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం వైద్యసేవలను నిర్వీర్యం చేసిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు.ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తామని ఆయన శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తెలిపారు.108 మాటున అరబిందో భారీ అక్ర మాలకు పాల్పడిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ఆధారాలు బయటపెట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దాదాపు 18 లక్షల మందికి అంబులెన్సు అత్యవసర సేవలు అందించలేకపోయాయని మండిపడ్డారు. 34లక్షల మందికి గాను 17.8 లక్షల మందికి గోల్డెన్ అవర్ రీచ్ కాలేకపోయాయని ఆడిట్ జనరల్ తప్పుపట్టిందన్నారు. 61 శాతం అంబులెన్సులో సెలైన్ల కొరత ఉండటంతో పాటు ఫస్ట్ ఎయిడ్ కొరత ఉన్నట్లు కాగ్ నిర్ధారించిందని గుర్తుచేశారు.విజయసాయి రెడ్డి అల్లుడుకి చెందిన అరబిందోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం విజయసాయి రెడ్డి బంధువుగా ఉండి గత ప్రభుత్వ హయాంలో టెండరు పొందిన అరబిందో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఈ వ్యవహారంపై విచారణ చేయాల్సిందిగా అటు సీనియర్ శాసనసభ్యులు ధూళిపాళ నరేంద్ర, బుచ్చయ్య చౌదరి కూడా డిమాండ్ చేశారు. 336 పాత వాహనాలనే వినియోగించి ప్రభుత్వ సొమ్మును కాజేశారని సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రహదారి ప్రమాదాలు, ట్రామా పరిస్థితుల్లోనూ అంబులెన్సులు సరైన సమయానికి వచ్చిన పరిస్థితి లేదని అన్నారు. 2021లో 7.84 లక్షల కేసులు నమోదు అయితే కేవలం అంబులెన్సులు 2.4 లక్షల కేసులు మాత్రమే నిర్వహించినట్టు తేలిందన్నారు. కేవలం దోపిడికీ మాత్రమే అంబులెన్సులను అరబిందో వాడుకుందని సభ్యులు ఆరోపించారు. సభ్యులు చేసిన ఆరోపణలు నిజమేనని మంత్రి సమాధానమిచ్చారు. ఇప్పటి వరకు అరబిందోకు 600కోట్ల చెల్లింపులు జరిగాయని, మరో 800కోట్లు పైచిలుకు చెల్లింపులు చేయాల్సి ఉందని వెల్లడించారు.అయితే నిర్వహణా లోపంపై అరబిందోకి నోటీసులు జారీ చేసినట్టు మంత్రి తెలిపారు.

# ఇక నిశ్చింతగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ నాయకులకు ఆ బాధ తప్పింది, నిశ్చితంగా స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దిగవచ్చు,ఇంత మంది పిల్లలే ఉండాలనే నిబంధన లేదు. ఇకపై ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలున్నా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుంది. దీనికి సంబంధించి గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును నాలుగు రోజుల క్రితమే మంత్రి నారాయణ సభలో ప్రవేశపెట్టారు..తాజాగా సోమవారం బిల్లు ఆమోదం కోసం మంత్రి నారాయణ ప్రతిపాదించిన తర్వాత ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదం పొందింది.

# రామ్‌గోపాల్ వర్మకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** అరెస్టు నుంచితనకు రక్షణ కల్పించాలన్న సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అభ్యర్థనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. అరెస్టుపై అందోళన ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని స్పష్టం చేసింది. పోలీసుల విచారణకు మరికొంత సమయమివ్వాలని ఆర్జీవీ విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించి ఉన్నత న్యాయస్థానం అభ్యర్థన పోలీసుల ముందు చేసుకోవాలని కోర్టు ముందు కాదని వ్యాఖ్యానించింది. గతంలో వ్యూహం సినిమా విడుదల సమయంలో చంద్రబాబు పవన్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఆర్జీవీ పోస్టులు పెట్టారు. దీనిపై తెదేపా మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలని వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ జరి పిన న్యాయస్థానం ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది.

# పోసాని కృష్ణ మురళిపై ఎపి సీఐడీ కేసు

**విజయవాడ నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** సినీనటుడు పోసాని కృష్ణమురళి పై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పై పోసాని అసత్య ప్రచారం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వంశీకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు సీఎం వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయన్నారు. వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని సీఐడీని కోరారు. దీంతో అధికారులు పోసాని కృష్ణ మురళిపై కేసు నమోద చేశారు.

# విజయవాడ కృష్ణా తీరంలో ఆధ్యాత్మిక శోభ..

**విజయవాడ నవంబరు18 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక సోమవరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ఆలయాల్లో సందడి నెలకొంది. భక్తుల వేకువజాము నుంచే దర్శనాలకు తరలివచ్చారు శ్రీశైలం , విజయవాడ, రాజమహేంద్రవరం , వేములవాడ, భద్రాచలం ప్రాంతాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. కృష్ణా, గోదావరి నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. అనంతరం నదుల్లో దీపాలు వదిలారు. ఆ తర్వాత పరమేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ లోని కృష్ణా తీరానికి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో అక్కడ ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

## వారం - వర్జ్యం

తేది : 19-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చవితి సా.5.29
ఆరుద్ర మ.2.55
వర్జ్యం : రా.2.52-4.28
దు.ఉ.8.37-9.22, 2)రా.10.10-10.55
శుభసమయం:ఉ.7.30-8.15, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఉద్యోగులు కొత్త హోదాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మిథునం:** పనులలో పొరపాటు దొర్లినా కొంత వరకు సర్దుబాటుకాగలవు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** కొత్త పెట్టుబడులకు అనుకూలమైన సమయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సన్నిహితులతో కొత్తకార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు అందుకుంటారు.

**తుల :** విమర్శించిన వారే పొగడ్తలలో ముంచెత్తడం వారి ప్రత్యేకత. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలపై దృష్టి సాగిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**ధనుస్సు:** ఎప్పుడో దూరమైన బంధువులు మళ్ళీ చెరువకాగలరు. తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు.

**మకరం:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకాలు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు.

**మీనం :** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-11Pg3exHMNWJQEP.qxd:19-11Pg3exHMNWJQEP.qxd 01/01/01 9:59 AM Page 1



# తిరుపతినగరానికే తలమానికం 'గరుడవారధి'గానే నామకరణం !




**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం....స్మార్ట్‌సిటీ తిరుపతిలో యాత్రికుల సౌకర్యార్థం నిర్మించిన శ్రీనివాససేతు పేరు ఇకనుండి "గరుఢవారధి"(గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన నామకరణం)ని కొనసాగిస్తూ టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. ఈ తిరుపతిలోని వారధికి ఈ పేరునే రికార్డుల్లో కూడా నమోదు చేసేలా చూడనున్నారు. 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో
దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతినగరంలో ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా 684కోట్లు రూపాయలు అంచనాతో గరుఢవారధి నిర్మాణం చేయాలని నిర్ణయించింది. అందుకు తగ్గట్లు భూమిపూజకూడా చేసింది.
అయితే 2018 మేనెలలో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడం, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో నిధులు విడుదల కాకుండా జాప్యం జరిగింది. ఇంకా ఈ వారధి నిర్మాణంలో పురిటికష్టాలు ఎదురయ్యాయి. చివరకు తిరుపతి వాసుల డిమాండ్‌తో, భక్తుల అవసరాలకు వారధి నిర్మాణం 2023కు పూర్తిచేయగలిగారు. అయితే ఈ వారధికి గరుడకు బదులు అప్పటి వైసిపి ప్రభుత్వం హయాంలోని టిటిడి బోర్డు కూడా శ్రీనివాససేతుగా పేరు మార్పుచేసింది. గత ఏడాది కాలంగా ఈ వారధి పూర్తిస్థాయిలో యాత్రికులకు అందుబాటులోకి వచ్చింది. ప్రతిపాదనల్లో తొలుత ఉన్న గరుఢవారధి పేరునే ప్రస్తుతం రాష్ట్రంలోని ఎన్‌డిఎ తెలుగుదేశం ప్రభుత్వం ,టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారధ్యంలో తాజాగా సోమవారం సమావేశంలో తిరిగి గరుడవారదిగా పేరును తెరపైకి తీసుకువచ్చారు. ఇకనుండి ఎలివేటెడ్‌స్మార్ట్‌కారిడార్‌పేరును గరుడ వారధిగానే పిలుస్తారు. ఇందుకు సంబంధించి వారధిపై బోర్డులు కూడా ఏర్పాటుచేశారు. ఈ వారధి పనుల్లో టిటిడి వాటాగా 458కోట్లు రూపాయలు చెల్లించింది. అటు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు, ఇటు చెన్నై, బెంగుళూరునుండి వచ్చే యాత్రికులు నగరంలో ట్రాఫిక్ సమస్యలేకుండా ఈ వారధిపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

# నమస్కారం పెడదామన్నా జగన్ అసెంబ్లీకి రావడం లేదు: ఎమ్మెల్యే కోటంరెడ్డి..

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** రోజూకు ఓ గంట సమయం మాట్లాడే అవకాశం కల్పిస్తామని జగన్ కులిఖిత పూర్వకంగా హామీ ఇస్తే అసెంబ్లీకి వస్తారేమోనని తెలుగుదేశం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు,ఆయనకు ఓ నమస్కారం పెట్టాలని చూస్తున్నానన్నారు. ఆయన సభకు రావడంలేదని వ్యాఖ్యానించారు .అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. వైకాపాలో జగన్ మినహా ఎవరూ మాట్లాడేందుకు వీల్లేదని మనస్తత్వం జగన్‌దని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఆయన అసెంబ్లీలో ఎప్పుడు గొడవ పడినా మైక్ కోసమే తప్ప ప్రజాసమస్యల కోసం కాదన్నారు. తమతోనూ గొడవ చేయించేవారన్నారు.

# తిరుమల సమాచారం

## అద్భుతంగా స్థానిక ఆలయాల క్యాలండర్లు


### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న పలు స్థానిక ఆలయాల 2025 క్యాలండర్లు అద్భుతంగా ముద్రించింది. ఈ క్యాలండర్లును సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం అనంతరం విడుదల చేశారు. తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయం, తిరుపతిసమీపంలోని పేరూరు వకుళమాత ఆలయం, అప్పళాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి, నాగలాపురం వేదనారా యణస్వామి, కార్వేటినగరం వేణుగోపాల స్వామి, ఒంటిమిట్ట కోదండరామస్వామి మూల మూర్తులతో పలు రకాల క్యాలండర్లు టిటిడి ముద్రించింది. ఈ క్యాలండర్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు ఎంతగానో ఆకట్టుకుం టాయన్నారు. ఈ క్యాలండర్లు బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి రాను న్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ,టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా ముగిసిన చండీహోమం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవ స్థానంకు అను బంధంగా ఉన్న తిరుపతిలోని ప్రము ఖశైవాలయం కపిల తీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఛండీ హోమం సోమవారం సాయంత్రం ముగిసింది. కార్తీకమాస విశేష హోమాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఛండీహోమం పూర్ణాహుతితో ముగిసింది, ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవంబర్ 29వతేదీ వరకు పలురకాల హోమాలు జరుగుతాయి. ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతోనే లోకక్షేమం

### - ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, భక్తి భావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సుల తోనే లోకక్షేమం ఉంటుందని ఉత్తరాదిమఠం పీఠాధిపతి 1008 సత్యాత్మతీర్థస్వామి తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయసాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న సత్యాత్మతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# సంఘ సంస్కర్త భక్త కనకదాసకు జయంతి సందర్భంగా నివాళులు



కవి కనకదాసకు నివాళులర్పిస్తున్న మంత్రులు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్ సామాజిక తత్వవేత్త, సంగీత విద్వాంసుడు, ఆధునిక కవి భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో కనకదాస జయంతిని సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కనకదాస జీవిత విశేషాలను, రాయలసీమలో కుల వ్యవస్థ, అసమానతలపై తన కీర్తనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన విధానాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్మరించుకున్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.
మంత్రులు అచ్చెన్ననాయుడు. టీజీ భరత్,అనగాని సత్యప్రసాద్,గొట్టిపాటి రవి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్,బిసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దిశ చట్టం పనిచేస్తే అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయ్? : హోంమంత్రి అనిత...



**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** గతంలో మహిళలపై అత్యాచారాలు జరిగితే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని హోంమంత్రిఅనిత విమర్శించారు. ఐదో రోజు శాసనమండలి సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. వైకాపా హయాంలో పరామర్శకు వెళ్లిన మాపైనే కేసులు పెట్టారు. దిశ చట్టం గురించి గొప్పగా చెబుతున్నారు. అసలు ఆ చట్టం ఉందా? దిశ యాప్, చట్టం పని చేస్తే మహిళలపై అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయి. ఉన్న నిర్భయ చట్టాన్ని వదిలేసి లేని దిశ చట్టాన్ని తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిని అరెస్టు చేస్తున్నాం. ముచ్చుమర్రి ఘటనలో బాలికను గుర్తించడానికి సమయం పట్టింది. పోలీసుల వైఫల్యం ఇప్పటిది కాదు. వైకాపాహయాం నాటిది. కూటమి ప్రభుత్వంలో పోలీసులు 24 నుంచి 48 గంటల్లో నేరస్థుల్ని పట్టుకుంటున్నారు. గత ఐదేళ్లలో పోలీసుల పరదాలు కట్టడానికి, చెట్లు నరకడానికి రోడ్ల మీద కాపలా కాయడానికి పని చేశారు. ఒక్క మహిళనైనా వారు రక్షించారా? దిశ చట్టానికి చట్టబద్దత లేకుండా దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవారంలో దిశ పోలీసు స్టేషన్ ప్రారంభించారు. అదే రోజు దళిత మహిళపై సామూహిక అత్యాచారం చేసి పోలీసు స్టేషన్ ముందు వదిలేసి వెళ్లారు. దిశ యాప్‌తో నేరాలు తగ్గింది నిజమైతే రికార్డుల్లోఎందుకు నేరాలు పెరుగుతున్నాయి. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ కట్టడానికి వైకాపా హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అది పూర్తయి ఉంటే నేరాలు జరిగిన వెంటనే శిక్షలు పడేందుకు అవకాశం ఉండేది. 2014-19 మధ్య ఏపీలో 83202 కేసులు నమోదయ్యాయి. 2019-24 మధ్య 100508 కేసులు నమోదయ్యాయి. గడిచిన ఐదేళ్లలో మహిళలపై అఘాయిత్యాలు 20.8 శాతం పెరిగాయి. గత ప్రభుత్వం దిశ చట్టాన్ని తెచ్చి అమలు చేయడంలో విఫలమైంది. జగన్ పాలనలో అనేక అఘాయిత్యాలు జరిగినా కనీస చర్యల్లేవు . మహిళా పోలీసు స్టేషన్ల బోర్డులను దిశ పీఎస్‌లుగా మార్చారు. గంజాయి నియంత్రణపై జగన్ ఒక్కసారి కూడా సమీక్షించలేదు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రత్యేక కోర్టులతో నింధితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేస్తున్నాం. జగన్ తల్లి, చెల్లికి అన్యాయం జరిగినా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మహిళల జోలికొచ్చినా సోషల్‌మీడియా అసభ్యకరంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళా పీఎస్‌లు, హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి నివారణ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.

# విద్యార్థిపై ఉపాధ్యాయుల దాష్టీకం

## టీచర్లు పాటలు పాడుతుంటే వైర్‌తీసేసాడని కాళ్లతో తన్ని టిసి ఇచ్చి పంపిన వైనం, పై అధికారుల దృష్టికి దీసుకెళ్తానన్న డిప్యూటీ డిఇఒ

**కలిగిరి, (నెల్లూరు) నవంబర్18, ప్రభాతవార్త;** తాము స్టేజీపై పాటలు పాడుతుంటే ఓ విధ్యార్ది మైక్ వైర్ తీసివేసినాడనే కోపంతో ఆ విధ్యార్దిని ఓ ఉపాధ్యాయుడు కాళ్లాచేతులతో కొట్టి టిసి ఇచ్చిపంపిన వైనం మండల కేంద్రమైన కలిగిరి జడ్పీ హైస్కూల్లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉదంతం విధ్యాదుల తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేయడంతో బయటకు వచ్చింది. బాదితులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కలిగిరి జడ్పీ హైస్కూల్లో చేవూరి అభిషేక్ అనేవిధ్యార్ది 10వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విధ్యార్దుల దినోత్సవం జరుపుకున్నారు. అందరిలాగే కలిగిరి జడ్పీ హైస్కూల్లోకూడా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలలో విధ్యార్దులచేత నృత్యప్రదర్శన, పాటలపోటీలు నిర్వహించారు. అయితే కొందరు ఉపాధ్యాయులు విధ్యార్దులను కిందకు దించేసి వారే పాటల ప్రదర్శన చేయసాగారు. దీనితో అభిషేక్ అనేవిధ్యార్ది తమను పాడనీయలేదని సౌండ్ బాక్సులవైర్ తొలగించారు. దీనితో కోపోద్రికులైన ఓ ఉపాధ్యాయుడు ఆవిద్యార్దిని పట్టుకొని చితక బాదాడు. అంతటితో ఆగక కులంపేరుతో దూషించి కాలితో తన్నిచేతిని తిప్పడంతో విధ్యార్ది చేయి వాసి పోయింది. అయినా కోపం చల్లారని ఆఉపాధ్యాయుడు ప్రదానోపాధ్యాయులవద్దకు వెళ్లి ఆవిద్యార్దికి టిసి ఇచ్చిపంపారు. ఆప్రదానోపాద్యాయులుకూడా తానేమీ తక్కువా అన్నట్లు ఈ విధ్యార్ది పైచదువులకు అనర్హుడు అంటూ సర్టిపికేట్లో ట్యాగ్ తగిలించి విధ్యార్ది చేతిలో పెట్టారు. మరొక ఉపాధ్యాయుడు ఆవిధ్యార్దిని బలవంతంగా రిజిష్టర్లో సంతకం పెట్టించి బయటకు పంపారు. దీనితో ఆపాఠశాల ఉపాధ్యాయులు కోపం కొంత వరకు చల్లారింది అయినా విషయం బయటకు చెబితే తరువాత జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయంటూ బెదిరించి ఇంటికి పంపారు.. ఇదంతా తెలియని విధ్యార్ది తల్లి దండ్రులు కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాగా బడికి పోయిన కొడుకు మంచంలో రోది స్తున్నాడు. విషయం అడిగినా భయపడు తున్నాడు. ఏమి జరిగిందని తోటి విధ్యార్దులను అడగడంతో జరిగనదంతా విధ్యార్ది తల్లిదండ్రులకు తెలియ జేశారు. మరుసటి రోజు (శుక్రవారం) శలవు దినం కావడంతో శనివారం విధ్యార్ది తల్లిదండ్రులు బిడ్డను వెంటబెట్టుకొని స్కూలుకు వెళ్లి ప్రదానోపాద్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగినదేదో జరిగిపోయింది. తనబిడ్డను క్షమించి పాఠశాలలో చేర్చుకోవాలని ప్రదేయపడినా కనికరించకపోగా దండించిన ఉపాధ్యాయులవద్దకు వెళ్లి క్షమాపణ అడగండని పంపించి వేశారు. అయినా కొట్టిన ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఇలాంటి బడ్డలను ఎలాకంటారు అంటూ బయటకు పంపారని విధ్యార్ది తల్లిదండ్రులు చేవూరి శాంతి,ఆనంద్ వాపోయారు. దీనితో చేసేదిలేక పోలీసులను ఆశ్రయించామన్నారు. అధికారులైనా కలుగజేసుకొని తమ బిడ్డ బంగారు భవిష్యత్ నాశనం చేయవద్దంటూ అదికారులను వేడుకున్నారు. డిప్యూటీ డిఇఒ విచారణ;కలిగిరి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విధ్యార్ది చేవూరి అభిషేక్‌పై ఉపాధ్యాయులు జరిపిన దాష్టికంపై విధ్యాశాఖ డిప్యూటీ డిఇఒ అటు విధ్యార్దుల తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతోనూ విడివిడిగా విచారణ జరిపామన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ డిఇఒ రఘురామయ్య విలేఖరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమన్నారు. జిల్లా విధ్యాశాఖాదికారి ఆదేశాలతో కలిగిరికి వచ్చి ఇరువర్గాలను విచారంచడం జరిగిందన్నారు. జరిగిన సంఘటన బాదితులనుండి లిఖిత పూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన విషయాలపై జిల్లా అధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందని, టిసి ఇచ్చిన విధ్యార్దికి న్యాయం జరిగేవిదంగా ఆవిధ్యార్దిని మరలా పాఠశాలలో చేర్చి తరగతులకు హాజరయ్యే విదంగా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.



ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం అందజేస్తున్న కులసంఘాలనాయకులు

# ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్‌గా చిల్లపల్లి శ్రీనివాసరావు




చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

**విజయవాడ, నవంబరు 18,ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీఎం ఎస్ఐడీసీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయముల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా చిల్లపల్లి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా వ్యవహరిస్తున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని,పదవికి వన్నె తేవాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# తిరుమల ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్ల నెంబర్లలో మార్పు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైళ్ల నెంబర్లను 2025మార్చి నుంచి మార్పులు(సవరిస్తూ) రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. మార్చి 1 నుంచి విశాఖపట్నం- కడప, విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 17488/87తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్‌గా 18521/22గా సవరించారు. అలాగే విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 22701/02ఉదయ్ ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 22875/76గాను మార్చారు. వీటితో పాటు భువనేశ్వర్- రామేశ్వరం-భువనేశ్వర్, భువనేశ్వర్-పాండిచ్చేరి-భువనేశ్వర్, భువనేశ్వర్- చెన్నై-భువనేశ్వర్ మధ్య తిరిగే రైళ్ల నెంబర్లను సైతం మార్చారు.

# టిటిడి బోర్డు తొలిసమావేశంలో చర్చే లేని నెయ్యి తయారీ ప్రాజెక్టు



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ము ప్పూటలా రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారు చేసే రకరకాల పిండి వంటల కోసం వినియోగిం చేందుకు స్వతహాగా నెయ్యితయారీపై టిటిడి పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదు. ఇందుకు అవసరమైన నెయ్యితయారీ కోసం ప్రాజెక్టు గురించి చర్చించి నిధులు విడుదల, అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు పై సోమవారం జరిగిన నూతన టిటిడి బోర్డు తొలిసమావేశంలో ఊసే ఎత్తలేదు. తిరుమలలో ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాదిపాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. తిరుమల ఆలయంలో రోజువారీగా తయారుచేసే వెంకన్నకు నివేదించే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాల,వడలు తయారీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తున్నారు. ఇలా స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. నెయ్యి సరఫరాలో కల్తీజరిగిందని, పశువుల కొవ్వునూనె, ఇతరత్రా నూనెలు కలిపి కల్తీనెయ్యి పంపారనే ఆరోపణలు దుమారం రేగింది. దీనిపై ఓ వైపు దర్యాప్తు కొనసాగుతున్నా ఇప్పుడు టిటిడినే సొంతంగా ఆవు నెయ్యి తయారుచేసుకునే స్థాయికి గతంలోనే ప్రణాళికలు రూపొందించినా అందుకు తగ్గట్లు నిధులు, పరికరాలపై తాజాబోర్డు సమావేశంలో చర్చించకపోవడం విశేషం.

# పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం: మంత్రి నాదెండ్ల

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.జఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు కొనసాగాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ పదేపదే ప్రశ్నలు వేశారు. ఆయనకు మంత్రి నాదెండ్ల, పయ్యావుల గట్టిగా బదులిచ్చారు. అధ్భుతమైన కార్యక్రమం తీసుకొచ్చినందుకు ప్రతిపక్ష తట్టుకోలేక పోతున్నారని నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దాదాపు 40 లక్షల మంది బుకింగ్స్ చేసుకున్నారని 30 లక్షల మందికి అందజేశామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పూర్తి పాదర్శకంగా జరుగుతున్న కార్యక్రమమని చెప్పారు. మార్చి 31,2025 వరకు మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు. దీనికోసం పూర్తి నిధులు కేటాయించామని ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్నారు.



# ఎసిబి ట్రాప్‌లో రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు

## - ఎసిబి డిఎస్పి ఎం.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసిన బృందం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఈలకొలను గ్రామానికి చెందిన బత్తిన సత్యవతి పేరున ఉన్న పొలం తప్పుగా ఉంది. దానిని సరిచేసేందుకు తన కుమారుడు బత్తిన రాముడు నుంచి రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు 75వేలు లంచం డిమాండ్ చేశారు. ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న రాముడు ఏసిబి అధికారులను ఆశ్రయించారు. సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో 75వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ బృందంలో ఇన్స్పెక్టర్ ఎన్‌వి భాస్కర్‌రావు, డి.వాసు కృష్ణ, వై.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వార్త

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.

-తులసీదాస్


# రాక్షస క్రీడకు అంతం లేదా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృత రూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు ఇప్పటికే బలైపోయినా వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక కొందరు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ర్యాగింగ్ భూతం విజృంభిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌లో, నిన్న ఖమ్మం జిల్లాలో అంతకుపూర్వం కర్నూల్‌లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగు చూశాయి. ఖమ్మం జిల్లాలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అదే కాలేజీలో చదువుతున్న విద్యార్థిని సెలూన్‌కు తీసుకువెళ్లి గుండు గీయించిన ఉదంతం శనివారం ఉదయం వెలుగు చూసింది. అవమాన భారంతో కృంగిపోయిన మెడికల్ విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో బాధ్యతల నుంచి ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తప్పించి విచారణకు నలుగురు ఉన్నత ఉద్యోగులతో కమిటీ వేశారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ర్యాగింగ్ ఉదంతం చోటు చేసుకున్నది. కొంత కాలం సద్దుమణిగినట్లు కన్పించినా ఇటీవల గత ఐదారు నెలలుగా మళ్లీ ఎక్కువగా మెడికల్ కాలేజీల్లో ఈ ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. యాజమాన్యాలకు తెలిసినా సమర్థించకపోయినా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ ఈ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతున్నది. 2019-21 మధ్య యుజిసికి అందిన ఫిర్యాదులు తగ్గినట్లు కన్పించినా అవి కొవిడ్ విజృంభణ వల్లనే తగ్గుముఖం పట్టినట్లు చెప్పొచ్చు. 2022లో యుజిసికి వెయ్యి తొంభైనాలుగు ఫిర్యాదులు అందితే 2023కి ఆ సంఖ్య పన్నెండువందల నలభైకిపైగా చేరుకున్నది. ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1997లోనే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ముఖ్యంగా నిందితుల్లో అధికశాతం రాజకీయ అండదండలు, లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఎన్ని హెచ్చరికలు చేసినా, భయం లేకుండా నిరాటంకంగా ఈ ర్యాగింగ్ కొనసాగుతున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలు, మరికొన్ని మెడికల్ కళాశాలలో సీనియర్లు తమ తోటి జూనియర్ విద్యార్థుల పట్ల సాగించిన లైంగికపరంగా చేష్టల గురించి వినడానికే జుగుప్సాకరంగా ఉంది. పైగా తమ వికృత చేష్టలను వీడియోల్లో రికార్డు చేసి జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ర్యాగింగ్ చేసే ప్రయత్నం సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తుంది. వివేచన, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిని విద్యార్థులంటేనే విద్యార్థులకే అగౌరవం. ఈ విషయంలో పాలకులు, కాలేజీల యాజమాన్యాల నిర్లక్ష్యం కూడా తక్కువేమీ కాదు. ఏదో సస్పెన్షన్ వర్డులు తీసుకున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత అందరూ మరిచిపోయిన పిదప మళ్లీ యధాతథంగా వారిని కాలేజీల్లో చేర్చుకోవడం జరిగిపోతుండడంతో ఈ రాక్షసక్రీడకు అంతం లేకుండాపోతున్నది. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దం ఆరంభంలో మొదలైంది. ఇది రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగు పెట్టిన విద్యార్థులను బెరుకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌లను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులెందరో ఈ వికృత క్రీడకు బలయ్యారు. ఆశాలతలాంటి మెరికల్లాంటి తమ పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుంది? ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇక ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తిచెప్పిన సంఘటనలు కూడా ఎన్నో చోటు చేసుకున్నాయి. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ఈ రాక్షస క్రీడ ఇంత వికృత రూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందుంచి శిక్ష వేయించలేకపోతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరి వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఎలా తీర్చగలం? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పక్షపాతరహితంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ఈ ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతారు. ఆ దిశగా దృఢసంకల్పం ఏర్పడినప్పుడే ఈ చట్టాలు, నిబంధనలు, ప్రకటనలు అన్నీ నిష్ఫలమే. పాలకుల ఉదాసీనతకు ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూనే ఉంటారు.



గతాన్ని సమీక్షించుకొని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.

పెంట్రో



మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.

లాంగ్‌ఫెలో

# తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు

**ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవంలేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యా నికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే,భారతీయ పురాతత్వవిభాగం ప్రపం చ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.**



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి యేటా నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలకు బాధ్యతలు అప్పగించబడ్డాయి. అవిభక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తుశాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరాన పరివ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకునిపోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజవంశం అనీ,అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతం అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తు పూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన ప్రాతిపదికమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడంలో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మోన సాక్షి భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్తూపం,




ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తిజరిగినా, అశోకుని కాలం కన్నాముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీసు పూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్నికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తంభాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికిచెందినదిగా "ధూళికట్టస్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీయకాయ, జమజోరాగ బ్రహ్మలు, స్థూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళాఉత్సవాల సందర్భంగా,2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూపప్రాధాన్యత స్పష్టమోతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్25వ తేదీన నేల కూల్చబడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకుచెందిన బౌద్ధస్తూపం,కనుమరుగై ఈప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సేనియా వాగు చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన ధూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై ధూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట, మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరిరక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే,భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం. •

# 'అపార్'తో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి

వాసిలి సురేష్

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గల విద్యార్థులకు అపార్ నెంబర్లను కేటాయించడం కోసం ఆన్లైన్‌లో వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకుఆధార్ నెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినవిద్యార్థి గుర్తింపు నెంబరు, పెన్ నెంబరు వంటివి కేటాయించినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యార్థికి అపార్ పేరుతో మరో నెంబర్ కేటాయించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అపార్ నెంబర్ల కేటాయింపు కోసం తుది గడువును 2025 మార్చి 31 వరకు ఇవ్వడం జరిగింది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా హడావుడి చేస్తూ అపార్ నెంబర్లు అర్జెంటుగా కేటాయించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌పై అధికారులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చి ఆందోళనకు గురిచేస్తున్నారు. విద్యార్థులకు అపార్ నెంబరు ఆన్లైన్లో కేటాయించాలంటే విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రంలో గల వివరాలకు, ఆధార్‌లోఉన్న వివరాలకు, పాఠశాల అడ్మిషన్ రికార్డులో గల వివరాలకు సరిపోవాలి. ఈవిధంగా మూడింటి వివరాలు సరిగ్గా సరిపోతేనే అపార్ నెంబర్లు జనరేట్ అవుతున్నాయి. ఈ మూడింట్లో విద్యార్థుల వివరాలు సరిపోనప్పుడు ఆ విద్యార్థికి ఆన్లైన్లో అపార్ నెంబరు కేటాయింపబడటం సాధ్యం కావడం లేదు. అసలు సమస్య అంతా ఇక్కడే ఏర్పడుతున్నది. ఈ సమస్యలను ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సరిదిద్దవలసిన రాష్ట్ర విద్యాశాఖ ఆ పని చేయకుండా కిందిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పై ఒత్తిడి తెస్తున్నది. దీంతో ఉపాధ్యాయులు బోధనా సమయాన్ని వీటికోసం వెచ్చించడంతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలు,ఆధార్‌లో ఉన్న తప్పులను సరి చేసుకు రమ్మని వారిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులుమొదలవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా ఉన్నారు.




ఫలితంగా విద్యార్థులు తరగతి బోధనకు దూరమై గ్రామ సచివాలయాలు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులను కూడా పాఠశాలలు నుంచి సచివాలయాలకు వెళ్లి పుట్టిన రోజు ధృవపత్రాలు వచ్చే విధంగా చూసేబాధ్యతను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై పెట్టారు. ఒకవైపు పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్స్ తయారీలో ప్రధానోపాధ్యాయులు బిజీగా ఉన్నారు. మరోవైపు అపార్‌తో అపారమైన లాభాలు ఉన్నాయని అధికారులు చెబుతుండటంతో రాత్రి పగలు తేడా లేకుండా అదే పనిగా పనిచేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రధానోపాధ్యాయులతో నూ, మండల విద్యాశాఖ అధికారులతోను వెబెక్స్ మీటింగులు పెట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుపై తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఇదంతా విద్యాబోధనకు ఆటంకంగా మారింది. దీన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగు తున్నది. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్ప చెప్పమని చెబుతున్నా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటువంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతూనేఉంది. ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ముందుగా జనన ధ్రువపత్రంలో గల తప్పులను సరి చేయడానికి ఆయా విద్యార్థులు గ్రామ సచివాలయంలో నాన్‌అవైలబిలిటీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దానిని మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ అనుమతి ఇవ్వాలి. తదుపరి సరిచేయబడిన జనన ధ్రువపత్రం గ్రామ సచివాలయంలో పొందడం జరుగుతుంది. దీని ఆధారంగా ఆధార్‌లోని తప్పులను సరి చేయడం జరుగుతుంది. ఇదంతా జరగడానికి 1520 రోజుల కాలం పడుతుంది. ఈ రెండింటి ఆధారంగా పాఠశాల రికార్డులను సరిచేసి అపార్ నెంబర్ పొందవచ్చు. అదే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సులభతరమైన మార్పులు చేసి ఉంటే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఈ శ్రమ ఉండేది కాదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కింది స్థాయి సమస్యలను పరిశీలించి, తరగతి బోధనకు ఆటంకంలేని విధంగా తగు చర్యలు తీసుకోవాలి. •

# ప్రజావాక్కు



## పార్కుల నిర్వహణలో మార్పు రావాలి ?

పెరుగుతున్న జనాభా కారణంగా, పట్టణాలు నానాటికీ విస్తరిస్తున్నాయి. వీటికితోడు ఎప్పటికప్పుడు రూపుమార్చుకుంటున్న పారిశ్రామిక సంస్కృతి ప్రతి ఒక్కరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కాస్తంత ఉక్కపోత తిప్పుకొనేందుకు వీలుగా పలువృత్తులు ఉద్యోగాలు,వ్యాపారాల్లో తలమునకలయ్యేవారు కుటుంబసభ్యులతో కలసి పార్కులకు వెళ్లడంసహజం. వారుకోరుకుంటున్న ఎంతో కొంత ఆహ్లాదం, విశ్రాంతి అక్కడ ఎంతమాత్రం దక్కకపోవడమే అసలు సమస్య. శుభ్రత లోపించి కొన్ని, నిర్వహణ కొరవడి ఇంకొన్ని ఆక్రమణల వంటి ఇతర కార్యకలాపాలకు నెలవుగా మారి మరికొన్ని పార్కులు పౌరుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఈస్థితిగతులను కనీసం ఇప్పటికైనా సమీక్షించి, పార్కులనిర్మాణ లక్ష్యాలు ఫలించేలా చెయాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖలమీద ఉంది.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

## మామునూర్ విమానాశ్రయానికి మహర్దశ

హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం అయిన వరంగల్‌కి సమీపంలో మామునూరు విమానాశ్రయం తిరిగి పునరుద్ధరణ కావడం ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు కేటాయించడంఅభినందనీయం. పూర్వకాలంలో ఈ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు యుద్ధ, సైనిక విమానాలు నడిచాయి. వరంగల్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభం చేయాలని ఆయా ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తున్నారు. ఎట్టకేలకు నిధులు విడుదల చేయడం హర్షదాయకం. భూ సేకరణ పూర్తి చేసి త్వరగా విమానాలు ఎగిరేలా పనులు ప్రారంభం చేయాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో కామన్‌స్కూల్ విధానాన్ని అమలు చేయాలని ప్రముఖ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని సూచించింది. దీనిఅమలువల్ల విద్యలో చాలా మార్పుల తోపాటు వారిలో సాంఘిక అంతరాలు ఉండవు. ప్రైవేటు విద్యా సంస్థల ప్రచారం తగ్గుతుంది. విద్యార్థులు, బోధకుల మధ్యఅన్యోన్యత,శ్రద్ధ,క్రమశిక్షణ పెరుగుతూ ఉన్నత విద్యకి సహకరిస్తుంది. విద్యాశాఖ వీటి అంశాలను పరిశీలించి వాటి అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తే మంచిది.

-బొల్లోజు మేఘనాథం విశాఖపట్నం

## దేశవాళి క్రికెట్ ఆడాలి

ఈ మధ్యకాలంలో ద్వైపాక్షిక సిరీస్‌లో టీంఇండియా కొన్నిదేశాల మీద గెలిచినా, పటిష్ట జట్లపైన ఓడిపోతుంది. ఐపీఎల్‌లో రాణించిన ఆధారంగా భారత్ జాతీయ జట్టులోకి ఎంపిక అవుతున్నారు ఆటగాళ్లు. ఆ తరువాత అంతర్జాతీయ మ్యాచులలో పరుగులు చెయ్యలేక వికెట్లు తీయలేక ఉసూరు మనిపిస్తున్నారు. ఇదివరకు లక్ష్మణ్, సచిన్, ద్రావిడ్ మొదలైనవారు తమకు వీలైనప్పుడల్లాదేశవాళిటోర్నీలైన రంజీ,ఇరానీ,దులీప్, సయ్యిద్ ముస్తాక్, మొదలైన టోర్నీలో ఆడుతూ తమ ఆటను మెరుగుపర్చుకొనేవారు. అందుకే వారు లెజెండ్స్‌గా గుర్తింపు పొంది గొప్పక్రికెటర్లుగా పేరు తెచ్చుకున్నారు. కాబట్టి ఈతరం వారు కూడా దేశవాళి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతూ, తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని అన్ని పిచ్‌ల పైనా ఆడగలగాలి. టీం ఇండియా విజయాలలో తమవంతు పాత్ర పోషించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భారత్ బాటలో ఇతర దేశాలు

కెనడా తగాదా వల్ల ఒక ప్రతిష్టంభన ఫామ్ అయిన విషయం తెలిసిందే 1984నాటి ఖలిస్థానీభావజలాలు ఇంకా వెంటాడడం చూడొచ్చు. బహుశా ఈ ఖలిస్థాని భావజాలం పెచ్చరిల్లడానికి కారణంఏదైన భారత్‌పట్ల కెనడా అనుసరిస్తున్న విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. జెస్టిన్ ట్రూడో అనుసరిస్తున్న భావజాలలు రాజకీయ పరమైనవి అని గుర్తించాలి అధికారం కోసమేఅమృత్‌సర్ దేవాలయాన్ని కుటుంబంతో సహా దర్శించుకోవడం గమనించాలి. భారత్ ఇవ్వాళ ఎవరు అవును అన్నా కాదు అన్న పసిఫిక్ తీరంలో ఒక నిర్మాణాత్మక శక్తిగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ భావన ఎవరు కొట్టి వేయలేనిది. భారత్‌తో రుసరుసలాడిన మయన్మార్ మాలదీవులు మళ్ళీ మన బాటలోకి వచ్చిన విషయం విదితమే.

-భారత అవినాష్, జనగామ

## ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రహదారులపై నిత్యం ప్రమాదాలు జరిగి పలువురు చనిపోతున్నారు. అధికమంది గాయాలపాలవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ అయిన మొదటి గంటలో వైద్యమందిస్తే ప్రాణాపాయం నుండి తప్పించవచ్చునని, ఇందుకోసం ట్రామాకేర్ కేంద్రాలు దోహదపడతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. వీటి ప్రాముఖ్యాన్ని ప్రభుత్వంగుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఈకేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

# పారిశుద్ధ్య సంక్షోభంలో ప్రపంచ ప్రజానీకం

ఐ.ప్రసాదరావు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 2013 నుంచి ప్రపంచ వ్యాప్తంగా " ప్రపంచ టాయిలెట్ దినోత్సవం" జరుపుతున్నా నేటికీ ప్రపంచంలో 3.5 బిలియన్ల ప్రజలకు పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 2030 నాటికి మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం,ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నా, నేటికీ అనేక దేశాలు, ప్రాంతాలు సరైన టాయిలెట్, మంచినీరు సదుపాయాలు లేక ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళలు,పిల్లలు, బాలికలు తీవ్రమైన మానసిక, ఆరోగ్య, సామాజిక సమస్యలతో సతమతమవుతున్నారు. కలరా, టైఫాయిడ్, శిశుమరణాలు, పోషకాహారలోపం, దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్నారు. చదువులలో ( స్టడీ), పని ప్రాంతాల్లో గౌరవంగా లేకపోవడంతో సామాజిక, ఆరోగ్య ఇబ్బందులు పడుతున్నారు. అనేక పాఠశాలలు, పరిశ్రమల్లో సరైన టాయిలెట్ సదుపాయాలు, మంచినీటి సౌకర్యం లేకపోవడంగమనార్హం. మనదేశంతో పాటు, ఆఫ్రికా దేశాలలో అత్యధికంగా సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు, మంచినీటి సరఫరా లేకపోవడంతో పలు ఆరోగ్యసామాజిక ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దేశాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 419 మిలియన్ల జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు అని, సుమారు 2.2 బిలియన్ల ప్రజలకు మంచినీటి సౌకర్యం లేదు అని, 115 మిలియన్ల మంది సర్ఫేస్ వాటర్ తాగుతున్నారని చెబుతున్నాయి. సుమారు 2బిలియన్ల ప్రజలకు కనీస ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో లేవు అని వీరిలో 653 మిలియన్ల జనాభాకు కనీసం ఈ ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అనే పదం కూడా తెలియదు అంటే విస్తుపోయే పరిస్థితి నెలకొంది. సరైన మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో ప్రతీ రోజూ 1000 వెయ్యి మంది పిల్లలు ఐదు సంవత్సరాల లోపు వారు మరణిస్తున్నారు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఎంత బాధాకరమైన విషయం. ప్రపంచ దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా సహకరించి కనీసం మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తే ప్రతీసంవత్సరం 1.4 మిలియన్ల జనాభాను సజీవులుగా చేయవచ్చు. ఇకనైనా సర్వ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఆధిపత్య ధోరణి,ఆక్రమణలు, యుద్ధ కాంక్షలు వీడి, సమస్యలతో బాధపడేవారికి చేయూత నిచ్చేపనిలో పడాలని ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ఆశిద్దాం. ఈ 2024ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని 'ఏ ప్లేస్ ఫర్ పీస్' అనే థీమ్‌తో జరుపుతున్న సమయంలో రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా గాజా యుద్ధం ముగించాలని ఆశిద్దాం. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు వలన, ఘర్షణలు వలన, ప్రకృతి వైపరీత్యాల వల్ల, భూకంపాలు సునామీలు వలన, వాతావరణ మార్పులు వలన కూడా సరైన మంచినీరు మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం జరుగుతుంది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి తదితర అంతర్జాతీయ సంస్థలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో నైజర్, సౌత్ సుడాన్, ఆఫ్రికా దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో అత్యంత వెనుకబడిన దేశాలుగా నమోదు అయ్యాయి. ఇక ప్రపంచంలోనే క్లీన్ టాయిలెట్ కలిగిన దేశంగా జపాన్ అవతరించింది. డెన్మార్క్, బ్రిటన్, ఫిన్లాండ్, స్వీడన్ వంటి దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక భారతదేశంలో 2019-21 నివేదిక ప్రకారం 69.3 శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నేటికీ 19.4శాతం మంది మనదేశంలో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. దాదాపు సగం మంది గ్రామ జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నట్లు సమాచారం. నేటికీ పట్టణ, నగర ప్రాంతాల ప్రజల్లో 6 శాతం మంది బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. 2014 అక్టోబర్ 2వ తేదీన దేశ వ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ మిషన్' ప్రారంభించినా నేటికీ అందరికీ టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. 80మిలియన్ల టాయిలెట్ సౌకర్యాలు నిర్మించారు. 419జిల్లాలను " ఫ్రీ ఫ్రం ఓపెన్ డిఫకేషన్'గా ప్రకటించారు. 71శాతం వరకు మరుగుదొడ్ల సౌకర్యాలు లభించినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు మంజూరు చేయాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థ, ఆరోగ్య, విద్యా, మున్సిపల్, నగర తదితర శాఖలకు మంచినీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి సదుపాయాలకు తగిన నిధులు విడుదల చేయాలి. అదే సమయంలో పని ప్రదేశాల్లో కూడా ఈ వసతులు ఏర్పాటు చేయాలి. కార్మికశాఖ తగిన పర్యవేక్షణ చేయాలి. సామాజిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. ఎకో ఫ్రెండ్లీ, విఐపి వంటి టాయిలెట్ నిర్మాణాలతో మరెంతో ముందుకు సాగాలి. ముఖ్యంగా ప్రజలు, పౌర సమాజం అవగాహన కలిగిఉండాలి. మనదేశంలో కేరళ, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, లక్షద్వీప్ వంటి రాష్ట్రాల్లో 100 వంద శాతం మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించి దేశంలోనే ముందు వరుసలో ఉండుట అభినందనీయం. ఇక స్వచ్ఛ ఆంధ్ర, తెలంగాణ అని మన తెలుగు రాష్ట్రాలు కార్యక్రమాలు చేపట్టారు. నాడు నేడు వంటి పథకాలు అమలు ద్వారా ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్ సౌకర్యాలు, మంచినీటి సౌకర్యాలు, అందుబాటులోకి వచ్చాయి. ఇంకా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ప్రజలందరికీ ప్రాథమిక హక్కుగా మరుగుదొడ్లు, మంచినీరు, శానిటేషన్ ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి అన్ని సంస్థలూ, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుకుందాం. మనదేశం త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఆవిర్భావించాలన్నా అందరికీ టాయిలెట్, మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవడంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారానే సాధ్యం అవుతుంది అని గ్రహించాలి. •



మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పత్తి కొనుగోళ్ళు నిలుపుదలపై పెమ్మసాని ఆగ్రహం

గుంటూరు క్రైమ్,నవంబర్ 18,ప్రభాతవార్త : సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం పై గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్పెమ్మసాని చంద్రశేఖర్ అసహనం వ్యక్తంచేశారు. అలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా నెలకొన్న సమస్యలపై రైతులతోకూడా ఆయన ఫోన్ ద్వారా మాట్లాడారు. కాగా పత్తికొనుగోళ్ళపై గుంటూరుసిసిఐ జనరల్‌మేనేజర్ నిరాసక్తత ప్రదర్శిస్తున్నారని, తమను ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఈ సందర్భంగా పెమ్మసానికి దృష్టికి తీసుకెళ్ళారు. సంబంధిత సమస్యలపై అధికారులతో చర్చించిన అనంతరం సిసిఐ జీఎం నిర్లక్ష్య ధోరణి అడుగుతుండగా ప్రస్తుతమవడంతో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సిసిఐ సీఎండీ గుప్తా దృష్టికి ఈ సమస్యను పెమ్మసాని దృష్టికి తీసుకెళ్ళారు. జీఎం వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశారు. కేంద్రప్రభుత్వం స్పందిస్తూ సిసిఐ సీనియర్ అధికారిని రంగంలోకి దింపింది. పత్తి కొనుగోళ్ళకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా పత్తి కొనుగోళ్ళను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేయగా, రైతులకు పూర్తిస్థాయిలో కొనుగోలు ప్రారంభిస్తామని కూడా భరోసా ఇచ్చింది.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తులు

సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని వెంకటపతి కాలనీలో ఉన్న ఎస్.సి. బాలికల వసతి గృహాన్ని సోమవారం న్యాయమూర్తులు సందర్శించారు. సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి తౌఫిక్‌హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జడ్జి మహ్మద్ గౌస్ సందర్శించిన వారిలో ఉన్నారు. విద్యార్థులను అక్కడ జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను నిశితంగా పరిశీలించారు. వారి తో పాటు ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 18,ప్రభాతవార్త : సిఎంఓ,పిజీఆర్ఎస్‌లోపెండింగ్ లోఉన్న పిటీషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరంచాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై కలెక్టర్ నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి,డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి,గంగరాజు, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రజల నుంచి 154ఫిర్యాదుల ను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో ఏలాంటి నిర్లక్షం చూపొద్దని,సిఎంఓలో పెండింగ్‌లో ఉన్న ఫిటిషన్లపై పరిశీలన చేస్తూ వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఎంపిడీవోలు,తహసీల్దార్లు మండలస్థాయి సిబ్బందికి పిటిషన్ల పరిష్కారం పై సోమవారం మధ్యాహ్నం అవగాహన కార్యక్రమం నిర్వహించి అందుకు సంబందించిన మినిట్స్‌ను జిల్లా కేంద్రానికి పంపాలని సూచించారు.కోర్టు కెసులకు సంబందించి ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు.ఎలాంటి



పరిస్థితుల్లో కూడా కంటెమ్ట్‌వరకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి పిటిషన్లు అందించేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్న దివ్యాంగులను గుర్తించి కలెక్టర్ వారి వద్దకే వెళి పిటీషన్లు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని వారి కి భరోసా కల్పించారు.

సిసిఐ ద్వారా కేంద్రప్రభుత్వం 15కేంద్రాల ద్వారా వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు,మేడికొండూరు.గుంటూరు తూర్పు,పశ్చిమ మండలాల్లో



పత్తి కొనుగోలు జరుగుతుందని తెలుపుతూ ఆయా కేంద్రాల వద్ద కొనుగోలుకు సంబంధించి ఫ్లెక్సీలను ఏర్పాటుచేయాలన్నారు. రైతులు వారి సమస్యల పరిష్కారానికిహాయం సహకారాలు పొందవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెం.8555046093..సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు,గ్రౌండ్ వాటర్ డిడి వందనం, మండ్యుల్లశాఖ ఏడి గాలి దేముడు,ఏడి మార్కెటింగ్ రాజబాబు,జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ,డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి,సిపిఓ శేషశ్రీ,డీఎస్ఓ కోమలి పద్మ,వివిధ ప్రభుత్వశాఖల శాఖ ఏడి సువార్త తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాకాని శివయ్య సన్నిధిలో భక్తుల సందడి

పెదకాకాని,నవంబర్18,ప్రభాతవార్త: పెదకాకానిశ్రీగంగాభ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్ధానములో కార్తీకమాస మూడువసోమవారం వేకువజామున భక్తులు యజ్ఞాలబావి వద్ద



కార్తీకమాస స్నానమాచరించి అత్యంత భక్తిశద్దలతో శ్రీస్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణములో భక్తులు దేవస్ధానము వారు ఏర్పాటు చేసిన ప్రదేశములో కార్తీక దీపారాధనలు చేసినారు.దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూలైనులుద్వారా త్వరగా దర్శనము,శ్రీస్వామివారికి అభిషేకములు జరిపించుకున్నారు.క్యూలైనలు నందు భక్తులకు ఉచితముగా పాలు,మజ్జిగ,త్రాగునీరు అందించారు.శ్రీస్వామి వారి నిత్యఅన్నప్రసాద భవనము నందుభక్తులకు శ్రీ స్వామివారి అన్నప్రసాదము స్వీకరించినారు.వివిధ సేవా రుసుములు,ప్రసాదము విక్రయము అన్న ప్రసాదము విక్రయము అన్నప్రసాద విరాళములు ద్వారా రూ.7,00,000 లు అదాయం వచ్చినట్టు ఉపకమీషనర్ కె.బి.శ్రీనివాసరావు తెలిపారు.భక్తులు ఏవిధమైన అసౌకర్యము కలగకండ పెదకాకాని పోలీసుస్టేషన్ సి.ఐ.నారాయణస్వామి వారి సిబ్బందితో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై పుస్తక ఆవిష్కరణ

గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 18,ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంపై రూపొందించిన రెండు పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ లు ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ,జిల్లా వ్యవసాయ



శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రకృతి వ్యవసాయంపై రూపొందించిన వివిధ పంటల్లో పురుగులు తెగుళ్ళ యాజమాన్య దీపిక, ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని అనే రెండు పుస్తకాలను కలెక్టర్,సంయుక్త కలెక్టర్లు కలసి ఆవిష్కరించారు.జిల్లాలో ప్రస్తుతం 80గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతుందని,ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న వారికి జిల్లాలో ఉన్న 201 గ్రామసంఘం కు పుస్తకాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిఆర్ఓ ఖాజావలి,డిప్యూటీ కలక్టర్లు లక్ష్మీకుమారి,గంగరాజు,డిపిఎం రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గృహం ప్రారంభం

గుంటూరు విద్య,నవంబర్ 18,ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని చలమయ్య సత్రం విద్యార్థుల వసతి గృహాన్ని ఆదివారం తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1.50కోట్లతో నూతన భవనాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.పేదవారిని ఆదుకోవడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని దాతల సహాయంతో వసతిగృహాన్ని నిర్మించడం విద్యార్థులకు ఉచిత వసతి భోజన సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమన్నారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.13వ డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 150సంవత్సరాల నుంచి చలమయ్య సత్రం పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నారని రాబోయే కాలంలో మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ గుంటూరు సత్యనారాయణ,కమిటీ సభ్యులు రాంబాబు,మాజేటి ప్రసాద్ అశోక్‌కుమార్,రవికుమార్,కార్పొరేటర్ బాబు,కొనకళ్ళ సత్యం,రేమాండ్స్ అరుణ్‌కుమార్,మహంకాళీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో అఘోరీ హల్‌చల్

- -మారణాయుధాలతో బీభత్సం
- -రిపోర్టర్, పోలీసులపై విరుచుకు పడిన అఘోరి
- -భయాందోళనతో పరుగులు తీసిన స్థానికులు

మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త : మంగళగిరిలో అఘోరీ సోమవారం హల్చల్ చేసింది.గౌతమ బుద్ద రోడ్డు వెంబడి అల్ఫాహోటల్ సెంటర్లో ఉషోదయ సూపర్ మార్కెట్ వద్ద గల ఓ కార్‌సర్వీసింగ్ సెంటర్‌కు తన కారు సర్వీస్ చేయించుకునేందుకు వచ్చింది.ఈ నేపధ్యంలో



ఆమెను చూసేందుకు స్థానికులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు.ఈ దృశ్యాలను కవరేజ్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై అఘోరి దాడికి యత్నించింది.ఇనుప రాడ్డుతో దాడి చేయగా స్పందన న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాజు కాలికి గాయమైంది. చికిత్స నిమిత్తవం ఎన్నారై ఆస్పత్రికి తరలించారు. మారణాయుధాలతో స్థానికులైె దాడికి దిగింది.

**పోలీసుల పై దాడి :** అంతటితో ఆగని అఘోరి జాతీయ రహదారిపై చేరుకుంది.నార్త్ మిత్రా డాబా వైపు హైవేపై బైఠాయించగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.దీంతో పట్టణ సిఐ వినోద్‌కుమార్,రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్‌లపై దాడికి దిగింది.అడ్డువచ్చిన స్థానికులపై మారణా యుధలతో దాడికి దిగింది,దీంతో స్థానికులు భయ భ్రాంతులకు లోనయ్యారు.అనంతరం తమ జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్య



మంత్రి పవన్ కళ్యాణ్ ను కలవాలంటూ అఘోరి యత్నించింది. అప్రమత్తమైన పోలీసులు ఆమెను అక్కడి నుంచి వ్యాన్‌లో విజయవాడ వైపు పంపించారు.కాగా ఇనుపరాడ్డుతో అఘోరీ చేసిన దాడిలో గాయపడిని న్యూస్ రిపోర్టర్ రాజు ప్రస్తుతం ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాజంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తూ విచక్షణ రహితంగా ఇసారాజ్యంగా దాడులకు దిగుతున్న అఘోరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించే వారిపై ఈ విధంగా దాడులు చేస్తుంటే ఇక సమాజంలో ఏ విధంగా తిరగాలని వారు అంటున్నారు.ప్రభుత్వం శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తూ విచక్షణ రహితంగా ఆస్టాను రాజ్యంగా దాడులకు దిగుతున్న ఆఘోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.బాద్యతా యుతంగా వ్యవహరించే వారిపైన ఈ విధంగా దాడులు చేస్తుంటే ఇక సమాజంలో ఏ విధంగా తిరగాలని అంటున్నారు.ప్రభుత్వం స్పందించి ఆఘోరిపై చర్యలు తీస్కొని ఈ తరహా ఘటన పోరాటం కాకుండా చూడాలని సామాన్యులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# మాదక ద్రవ్యాలుగా ఉపయోగిస్తున్న మెడిసిన్ డ్రగ్‌ను కట్టడి చేయండి

## -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్,నవంబర్ 18,ప్రభాతవార్త : దేశానికి డ్రగ్స్ కట్టడి అనేది పెద్దసవాలుగా మారిందని,ఎంత కట్టడి చేస్తున్న వివిధ రూపాల్లో దీని యువతన తీసుకుంటున్నారని ఇదే మాదిరిగా గుంటూరు పశ్చిమలో గంజాయి కట్టడికి కృషిచేస్తున్నా కూడా దానికి బానిసలైన యువత కోడైన్ పాస్పేట్ సిరప్ అనే మత్తు డ్రగ్‌ను ఉపయోగిస్తున్నారని దీని కట్టడి చేయాలని ఎమ్మెల్యే మాధవి అన్నారు.సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈ అంశాన్ని సభలోని వైద్యఆరోగ్యశాఖమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కోడైన్ ఫాస్పేట్ అనే డ్రగ్‌పై 2016లోనే మన భారతదేశం బ్యాన్ విధించింది.ఈ డ్రగ్‌ను వినియోగించడం ద్వారా శ్వాసకోశ,గుండె సంబంధిత వ్యాధులతో చనిపోయేప్రమాదం ఉంది.అనేకమంది యువకులు వీటిని సేవిస్తున్నట్లు నేను స్వయంగా “మీతోనే నేను..మీ వెంటే నేను” కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న సమయంలో ఓ కళాశాల ప్రాంగణంలో లభించింది.అంటే చదువుతున్న యువత సైతం దీనికి బానిసలైయ్యారు.కనుక వైద్యఆరోగ్య శాఖ మంత్రి దీనిమీద దృష్టిపెట్టి ఇది ఎక్కడ నుండి లభిస్తుంది.ఫార్మా కంపెనీ, మెడికల్ షాపుల మీద దృష్టిపెట్టి వీటిని అరికట్టాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.





# హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని వెంకటపతి కాలనీలోని ఎస్.సి.బాలికల వసతి గృహాన్ని సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా హాస్టల్‌లోని పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థినుల బలవన్మరణాలపై ఆరీ తీశారు. వార్డెన్ ప్రవర్తన బాగలేదని విద్యార్థినులు ఎమ్మెల్యే కన్నాకు తెలిపారు. భోజన వసతులపై ఎమ్మెల్యేకు విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థినుల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టూరిజం రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 18,ప్రభాతవార్త : నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతమవుతున్న పర్యాటక రంగం అభివృద్ధిపై అవగాహన ఉన్నవారికి విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉత్తమ ట్రావెల్ జర్నలిస్టు అవార్డు గ్రహీత ఎస్కెఅబ్దుల్ హాకీమ్ జానీ అన్నారు.వర్సిటీలోని టూరిజం



అండ్ హాస్పిటాలటి మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఉపన్యాస కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా ప్రసంగీకులు హాకీమ్ జానీ మాట్లాడుతూ టూర్ గైడ్‌గా వెళ్ళేవారు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ముఖ్యంగా భాషపై పట్టు రాష్ట్రంలోని సాంస్కృతిక,వారసత్వ ప్రదేశాలు వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.వివిధ భాషల పట్ల అవగాహన,నైపుణ్యం కలిగి ఉన్నట్లయితే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వీలుంటుందని సూచించారు.కార్యక్రమంలో హాకీమ్ జానీ రచించిన సుందర భారతదేశ యాత్ర దర్శిని అనే పుస్తకాన్ని విభాగానికి బహుకరించారు.అనంతరం హాకీమ్ జానీని విభాగ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

# సైకిళ్లు మాయం!

- -ఉత్తర్వులు లేకుండా పాఠశాల సామగ్రీ అమ్మకాలు
- -సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు
- -పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త: దోచుకో దాచుకో అన్న చందాన ప్రభుత్వం విద్యార్థినుల సౌకర్యార్థం పాఠశాలలో చదువుకునే బాలికల కోసం తెదేపా ప్రభుత్వం 2017లో ఇంటి నుంచి పాఠశాలకు సైకిల్‌పై వచ్చి చదువుకోవడానికి ప్రతి విద్యార్థినికి



చెత్త దుకాణంలో సైకిల్

సైకిళ్లను ఉచితంగా అందజేశారు. తెదేపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో విద్యార్థినులు సైకిళ్లపై వెళ్లేవారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాతం సైకిళ్ల కనుమరుగయ్యాయి. ఏ ఒక్క బాలిక కూడా సైకిళ్లపై పాఠశాలకు వచ్చే పరిస్థితి కనబడలేదు. బస్సులు, ఆటోలలో వచ్చే పరిస్థితి నెలకొంది. అయిదేళ్లపాటు ఇబ్బందులకు గురైన విద్యార్థినులు తెదేపా ప్రభుత్వం వచ్చిందని హర్షం వ్యక్తం చేవవారు. తెదేపా ప్రభుత్వంలోనే బాలికలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుందని భావించారు. అప్పుడు ఇచ్చిన సైకిళ్లను కొంతమందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మిగిలిన సైకిళ్లను ఇప్పటికీ ఆయా పాఠశాలలో మరుగున ఉన్నాయి. ఆదివారం మోడల్ స్కూలో కొన్ని సైకిళ్లను ఉపాధ్యాయులు ఇనుప కొట్టుకు తరలించి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపించాయి. పాఠశాల పని దినాల్లో సరిగా రాని ఉపాధ్యాయులు ఆదివారం పనిగట్టుకొని వచ్చి ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా ప్లాస్టిక్, ఇనుప సామగ్రి, సైకిళ్ల కారంపూడిలోని ఒక పాత ఇనుప కొట్టులో అమ్మకాలు జరిపినట్లు సమాచారం. విషయం తెలుసుకొని వెళ్లిన విలేకరులకు అమ్మకాలు జరిపామని, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధికి డబ్బులు ఖర్చు పెడతామని సమాధానం చెప్పారు. ప్రభుత్వం పాఠశాల పీఎం శ్రీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధులు రావడం లేదని బుకాయించారు. ప్రభుత్వ సొమ్ము ధారాదత్తంగా అమ్మకాలు జరిపిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓను వివరణ కోరగా తనకు తెలియదని, విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు.

**భోజనం ఉంది కూర ఏది!**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో మెనూ సక్రమంగా అమలు కావడం లేదు. మోడల్ స్కూల్లో పథకం అమలు తీరును విలేకరులు పరిశీలించగా విద్యార్థులకు చాలీచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని వెలుగులోకి వచ్చింది. 400 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 140 మందికి మాత్రమే భోజనాలు తయారీ చేశారు. మిగిలిన విద్యార్థులు ఇంటి నుంచి భోజనాలు తెచ్చుకొని తినే పరిస్థితి నెలకొంది. 140 మందికి కూడా కూర సరిపడా లేకపోవడంతో అన్నం మిగిలిపోయింది. దీనిపై అధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ:** కారంపూడిలోని మోడల్ స్కూల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ తెలిపారు. సైకిళ్ల అమ్మకాలపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. 2017లో బాలికల కోసం సైకిళ్ల పంపిణీ జరిగిందని, అది కోర్టులో విచారణ జరుగుతుందన్నారు. సమగ్ర విచారణ జరిపి సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, ర్యాగింగ్‌లపై పోలీసు సదస్సు

నరసరావుపేట క్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ర్యాగింగ్, ఆత్మహత్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో ఉండాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడితే ఎంత పెద్ద నేరం చేసేందుకైనా వెనుకాడరన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని దరి చేరనివ్వవద్దన్నారు. ఆత్మహత్యలు ఇటీవల పెరగడం బాధాకరమన్నారు. విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అవసరమన్నారు. భద్రత, క్రమశిక్షణకు



తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాలు ప్రాధాన్యతను ఇవ్వాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా అడిషనల్ ఎస్పీ జే.వి.సంతోష్, డిఎస్పీలు కె.నాగేశ్వరరావు, హనుమంతరావు, అధికారులు నీలావతి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అనురాగ్,ఐశ్వర్యలకు రన్నర్స్ టైటిల్స్

గుంటూరు స్పోర్ట్స్,నవంబర్ 18,ప్రభాతవార్త : గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డెకాథ్లాన్ సౌజన్యంతో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన డెకాథ్లాన్ ఓపెన్ స్కూల్ బాడ్మింటన్ పోటీల్లో స్థానిక నెహ్రునగర్ లోని సెయింట్ లూక్స్‌కి చెందిన అనురాగ్,ఐశ్వర్యలు అండర్-11 బాలబాలికల విభాగంలో రన్నర్ టైటిల్‌ను సాధించారు.వీరిద్దరికి ప్రతిరోజు బ్యాడ్మింటన్ కోచ్‌గా కె.సాయి రాహుల్ శిక్షణ ఇస్తున్నారు.


## పాసుపోర్టు పోయినది

పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన పల్లా మహేష్ తండ్రి వెంకటేశ్వర్లుకు చెందిన V3144190 నెంబరు గల పాసుపోర్టు పోయినది. దొరికినవారు 9032012961 తెలుపగలరు.


# ఘనంగా బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్తీక వనసమారాధన

గుంటూరు విద్య,నవంబర్ 18,ప్రభాతవార్త : బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యా సంక్షేమ సేవా సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వేయిమంది సభ్యులు పాల్గొన్నారు.సమితి చేసే కార్యక్రమాలకు అందరూ సంఘటితంగా పనిచేయాలని అధ్యక్షులు జె.పార్ధసారధి అన్నారు.ఈనెల 24న సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో జరిగేఉ కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వీ,కార్యదర్శి పి.నాగ శివన్నారాయణ,సభ్యులు ఇ.వి.శ్రీనివాస్,బి.మల్లికార్జునశర్మ,జివిఎల్ నరసింహారావు,జి.హేమలత,ఆర్.హనుమామయ్మ,జి.వేణుగోపాలరావు, పి.గౌరీనాథ్,ఫణికుమార్, జగదీష్,సత్యనారాయణ మూర్తి,రంగసాయి,సీతా రమేష్,చంద్రశేఖర్ ,కళ్యాణి,మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.విజేతలైన చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు.

# ఒక్కసారి అధికారంలోకి వచ్చి అభివృద్ధిలో పట్టణాన్ని 20 సంవత్సరాలు వెనక్కు తీసుకువెళ్లారు

## -పురపాలక సమీక్షలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, నవంబర్18,ప్రభాతవార్త:** ఒక్కసారి అధికారంలోకి వచ్చి అభివృద్ధిలో పట్టణాన్ని 20 సంవత్సరాలు వెనక్కు తీసుకువెళ్లారని, గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టేవరకు విశ్రమించబోమని పురపాలకం సంఘం సమీక్షా సమావేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ పరిధిలో ఉన్న పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు, అదికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వారి వారి వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రత్తిపాటి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వార్డులలో కోరుతున్న పనులన్నీ ఒకేసారి చేయించలేకపోయినప్పటికి, ఉన్న నిధులతో ప్రతి వార్డులో రూ5 లక్షలు బడ్జెట్ మించని పనులను ప్రతిపాదిస్తే తక్షణమే సదరు పనులను పూర్తిచేయిస్తానని ప్రత్తిపాటి కౌన్సిలర్లకు వివరించారు. త్రాగునీరు, వీధిదీపాలు, పారిశుద్యం వంటి ప్రధాన సమస్యలకు సంబందించిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని ప్రత్తిపాటి కౌన్సిలర్లకు తెలిపారు. ఈ సందర్బంగా పలు విషయాలపై వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి గత టిడిపి ప్రభుత్వంలో రూ4500 కోట్లతో పనులను తెచ్చి చేపట్టటం జరిగితే, గత ఐదు సంవత్సరాలుగా సదరు పనులను, వారి అసమర్థతతో ముందుకు సాగనీయలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ పి శ్రీహరిబాబులు సత్కరించారు. ఈ సమావేశంలో జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, డిఈ షేక్ అబ్దుల్ రహీం, ట్రాన్స్‌కో ఎడిఈ ఆర్ అశోక్‌కుమార్, టిపిఎస్ సుజాత, 38 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారానికే గ్రీవెన్స్ : తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** సమస్యల సత్వర పరిష్కారానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నామని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను పరిశీలించి అవి ఏ శాఖకు సంబంధించినవో పరిశీలించి వాటిని పరిష్కారానికి సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖరరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఐసిడిఎస్ సీడిపిఓ ఎస్.వెంకటరమణ, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు సముచితస్థానం కల్పించాలి

### -తెలుగు మహిళలు పాదయాత్ర

పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త: టిడిపి సీనియర్ నాయకుడు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా



ఉన్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు సముచిత స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరమని పలువురు టిడిపి మహిళా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు సముచితస్థానం కల్పించాలని కోరుతూ పొన్నూరు నుంచి పాదయాత్రగా చందోలులోని భగళాముఖి అమ్మవారి(బండ్లమ్మ అమ్మవారు)ని వేడుకొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్న మా నాయకుడు, ప్రజలకు ఏ అవసరమొచ్చినా నేనున్నానంటూ ముందుంటే వ్యక్తి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అని చెప్పారు. అలాంటి నాయకుడికి సముచిత స్థానం కల్పించకపోవడం బాధగా ఉందన్నారు. ఒక రకంగా చెప్పాలంటే కార్యకర్తలను మానసిక క్షోభకు గురిచేయడమేనన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచించి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

## నిరంతర పఠనం సత్ఫలితాలనిస్తుంది

### -స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు



**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** విద్యార్థులు నిరంతర పఠనం ద్వారా సత్ఫలితాలను సాధిస్తారని ఎస్ఎస్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని స్కూల్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధపెట్టి చదవాలని, తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థులంటే చాచా నెహ్రూకు అమితమైన ఇష్టమన్నారు. చాచా నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుకు సంబంధించిన విషయాలపైన, ప్రవర్తనపై నిఘా ఉంచాలన్నారు. గత సంవత్సరం పదోతరగతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ప్రతి తరగతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను కూడా నగదు బహుమతి, మెమొంటోలతోఘనంగా సత్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విజతేలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొలిపర్తి బాపారత్నం, పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు



**గురజాల, నవంబరు 18 ప్రభాతవార్తః** పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి హిమ భార్గవి పోటీలను పర్యవేక్షించారు. పోటీల్లో గురజాల పట్టణ, మండలంలోని చర్లగుడిపాడు జడ్పీహెచ్ఎస్, అక్షర స్కూల్, శివాని విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొనగా వీరికి రన్నింగ్, ఖోఖో పోటీలు నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ ఇమాంబి, దేవరకొండ అమల, పీఈటీ చెన్నకేశవులు, శాంతిరెడ్డి, నీరజా, శ్రీలత, సాయి, వెంకటనరసమ్మ, గురవమ్మ, భారతి, సుభాని, బాలసైదా తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న నిఖిల్



గురజాల, నవంబరు 18 ప్రభాతవార్తః మండలంలోని పులిపాడు టీడీపీ నేత వెంపటి రామకృష్ణ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన భారీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ పాల్గొన్నారు. అలాగే దైద బిలంలో వేంచేసియున్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త :** విద్యుత్ వైర్ల మరమ్మత్తుల కారణంగా మంగళవారం దుర్గి టౌన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.రామయ్య తెలిపారు. ఎల్‌డబ్ల్యూ ఈవర్క్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్ల నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త :** దుర్గిశాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. దుర్గి, ఓబులేశునిపల్లె, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సెక్రెడ్‌హార్ట్, కెజిబివి, ఎపిమోడల్‌స్కూల్, చలపతి, ప్రగతి పాఠశాలలకు చెందిన ఈ పోటీలలో పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో ఓబులేశునిపల్లె జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు, ద్వితీయ బహుమతి సెక్రెట్‌హార్ట్ స్కూల్ విద్యార్థులు, తృతీయ బహుమతి ఎపిమోడల్‌స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించగా, సీనియర్స్ విభాగంలో ఎపి మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి, సెక్రెడ్‌హార్ట్ విద్యార్థులు ద్వితీయ బహుమతి, ఓబులేశునిపల్లె జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు, తృతీయ బహుమతిని దక్కించుకున్నారు. గ్రంథాలయఅధికారి పులిబండ్ల వేణుగోపి అధ్యక్షతన జరిగిన ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎర్రం ఏడుకొండలు, టి.లక్ష్మీనారాయణ, షేక్.అబ్బాస్‌లు వ్యవహరించారు.

## అగ్నికులక్షత్రియుల అభివృద్ధికి కృషి



**నిజాంపట్నం, నవంబరు 18, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని అగ్నికుల క్షత్రియుల కోసం తనవంతు కృషి చేస్తానని అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించబడిన స్వర్ణాంధ్ర మెకనైజ్‌డ్ బోటు ఓనర్స్ వెల్ఫేర్‌యూనియన్‌అధ్యక్షుడు బొమ్మిడి రామకృష్ణను యూనియన్ ప్రతినిధులు సోమవారం అభినందించారు. శాలువా, గజ పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికులక్షత్రియ కార్పోరేషన్ ద్వారా మత్స్యకారులకు పలు పథకాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో పదవిఇచ్చిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్, మంత్రి అనగాని సత్యప్రసాద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు నరశింహామూర్తి, సాయిబాబు, దండుప్రోలు చెన్నయ్య, కొక్కిలిగడ్డ విజయ్‌కుమార్,నాగిడి బాలసుందరరావు, మోపిదేవి సాంబశివరావు, మోపిదేవి పసి, నాగిడి సురేష్, చెన్ను నాగార్జున, పీతా వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ ఫిలిప్, టిడిపి నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

**నాదెండ్ల, నవంబర్18,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న సిపిఐ కొనుగోలు కేంద్రంలో ప్రత్తిపంటను అమ్ముకుంటున్న రైతులకు తమ పంటకు సరియైన గిట్టుబాటు ధర ఇవ్వనందుకు నిరసనగా సోమవారం సిపిఐ కొనుగోలు కేంద్రం ఎదుట



జాతీయ రహదారిపై ప్రత్తి బోరేలతో నింపిన ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డంగా పెట్టి రాస్తారోకో నిర్వహించారు. తాము ఎంతో కష్టపడి ప్రత్తి సాగుచేసి చేతికి వచ్చిన పంటను అమ్ముకోవడానికి గిట్టుబాటు ధర ఇవ్వనందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రైతులు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు ఆరుగాలం పండించిన ప్రత్తిపంటకు గిట్టుబాటు ధర ఇస్తేనే తాము ఒడ్డున పడతామని, లేకుంటే అప్పులబాధ భరించలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ సుబ్బనాయుడు, నాదెండ్ల ఎస్ఐ పుల్లారావులు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పి జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు.

## చెరుకుపల్లి మండలంలో రాష్ట్రస్థాయి నాటుబండి ఎడ్ల పోటీలు ప్రారంభం

**చెరుకుపల్లి, నవంబరు 18, ప్రభాతవార్తః** తరతరాల నుంచి గ్రామీణ సాంప్రదాయాలకు చాటిచెప్పేవిధంగా ఎడ్లబండి పోటీలను నిర్వహించటం ఎంతో అభినందనీయమని తెదెపా నాయకుడు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆరుంబాక గ్రామంలో



రాష్ట్రస్థాయి నాటుబండి ఎడ్ల పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. చెరుకుపల్లి మండల వృషభరాజముల పోషక కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా మొదటిరోజు 20 జతల ఎడ్లు పోటీలలో పాల్గొన్నాయి. మంగళవారం ఈ పోటీలు కొనసాగుతాయని సాయంత్రం విజేతలను ప్రకటిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి సాంప్రదాయ పోటీలు ఏర్పాటుచేయటం పశుపోషణ పట్ల రైతులకు ఆసక్తి పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో తెదెపా సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, కొఠారి వరప్రసాద్, జజ్జల వెంకట్రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ సమస్యలను తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయవచ్చు



**నిజాంపట్నం, నవంబరు 18, ప్రభాతవార్తః** ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం తహశీల్ధార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కారవ్యవస్థలో అర్జీలు అందించి పరిష్కరించుకోవచ్చని తహశీల్ధార్ షాకీర్‌పాషా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ విషయమై జిల్లా కలెక్టర్ తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్‌పిసిఐ సర్వే నిబంధనల ప్రకారం చేయాలి



**నిజాంపట్నం, నవంబరు 18, ప్రభాతవార్తః** ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఎన్‌పిసిఐ సర్వే, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేయాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్య దర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర చర్యలు ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రవిశంకర్ , పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల్లో విస్తృత పర్యటన

**గుంటూరు విద్య,నవంబర్ 18,ప్రభాతవార్త :** మార్చి 2025లో జరగబోయే కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రెండు జిల్లాల్లో పర్యటన అపూర్వ స్పందన లభించిందని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న లగడపాటి వేణుగోపాల్ తెలిపారు. వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ 33నియోజకవర్గాల్లో 30నియోజకవర్గాలు పర్యటనను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.



వివిధ ప్రాంతాల్లో ఎక్కడికి వెళ్ళినా మంచి స్పందన తో స్వాగతించడం చాలా సంతోషంగ కలిగిందని పేర్కొన్నారు.పర్యటనలో ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్,డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రవైటు విద్యాసంస్థలు,వివిధ ప్రభుత్వం కార్యాలయాలను సందర్శించడం జరిగిందన్నారు.50రోజుల పర్యటన అనుభవాలను కూడా అందించిందని తెలిపారు.వేలాది మంద్రి గ్రాడ్యుఏట్లను కలవడం జరిగిందని అనేక సమస్యలను అవగతం చేసుకోవడం జరిగిందన్నారు.ఓటర్ల దరఖస్తుల పరిశీలన అయోమయం నెలకొందని అధికారులు పరిష్కరించి కొద్ది రోజులు ఓటు నమోదుకు అవకాశం కల్పించాలని లగడపాటి వేణుగోపాల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం



**నూజెండ్ల, నవంబర్18,ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని పవిత్రమైన మనస్సుతో ఆ పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ, మండల స్థాయి ప్రముఖులు, రాజకీయ, వ్యాపారస్తులు, విద్యావేత్తలు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సిఎస్‌డిటి విద్యాసాగర్‌పై డీలర్ల పిర్యాదు

**నూజెండ్ల, నవంబర్18,ప్రభాతవార్త:** గత వైకాపా ప్రభుత్వంలోని డీలర్లతో సిఎస్‌డిటి విద్యాసాగర్ కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని మండలంలోని మారెళ్ళవారిపాలెం, తలార్లపల్లి, కంభంపాడు,



మృత్యుంజయపురం, అలిభాయిపాలెం, కొత్త చెరుకుంపాలెంకు చెందిన ప్రస్తుత డీలర్లు తహశీల్ధార్‌కు ఫిర్యాదు చేశారు. 300 క్వింటాళ్ళ బియ్యంకు లెక్కా పత్రం లేకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రస్తుత డీలర్లకు సరుకులు అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారని ఉన్నతాధికారులు విచారణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బొల్లాపల్లి మండలంలో తెదేపా సభ్యుత్వ నమోదు



**బొల్లాపల్లి, నవంబర్18,ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో తెదేపా సభ్యుత్వ నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. మండల తెదేపా సీనియర్ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు సభ్యుత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ సభుత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. రూ.100 చెల్లించి సభ్యుత్వం తీసుకుకోవడం ద్వారా రూ. 5లక్షల వరకు భీమా వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

### -సీపీఐ నాయకులు డిమాండ్

**వినుకొండ, నవంబర్18,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేత కార్యక్రమం సోమవారం నిర




్వహించారు. జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాలు నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం పేదలకు ఇళ్ళు ఇస్తామని దగా చేసిందని కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి



**ఈపూరు, నవంబర్18,ప్రభాతవార్త:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయం నందు విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఈటి చిరంజీవి హాజరై విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి పుస్తక పరిజ్ఞానం పొందాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన



**నూజెండ్ల, నవంబర్18,ప్రభాతవార్త:** బాలల హక్కుల పరిరక్షణపై మండల కేంద్రమైన నూజెండ్ల కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విన్యాసమ్మ, నాగరాజుకుమారిలు మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రతి ఒక్కరు నిర్వహించాలన్నారు. కిషోర్ బాలికలందరిని కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎప్పటికపుడు సమాచారం అందించాలని చెప్పారు. అనంతరం ప్రతి సచివాలయంలో ఉమెన్‌హెల్ప్‌లైన్ ఫ్లెక్సీలు పంపిణీ చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది శ్రీనివాసరావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 5 అర్జీలు

రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 18, ప్రభాతవార్తః ప్రజాసమస్యల పరిష్కారవేదికద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్‌డిఓ రామలక్ష్మీ కోరారు. సోమవారం స్థానిక



ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఆమె ప్రజలనుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు ఒకరు, తమ ఇంటికి వెళ్ళేందుకు రహదారి వేయించాలని ఒకరు, తమ నివేశనస్థలాన్ని సర్వేచేయించి సర్వేసర్టిఫికెట్ ఇపిప్పించాలని ఒకరు, ప్రభుత్వం ఇచ్చిన తమ పొలాన్ని అక్రమంగా అక్రమించి వేసిన రోడ్డును తొలగించి రోడ్డువేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ఒకరు, మురుగునీరు వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకుని మురుగునీరు పోయేలా చర్యలు తీసుకోవాలని ఒకరు ఫిర్యాదులు అందించారని వాటిని ఆయా శాఖలకు పంపి పరిష్కరిస్తామన్నారు.

**రేషన్ దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి :** రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 46 రేషన్ దుకాణాలకు, 3 బైఫర్‌గేషన్ దుకాణాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌డిఓ రామలక్ష్మీ కోరారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ విషయమై నోటిఫికేషన్ జారీ చేశామని నవంబరు 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 29న దరఖాస్తులు పరిశీలించి అర్హుల జాబితా ప్రకటిస్తామని, 30న హాల్‌టికెట్లు జారీ చేస్తామని, డిసెంబరు 2న పరీక్షలు నిర్వహిస్తామని, 3న పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి జాబితా ప్రకటిస్తామని, 5న ఇంటర్వ్యూలు నిర్వహించి 6న అర్హుల జాబితా ప్రకటిస్తామని ఆమె తెలియజేశారు. దరఖాస్తుదారుడు సదరు దుకాణ గ్రామపరిధిలో నివశిస్తూ ఉండాలని, వికాలంగుల కోటాలో దరఖాస్తు చేసేవారు మండల పరిధిలో నివశించేవారై ఉండి, దుకాణం మంజూరైన తర్వాత దుకాణంగల గ్రామంలో నివశించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కోటా దరఖాస్తుచేయు అభ్యర్థులు మండల పరిధిలో ఏ గ్రామంలో నివశిస్తున్నా అర్హులని, నియామకం జరిగిన తర్వాత దుకాణం మంజూరైన గ్రామంలో నివశించాలన్నారు. 18 - 40 సంవత్సరాల మద్య వయస్కులు, ఇంటర్మీడియట్ చదివి ఉత్తీర్ణులుకాని అభ్యర్థులు అర్హులన్నారు. దుకాణ పరిధిలో నివశించేవారికి, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేయాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు



**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేయాలని అక్కడ మెరుగైన వైద్య విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని గుంటూరు, కాకినాడ, కర్నూలు, వరంగల్, తిరుపతి వైద్య కళాశాలలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. దశాబ్దాలుగా కళాశాలలు వైద్యవిద్యను బోధించి ఎందరో వైద్యులను తయారు చేశాయన్నారు. అయితే ప్రస్తుతం ఆ కళాశాలల్లో మౌలిక వసతులు కనిపించడం లేదన్నారు. వైద్య విద్య బోధనకు అవసరమైన అడ్వాన్స్‌డ్ పరికరాలు, ఇతర అవసరాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని టీచింగ్ హాస్పటల్స్‌కు ఉన్నటువంటి వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెరిగిన నేపథ్యంలో రోబోటిక్స్ సర్జరీలు సైతం ప్రైవేట్ కళాశాలల్లో అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్యాబోధనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్‌లో వైద్య రంగానికి మూడవ స్థానం కల్పించి ప్రాధాన్యత కల్పించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## దివ్యాంగులు,ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



**బాపట్ల, నవంబర్18, ప్రభాతవార్త:** దివ్యాంగులు,ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల మూడు,నాల్గవ శుక్రవారాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌కు తమ సమస్యలు విన్నవించారు.తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కారమార్గం చూపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడకుండా వారి కొరకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తామన్నారు.ప్రతి నెల మూడో శుక్రవారం ఉదయం 10.30గంటలకు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ ప్రారంభమవుతుందన్నారు.అలాగే ప్రతి నెల నాల్గవ శుక్రవారం కేవలం ఎస్టీల కొరకు మాత్రమే గ్రీవెన్స్ నిర్వహిస్తామని ప్రకటించారు.దివ్యాంగులు,గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా అధికారులంతా హాజరు కావాలన్నారు.అదే రోజు మండల స్థాయి,డివిజన్ స్థాయి అధికారులంతా విడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి నెల రెండు రోజులు కేవలం దివ్యాంగులు,ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమయం కేటాయిస్తామన్నారు.ఈ విషయాలను మండల,గ్రామస్థాయిలో ప్రకటన చేయాలన్నారు.దివ్యాంగులు,ఎస్టీలకు సమాచారం అందించి సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రజా సమస్యలను సాధ్యమైనంత వరకు అధికారులు సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఆధార్ కార్డులు లేని ఎస్టీల సర్వే మరింత పక్కాగా నిర్వహించాలన్నారు.ఆధార్ కార్డు పొందిన తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వారికీ వర్తింప చేయాలన్నారు.చీరాల మండల తాహాశీల్దార్ కార్యాలయం వద్ద తోపుడు బండ్లపై వ్యాపారం నిర్వహించకుంటున్న నక్కల జాతి 18 కుటుంబాల వారు కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.వారి జీవనోపాధికి ఆటంకం కలిగించకుండా రాత్రి సమయలలో నిద్రించడానికి ఆశ్రయం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో వైకాపా శ్రేణులను వేధిస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** తమ ఇష్టానుసారంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ కేసులతో వైకాపా శ్రేణులను వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సబ్‌జైలులో ఉన్న వైకాపా నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, నకరికల్లుకు చెందిన పి.రాజశేఖర్‌రెడ్డి, సుధారాణి తదితరులకు సంబంధించిన కేసుల వివరాలను న్యాయవాదుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. వైకాపా నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి, భవనం రాఘవరెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డిలతో కలిసి విలేకర్లతో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడారు. అధికారం ఎవరికి శాశ్వితం కాదని రాబోయే రోజుల్లో వైకాపా అధికారంలోకి వస్తుందని అప్పుడు కూటమి నాయకులు చూపిన బాటలోనే నడిచే అవకాశం ఉంటుందన్నారు. ఒకరిపై ఒక చోట అక్రమ కేసు పెట్టి అదే ఫిర్యాదులను పదికి పైగా పోలీస్‌స్టేషన్‌లలో పెట్టించి జైళ్లకు తరలించి దారుణమైన వేధింపులకు దిగడం శోచనీయమన్నారు. ఎప్పుడో 16 నెలల క్రితం పెట్టిన పోస్టులను ఇప్పుడు వెలికితీసి ఆ పోస్టులకు సంబంధించి కేసులు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా తిప్పడం అన్యాయమన్నారు. గతంలో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులపై దారుణమైన పోస్టులు సోషల్ మీడియాలో పెట్టారన్నారు. చిరుమామిళ్ళకు చెందిన 70 సంవత్సరాల వయస్సు ఉన్న కోటిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం కూటమి ప్రభుత్వ అరాచకాలకు పరాకాష్టగా మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన పత్తిని తరలించాలి



**దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటి ఆధ్వర్యంలో అడిగొప్పల శ్రీలక్ష్మీ నరసింహ జిమ్మింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తిని నాణ్యత ప్రమాణాలతో తీసుకెళ్లాలని మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. పత్తిని తరలించే విషయంలో వ్యవసాయ సిబ్బందికి సోమవారం పలు సూచనలు చేశారు. తేమశాతం 8 నుంచి 12శాతం ఉండేవిధంగా చూడాలని, పత్తి నిల్వవున్న ప్రతి ఒక్కరైతు సిసిఐ కేంద్రం ద్వారా పత్తిని విక్రయించుకునే విధంగా సూచనలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. పత్తిని లూజుగా, గోను సంచులలో తరలించాలని, రైతులు తమ పేర్లను మీ సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్‌లను వెంట తీసుకొని వెళ్లారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు కొనుగోలు కేంద్రాలలో పత్తి అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## ఇళ్ల స్థలాల కోసం ధర్నా



**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని 25వ వార్డు సచివాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామన్న మాటను టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకోవాలని కోరారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టకోవాలని, నిరుపేదలకు మేలు జరుగుతుందనే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారన్నారు. అనంతరం సచివాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాపూరి సుగుణ, అయ్యప్ప, వలి, మున్నీ, మోతి, కోటేశ్వరమ్మ, జరీనా, గౌశ, లక్ష్మి హాసీనా,బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లి శ్రీదేవి దంపతులను సత్కరించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** తాడేపల్లిలోని మాదిగ కార్పోరేషన్ కార్యాలయం నందు మాదిగ కార్పోరేషన్ చైర్‌పర్సన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ప్రత్యేకత



**కర్లపాలెం, నవంబర్18, ప్రభాతవార్త:** భారతదేశంలో వివిధ రకాల భిన్నత్వం ఉన్నప్పటికీని ఏకత్వాన్ని సాటే గొప్ప దేశం భారతదేశం అని స్థానిక కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసురావు అన్నారు.సోమవారం స్థానిక గ్రంథాలయము దగ్గర భారతదేశాన్ని ప్రతిబింబించే వివిధ వేషధారులు ప్రదర్శన పాఠశాల విద్యార్థుల చేత నిర్వంచారు.ఈ కార్యక్రమం వారోత్సవాల్లో భాగంగా నిర్వహిచారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎన్ని మతాలు,భిన్నమైన సంస్కృతికలు ఉన్నప్పటికీ ఐక్యంగా ఉండే గొప్ప దేశం భారతదేశం అన్నారు.విద్యార్థులు,పుర ప్రజలు స్థానిక గ్రంథాలయం ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు సునీత,చిట్టి రాజు,వెంకటేశ్వర్లు,లైబ్రరన్ టీవి రమణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అభిషేకాలు



**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని నండూరు గ్రామంలోని శివాలయంలో సోమవారం అభిషేకాలు, రుద్రాభిషేకాలు జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. పొన్నూరు పట్టణం నుంచే కాక చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి కూడా అక్కడికి వెళ్ళి అభిషేకాలలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. అర్చకస్వాములు కార్తీక సోమవారానికి సంబంధించిన పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. అత్యంత మహిమగల స్వామిగా పేరు గాంచడంతో, భక్తుల కోరిన కోర్కెలు తేర్చే వేల్పుగా పేరు పొందడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళి స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.

## సమయపాలన పాటించని మద్యం షాపులు

**-మద్యం కిక్‌తో హల్ చల్ చేస్తున్న మందుబాబులు -రైల్వే స్టేషన్‌కు వెళ్ళాలంటే ఇబ్బందేనంటున్న ప్రయాణీకులు**

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** పట్టణంలోని మద్యం షాపులు సమయపాలన పాటించడం లేదని, ఎక్సైజ్‌శాఖాధికారుల నిఘా కొరవడిందని, అందుకే మందుబాబులు ఎక్కడపడితే అక్కడ తాగి హల్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో మద్యం కిక్‌తో ఓ మందుబాబు హల్ చల్ చేశాడు. అతని దెబ్బకు చుట్టుపక్కలవారు హడలిపోయారు. మద్యం షాపులు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11గంటల వరకు మాత్రమే పనిచేయాలని నియమం ఉన్నప్పటికీ పట్టణంలో ఎక్కడా అమలు కావడంలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులు ఎప్పుడు పడితే అప్పుడు తాగి వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు చెప్తున్నారు. ఇకపోతే రాత్రివేళల్లో రైల్వే స్టేషన్‌కు వెళ్ళాలంటే ప్రయాణీకులు హడలి పోతున్నారు. మద్యం బాటిళ్ళు తెచ్చుకొని స్టేషన్ రోడ్డులోని డివైడర్లపై పబ్లిక్‌గా మద్యం సేవిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా కొరవడిందని పలువురు ప్రయాణీకులు చెప్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసు శాఖలు సక్రమంగా విధులు నిర్వహించి ఇలాంటి ఇబ్బందికరమైన సంఘటనలకు చెక్ పెట్టాలని పలువురు పట్టణ పౌరులు కోరుతున్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా డిబెట్ పోటీలు




**బాపట్ల, నవంబర్18, ప్రభాతవార్త:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బాపట్ల శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి శివాజీ గణేస్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయాల వల్ల ఉపయోగాలు ఏమిటి అనే అంశంపై డిబెట్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా ఏ మల్లిఖార్జున,వంశీ,ఎం నరసింహారావు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో వైభవంగా ఉద్భవ్-2కే24

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ జాతీయస్థాయి మేనేజిమెంట్ మీట్ ఉద్భవ్-2కే24 వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమాన్ని కైజెన్(కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవలీ ) స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజిమెంట్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మేనేజిమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్టణం ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుశీల్‌కుమార్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ సుశీల్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతిక అంతరాయాలు ప్రపంచీకరణ, మారుతున్న సామాజిక అంచనాల కారణంగా నిర్వహణ రంగం ఎలా అభివృద్ధి చెందుతుందో చర్చించారు. నేటి డైనమిక్ వ్యాపార వాతావరణంలో నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకోవడంతోపాటు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకోవడం పోల్చుకునే అలవాటును మానేయాలన్నారు. వీలైతే సరికొత్త స్టార్టప్స్‌గానీ, ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. మరో అతిథి మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ వీసి మురళీకృష్ణ రాజ్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రపంచంలో తన వ్యక్తిగత ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వ్యాపార రంగంలో విజయం సాధించడం, అమ్మకాలు,నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణలు ఎంత ప్రభావవంతగా ఉంటాయో వివరించారు. కార్యక్రమంలో డ్రీమ్‌ప్లగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ పూర్వ విద్యార్థి రాఘవేంద్ర పొన్నగంటి మాట్లాడారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ కంఫర్ట్ జోన్‌లు వదిలి కొత్త సవాళ్ళను స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పోటీ వ్యాపార ప్రపంచంలో ముందుకు సాగడానికి నిరంతర అభ్యాసం, అనుకూలత అవసరమన్నారు. అతిథులను ఘనంగా సత్కరించారు. కార క్రమంలో వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి సహృదయ ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం



**కొల్లూరు, నవంబరు 18 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని తోకలవానిపాలెంలో గతవారం రోజులు క్రితం అగ్ని ప్రమాదానికి ఇల్లు పూర్తిగా దగ్ధమైన పులపాటి నాగరాజు కుటుంబానికి సోమవారం సహృదయ ఫౌండేషన్ వారు సహకారంతో రూ.15వేలు విలువ చేసే సరుకులు బియ్యం, వంట పాత్రలు, బట్టలను కొల్లూరు మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ టి.కృష్ణమోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి చెందిన వారు అమెరికాలో స్థిపడి పేదలకు సహాయం చేయాలని ఉద్దేశ్యంతో సహృదయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో పేదలక వెనుకబాటు గురైన పేద వర్గాలకు మరియు విపత్తులు వచ్చినప్పుడు ఆదుకోవడానికి సహృదయ ఫౌండేషన్ వారు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటరత్నం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**గుంటూరు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త :** చట్టసభలో బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బిసీలకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రమంత్రి మండలి తీర్మానం చేయడం పట్ల రాష్ట్రంలోని 139బిసి కుల సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయన్నారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షునిగా నియమితులైన వై.నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 23న కరూ ్నల్లో బిసి రాష్ట్రస్థాయి ప్రతినిధుల శంఖారావం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నూతన రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్,రాష్ట్ర ఇన్‌చార్జ్ వై.నూకాలమ్మ లు మాట్లాడుతూ కేంద్రంలో ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళా ్ళలన్నారు.సమావేశంలో బిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు,కలిశెట్టి లక్ష్మణరావు,భానుప్రకాష్ నమ్మి,బట్టు ప్రవీణ్,వకులా దేవి,బాలాజీ సింగ్,తిరువీధుల శంకరప్రసాద్,గడ ్డం శంకర్ యాదవ్,అంకాల శ్రీనివాసరావు,నిర్మల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో 21మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ





**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** కమ్మసామాజిక వర్గం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సహయకారిగా పనిచేస్తుందని కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం బొప్పూడి ప్రసన్నాంజనేయ కళ్యాణ మండపంలో చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి సేవా సమితి అధ్యక్షులు పోట్రు పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు మాట్లాడుతూ కాకతీయ సేవాసమాఖ్య, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఉన్న కాకతీయ సేవాసమితి పాలకవర్గాలు ప్రతి సంవత్సరం ఆయా నియోజకవర్గాలలో ఉన్న అన్ని సామాజిక పేదవర్గాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారి విద్యోన్నతికి పాటుపడుతుందని వివరించారు. మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి మాట్లాడుతూ కమ్మసామాజిక వర్గం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూడటంతోపాటు వారి పురోభివృద్దికి తోడ్పడుతుందని తెలిపారు. అయితే ఈ సామాజిక వర్గానికి చెందిన నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా పనిచేసి పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. అదేవిధంగా రామోజీరావు కూడా తన పత్రిక ద్వారా, విడిగా అనేక సేవా కార్యక్రమాలను పేదవర్గాల కోసం పనిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 21మంది కమ్మసామాజిక వర్గంతో పాటు వివిధ సామాజిక వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 5వేల వంతున రూ1,05,000అర్ధిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గాన్ని కాకతీయ సేవాసమితి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కాకతీయ సేవాసమితికి భూరి స్థలం దానం చేసిన గుంటు మస్తానయ్య, రాష్ట్ర శాఖ కార్యనిర్వాహక అధ్యక్షులు మురకొండ బోసుబాబు,రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, జనసేన రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ, బిజెపి రాష్ట్ర నాయకురాలు యడ్లపాటి స్వరూపరాణి, చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండా గోపి, ఉపాధ్యక్షులు ఈదర వెంకట్రావు,కోశాధికారి గుంటు హరిబాబు,కార్యదర్శులు గుర్రం నాగపూర్ణచంద్రరావు,తొండెపు వెంకయ్య, కొడాలి నాగేశ్వరరావు, అంబటి సోంబాబు,ముప్పసాని ఆదినారాయణ, గుంటు కోటేశ్వరరావు, గుంటూ జనార్ధనరావు, రావెళ్ల రవికుమార్, పిన్నింటి రవిమోహన్, మహిళా కార్యదర్శి మారెళ్ల ఇందిరలు పాల్గొన్నారు.

## ఈరే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ



**కొల్లూరు, నవంబరు 18 (ప్రభాతవార్త) :** ఇటీవల వరదలు కారణంగా నష్టపోయిన ప్రజలకు కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం మధ్యగూడెం గ్రామాల ప్రజలకు సోమవారం తెనాలి ఈరే మినిస్ట్రీస్ అధినేత బిషఫ్ సుధీర్‌కుమార్ జన్మదినం సందర్భంగా దుస్తులు, నిత్యావసర సరుకులను ఆయను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిషఫ్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెనాలి డివిజన్లో అనేక మంది పేద ప్రజలకు చేయూతనివ్వటం జరిగిందన్నారు. ఇటీవల వర్షాలు, వరదల ముంపుకు గురైన లంక గ్రామాలకు సహాయ సహకారాలు అందించామన్నారు. కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం, తిప్పలకట్ట, రావిలంక, భట్టిప్రోలు మండల పరిధిలోని పెదలంక, మధ్యగూడెం తదితర గ్రామాలకు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. ఇంకా పలు కార్యక్రమం చేయడానికి ఈరే మినిస్ట్రీస్ ముందుంటుందని అన్నారు. తెనాలి డివిజన్లో అనేక గ్రామాల్లో మంచినీటి పంపులను వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరే మినిస్ట్రీస్ బృందం, ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** ఆధార్‌లోని సమస్యలను తప్పొప్పులను సరిదిద్దేందుకు ఆధార్ క్యాంపులను ఈ నెల 19వ తేదీ నుంచి పలు చోట్ల నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహిస్తామన్నారు. 19వ తేదీ ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,ఆదికుమార ఎలిమెంటరీ పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్ కొండముది రోడ్డు, 20న మునిసిపల్ కార్యాలయంలో, 5వ వార్డు జడ్పీపాఠశాల, నిడుబ్రోలు, 21న మునిసిపల్ ఉర్దూ స్కూల్, టీచర్స్ కాలనీ-01,ఎపి హైస్కూల్, 22న పాలిటెక్నిక్ కళాశాలలో,సంజయ్‌నగర్ ఎలిమెంటరీ పాఠశాల, ఎపి పాఠశాలల్లో నిర్వహిస్తాన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు, అవసరార్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

**కొల్లూరు, నవంబరు 18 (ప్రభాతవార్త) :** కొల్లూరు శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొల్లూరు ఎంపీడీవో కె.నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, గ్రంథాలయాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా వచ్చి పుస్తకాలను చదువుకోవాలని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయానికి పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని అని, గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. చిత్రలేఖన ఈ పోటీలను గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, ఉపాధ్యాయులు కె.దేఇడ్, పి.రాంబాబు, జి.రవికుమార్, తదితరులు పర్యవేక్షించారు.

## అనంతవరం గ్రామ గ్రంథాల శాఖలో చిత్రలేఖన పోటీలు

**కొల్లూరు, నవంబరు 18 (ప్రభాతవార్త) :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం శాఖా గ్రంథాలయం నందు సోమవారం చిత్రలేఖనం పోటీలను ఆ శాఖ గ్రంథాలయ శాఖ అధికారిని కనకదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్ జూనియర్స్‌కి నచ్చిన బొమ్మ,



జూనియర్స్ ప్రకృతి దృశ్యం. సీనియర్స్ జలవనరుల సంరక్షణ అనే వాటిపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వి.నిర్మలాదేవి, షీభారాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగేంద్రస్వామి తిరునాళ్ల



**దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త :** ధర్మవరం శ్రీహరిహర బాలనాగేంద్రస్వామి తిరునాళ్ళ సోమవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున సుప్రబాత సేవతో ప్రారంభమైన తిరునాళ్ళ మహోత్సవం విఘ్నేశ్వరపూజ, స్వామివారికి పాలాబిషేకం, నైవైద్య నివేదనలు, సాయంత్రం స్వామివారి రథోత్సవం, గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సినీమ్యూజికల్ నైట్, ప్రముఖ పౌరాణిక కళాకారులచే నిర్వహించిన భక్తచింతామణి నాటక ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ సన్నిధిలో భారీ అన్నదానం నిర్వహించారు. తిరునాళ్ళ మహోత్సవానికి స్థానికులే కాకుండా చుట్టు ప్రక ్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దరి ్శంచుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు ఎస్పీ, గురజాల డిఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు

**ఈపూరు, నవంబర్18, ప్రభాతవార్త:** ఈపూరు ఎక్సైజ్ పరిధిలోని రొంపిచర్ల గ్రామం నందు అక్రమంగా మద్యం విక్రయిస్తున సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు సోమవారం దాడులు



నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా మద్యం విక్రస్తున్న గ్రామానికి చెందిన జి సుబ్బారెడ్డి, పి. కృష్ణారెడ్డిలను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం అమ్మకాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

## -రాష్ట్ర శాసనసభలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్18,ప్రభాతవార్త:** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం పంచాయితీలకు పూర్వవైభవం రాబోతుందని మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పెండింగ్ పెట్టిన నిధులను దశలవారీగావిడుదల చేయడంతోపాటు సర్పంచుల గౌరవం పెంచే విధంగా చర్యలు చేపట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలిపారు. వైసిపి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి పంచాయితీలను నిర్వీర్యం చేశారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో రోడ్లు వేయకపోగా, కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించి గత ఐదేళ్లలో కనీసం బ్లీచింగ్ పౌడరుకు కూడా పంచాయితీల వద్ద డబ్బులు లేకుండా చేశారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం పంచాయితీ గ్రామీణాభివృద్ధికి రూ93 వేలకోట్లు మాత్రమే ఖర్చుచేయగా, 2019-24 మధ్య వైసిపి ప్రభుత్వం రూ58వేల కోట్లు మాత్రమే కేటాయించి నిర్లక్ష్యం చేసిందని అన్నారు. తాజా బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ16,739 కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రత్తిపాటి శాసనసభలో వివరించారు. చిలకలూరిపేట నుంచి గెలిచి ఆరోగ్యశాఖ మంత్రి అయిన విడదల రజిని కనీసం తన స్వంత నియోజకవర్గంలోని 100 పడకల ఆసుపత్రికి కాంపౌండ్‌వాల్ కూడా కట్టించలేక పోయిందని, ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేకపోయారని ప్రత్తిపాటి విమర్శించారు. దీనితోపాటు చిలకలూరిపేటలో గిరిజనబాలుర హాస్టల్ అధ్వానంగా మారిందని, హాస్టల్ బాగుచేసేందుకు నిధులు కేటాయించాలని ప్రత్తిపాటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నకరికల్లులో గ్రంథాలయ వారోత్సవాలు

**నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. సోమవారం స్థానిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు హైస్కూల్ ఆవరణలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. తెలుగు పండిట్ కె.శివకుమారి, హెచ్ఎం టి.నగేష్, గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో తనిఖీలు

**నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఎరువుల దుకాణాలలో సోమవారం తనిఖీలను నిర్వహించారు. మండలంలోని మనగ్రోమోర్ సెంటర్‌లో వ్యవసాయ అధికారి కె.దేవదాస్ తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్ట్రర్స్, బిల్ బుక్స్‌ను పరిశీలించారు. ఎరువుల నిల్వల నుండి నమూనాలను సేకరించారు. నమూనాలను నాణ్యత పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మనగ్రోమోర్ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో కొనసాగుతున్న వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** స్థానిక పల్నాడురోడ్డులో గల శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాలలో భాగంగా సోమవారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ తెలియజేశారు. కవి ఈవూరి వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలుగు గొప్ప సాహిత్య, వ్యాకరణ సాంప్రదాయాలు ఉన్నాయన్నారు. తెలుగుభాషలో పద్యరూపంలో వ్రాసిన కథలు, వివిధ రకాల సాహిత్యాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు మరింత అర్థమయ్యేలా చేసేందుకు ద్విపదాలు శతకంలో వ్రాయబడ్డాయన్నారు. పోటీలను రత్నాకరం రాము, కె.వెంకటేశ్వరరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

# నేడు ఉచిత దంత వైద్య శిబిరం

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉచిత దంతవైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి తెలిపారు. అగ్నిమాపకశాఖ వద్ద ఉన్న శ్రీ బాలాజి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఎస్ఎస్ డెంటల్‌క్లినిక్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో పిల్లలకు ఉచితంగా దంతపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# గ్రంథాలయంలో జాతీయ వారోత్సవాలు

**రాజుపాలెం, నవంబర్ 18 ప్రభాతవార్త :** రాజుపాలెం శాఖ గ్రంథాలయంలో సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. పాఠశాల విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీలలో నవోదయ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించాయి. వకృత్వ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలకు చెందిన భరత్, జాన్ స్టీఫెన్, రాజశేఖర్‌లు బహుమతులు పొందారు. క్విజ్ మాస్టర్‌గా కె.మహేశ్వరరావు వ్యవహరించారు. గ్రంథాలయ అధికారి ఎస్.ఎస్.ప్రసాద్, ఉపాధ్యాయులు ఎన్.బాబు, వై.రాఘవకృష్ణ, డి.ప్రసాద్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**రాజుపాలెం, నవంబర్ 18 ప్రభాతవార్త :** బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సును మండలంలోని గణపవరం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు దళిత బహుజన రిసోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా కోఆర్డినేటర్ గద్దపర్తి కోటిరత్నం అధ్యక్షత వహించారు. అనంతరం కోటిరత్నం మాట్లాడుతూ బాల బాలికలు అందరూ 18 సంవత్సరాల వరకు చదువుకోవాలన్నారు. హెచ్ఎం సుగుణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పిఈటి రమణ మాట్లాడుతూ గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

## -ఏపి రైతు సంఘం డిమాండ్

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో రైతు సంఘం నాయకులు శివసాంబిరెడ్డి సబ్ కలెక్టర్ సంజనా సింహా విజ్ఞాపన పత్రం అందజేశారు.



అనంతరం శివసాంబిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పంట దిగుబడి తగ్గిందని, పంటకు మద్దతు ధర తగ్గడంతో రైతులు, కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాల్ ధాన్యం ధర రూ.2,320లు, 75కిలోల బస్తా రూ.1740లు, కొనుగోలు చేయకపోవడం వల్ల రైతాంగానికి నష్టం చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎఫ్‌సిఐ, సివిల్ సప్లై, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

# రైలు పట్టాలపై గుర్తు తెలియని యువకుని శవం

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** స్థానిక రైల్వే స్టేషన్‌లోని 5వ నెంబరు ప్లాట్ ఫాం, రైలు పట్టాలపై సోమవారం గుర్తు తెలియని యువకుని మృతదేహం కలకలం రేపింది. సోమవారం మధ్యాహ్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌కు వస్తున్న క్రమంలో ఒక్క సారిగా యువకుడు పట్టాలపై తలపెట్టి ప్రాణాలు తీసుకున్న ఉదంతం చూపరులను కలిచివేసింది. యువకుడు ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని, అనుమానిస్తున్నట్లు జిఆర్‌పి ఎస్సై వెంకటరావు మీడియాకు చెప్పారు.



జిఆర్‌పి ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ మృతుని వివరాలు తెలియాల్సివుందని, మృతునికి సుమారు 30 సంవత్సరాలు ఉండవచ్చని మానసికంగా ఆత్మ హత్యకు పాల్పడేందుకు సిద్ధమైనట్టు ప్రాథమిక దర్యాప్తు ద్వారా గమనించడం జరిగిందని, కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

# ప్రజా సమస్యల పట్ల అధికారులు సానుకూల పరిష్కారం చూపాలి : పల్నాడు కలెక్టర్

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పట్ల అధికారులు సానుకూల పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. సోమవారం ప్రజా



సమస్యల పరిష్కారవేదిక రీ ఓపెన్ అర్జీదారులను ఫోన్ ద్వారా పలకరించారు. అర్జీలకు గతంలో ఇచ్చిన సమాధానం పట్ల సంతృప్తిగా ఉన్నారా అని నేరుగా దరఖాస్తుదారులతో కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడారు. జిల్లాలో మొత్తం 35 రీ ఓపెన్ అర్జీలను స్వయంగా ఆయనే పరిశీలించారు. ఉన్నతాధికారులు ప్రత్యేకంగా శ్రద్ధను తీసుకోవాలన్నారు. రీఓపెన్ అర్జీలపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు హెచ్చరించారు.

**ఫిర్యాదు పరిష్కార వేదికకు 48 అర్జీలు...**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికకు మొత్తం 48 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి అర్జీదారులు రావడం జరుగుతుందన్నారు. సమస్యలను సావధానంగా విని ప్రజలకు తగిన పరిష్కారాన్ని చూపాలని, అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో జేసి సూరజ్ ధనుంజయ్ గనోరే, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బంగరు గొలుసుల దొంగతనాలతో ప్రజలు భయబ్రాంతులవుతున్నారు

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** బంగారం ధర విఫణి వీధిలో విపరీతంగా పెరిగిన క్రమంలో అడ్డదారిలో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు, విభిన్నమైన పద్ధతుల్లో తరచూ చోటు చేసుకుంటున్న బంగారు ఆభరణాల దొంగతనాలతో, పట్టణ ప్రజలు భయబ్రాంతులవుతున్నారు. ఒంటరిగా ఉండే వృద్ధుల మెడలోని బంగారు గొలుసులను తెంపుకు వెళ్ళే క్రమంలో, చోర శిఖామణులు అనుసరిస్తున్న విధానం అత్యంత అమానుషంగా ఉంటుంది. ఇటీవల నాజరుపేట హిందీ ప్రేమ మండలి సమీపంలో వృద్ధురాలి దగ్గరకు ఓ కిలాడి మహిళ వెళ్ళి ఇల్లు అద్దెకిస్తారా అని అడిగి, ఆ వృద్ధురాలిని మాటల్లో పెట్టి మెడలోని గొలుసు తెచ్చుకుని ఆ వృద్ధురాలిని వెనక్కి తోసేసి వెళ్ళిపోయిన ఘనట మరువక ముందే తాజాగా సోమవారం త్రీటౌన్ లిమిట్స్‌లోని మారీసుపేట, రావి వారి వీధి, రెండవ లైన్‌లో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఓ వ్యక్తి పేరు చెప్పి అతను ఉండేది ఎక్కడ అంటూ మాటల్లో పెట్టి ఆ మహిళ మెడలోని 30గ్రాముల బంగారు గొలుసు తెంచుకుని వృద్ధురాలిని తోసేసి వెళ్ళిపోయారు. సిసి పుటేజ్‌లో లభించిన సమాచారం మేరకు రావి వారి వీధిలోని విజయలక్ష్మీ అనే మహిళ ఇంట్లో సరస్వతి అనే వృద్ధురాలు అద్దెకు ఉంటుంది. సోమవారం మధ్యాహ్నం శివాలయానికి వెళ్ళి తిరిగి వస్తున్న సరస్వతిని ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనాంపై వెంబడించి సరస్తఇ ఇంట్లోకి వెళ్ళే సమయంలో తేజ అనే వ్యక్తి ఉండేది ఎక్కడ అంటూ సరస్వతిని అడ్రస్ అడిగిన ఆ యువకులు సరస్వతి మెడలోని 30గ్రాముల బంగారు గొలుసును తెచ్చుకుని, ఆమెను తోసేసి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. పెనుగులాటను గమనించిన ఇంటి యజమాని విజయలక్ష్మీ బయటికి వచ్చే సరికే బంగారు గొలుసు తెచ్చుకున్న యువకులు పరారైనట్లు విజయలక్ష్మీ మీడియాకు తెలిపారు. వృద్ధుల మెడలోని బంగారు ఆభరణాలను టార్గెట్ చేస్తూ అడ్డదారిలో విభిన్న పద్ధతుల్లో చోరీలు జరుగుతున్న తీరు, పట్టణ ప్రజలను భయబ్రాంతులను చేస్తుంది. విషయం తెలుసుకున్న త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# డివిజన్ గ్రీవెన్స్‌కు 9 అర్జీలు :సబ్ కలెక్టర్ సంజనాసింహ

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అర్జీదారుల నుంచి తీసుకున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిం



చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ పేర్కొన్నారు. స్థానిక డివిజన్ రెవెన్యూ కార్యాలయంలో సోమవారం సబ్ కలెక్టర సంజనా సింహ అధ్యక్షతన జరిగిన గ్రీవెన్స్‌కు 9మంది తమ సమస్యలను అర్జీల రూపంలో సబ్ కలెక్టర్‌కు అందజేశారు. సబ్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ వచ్చిన అర్జీలలో ఐదు అర్జీలు రెవెన్యూ విభాగానికి సంబంధించినవని, మిగిలిన 4అర్జీలు వ్యక్తిగత అంశాలకు చెందినవని తెలిపారు. సమస్యల పరిష్కార దిశగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ కలెక్టర్ సంజనసింహ వెల్లడించారు.

**మండల గ్రీవెన్స్‌కు నాలుగు అర్జీలు :-** మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు నాలుగు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మీడియాకు తెలిపారు. సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం కానపుడు, అర్జీదారులు ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని, సమస్యలు పరిష్కరించే దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# చిరు వ్యాపారుల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత : చైర్‌పర్సన్ టి.రాధిక

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** చిరు వ్యాపారుల భాగస్వామ్యంతోనే వ్యాపార కూడలిలో పరిసరాల పరిశుభ్రతకు తగు ప్రాధాన్యత చేకూరుతుందని ఆ దిశగా వ్యాపారులు పారిశుద్ధ్య విభాగానికి సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా గల మహాత్మగాంధీ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న అధ్యక్షతన చిరు వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొని మాట్లాడుతూ వ్యాపార కూడళ్ళలో చిరు వ్యాపారులు పారిశుద్ధ్య సమస్యకు కారణం కారాదని, వ్యాపారులు నిర్వహించుకునే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌లోకి త్వరలో పురపాలక సంఘ కార్యాలయాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పురపాలక సంఘ కార్యాలయ భవనం స్థానంలో నూతన భవనం నిర్మించే ప్రతిపాదన ఉన్నందున పురపాలక సంఘ కార్యాలయాన్ని మహాత్మగాంధీ కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌లోకి తీసుకు వస్తున్నందున మార్కెట్ వ్యాపారులు పారిశుద్ధ్య సమస్యలకు కారణం కారాదని కోరారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు తమ సమస్యలను కమీషనర్ శేషన్నకు వివరించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ తహశీల్దారుకు అర్జీ అందజేత

**తెనాలి, నవంబరు 18 (ప్రభాతవార్త) :** గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులను కలుగజేస్తూ అంటూ వ్యాధులు వచ్చే విధంగా నివాస కుటుంబాల మధ్య కొలకలూరు గ్రామానికి చెందిన కోడూరు వెంకయ్య గొర్రెలు, మేకలను మేపుతూ ప్రజలను ఖచ్చితంగా గురి చేస్తున్నాడు అంటూ కొలకలూరు గ్రామానికి చెందిన నేషనల్ అవార్డు గ్రహీత నూతక్కి ప్రజ్ఞాచారి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్‌కు కోడూరు వెంకయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ అర్జీని అందజేశారు. గ్రామ పంచాయితీ అధికారులకు పలుమార్లు ప్రజల నివశించే నివాసాల మధ్య మేకలను పెంచటం వలన ప్రజలకు వాటి వలన అనేక అంటు వ్యాధులు వస్తున్నాయంటూ వాటిని మరొక ప్రాంతంలో ప్రజల నివశించే ప్రాంతంలో కాకుండా మేకలను ఉంచే విధంగా పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీలను అందజేయడం జరిగిందని నూతక్కి ప్రజ్ఞాచారి తహశీల్దార్ గోపాలకృష్ణకు తెలియజేశారు. ఫిర్యాదు చేసిన వారిపై కోడూరు వెంకయ్య అసభ్య పదజాలం మనవాడుతూ ఫిర్యాదు దారులపై దాడులు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ విషయంపై తహశీల్దార్ గోపాలకృష్ణ పై విషయాల పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు.



# ప్రస్తుత యుద్ధ పరిస్థితులు 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా

**తాడేపల్లి,నవంబర్ 18,ప్రభాతవార్త :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వరోజు తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో జూనియర్స్ విభాగంలో పద్యాల పోటీలు,సీనియర్ విభాగంలో "ప్రస్తుత యుద్ధ పరిస్థితులు 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా" అనే విషయం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో దాదాపు 52మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కె.సాయి వైష్ణవి,టి.ధనలక్ష్మీ ,టి.యామిని,టీ స్వర్ణలత టీచర్స్ పాల్గొన్నారు.



# కుటిల,రాజకీయ,సామాజిక వ్యూహాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 18,ప్రభాతవార్త :** మీడియ వికృతపోస్టులు,నేతల విద్వేష ప్రసంగాలతో దేశంలో రాజకీయాలు వివాదాస్పదంగా మారుతున్నాయని వ్యక్తిగత సభ్యత,కులమత తత్వాలను రెచ్చగొట్టడం,కుటుంబాలను,మహిళలను కించపర్చటం నిత్యకృత్యంగామారు తున్నాయని అవగాహన సంస్థ ఆందోళన ప్రకటిస్తుంది.ప్రజాస్వామ్య లౌకిక విలువలే కొలబద్దలుగా రెచ్చగొట్టే శక్తుల పట్ల కుటీల సామాజిక వ్యూహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మీడియా,సోషల్ మీడియాల అర్థమే మారిపోతుందనే విషయాన్ని గుర్తెరిగి ప్రవర్తించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# సామాజిక సేవలో రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ శ్రేణి

**బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త:** సామాజిక సేవలో రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ శ్రేణిలో ఉంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.దేవకి వెంకట సుబ్రహ్మణ్యం ఉషారాణి సహకారంతో రెడ్ క్రాస్ సంస్థ కలెక్టరేట్ ఎదుట మంచినీటి బోరింగ్‌ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులకు రెడ్ క్రాస్ సంస్థ ప్రతి సోమవారం ఉచితంగా భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని అన్నారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తాగు నీటి సమస్య లేకుండా బోరింగ్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు.ఇక్కడికి వచ్చే అర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా షెడ్ ఏర్పాటు చేస్తామన్నారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రెడ్ క్రాస్ సంస్థ బోర్ ఏర్పాటుతో ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ,బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా,రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి బిఎస్ నారాయణ భట్టు కమిటీ సభ్యులు డి రామసుబ్బారావు,దేవి రమణబాబు,జె సత్యనారాయణ రాజు,బి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌కేబీఆర్ కళాశాలలో నేడు జాబ్ మేళా

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో 19వ తేదీన జాబ్ మేళా జరుగుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాప్‌లు సంయుక్తంగా ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నాయన్నారు. ఈ మేళాకు మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో నాలుగు కంపెనీలు పాల్గొంటున్నాయి. విద్యార్హత, అనుభవాన్ని బట్టి జీతం రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఉద్యోగమేళాకు ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ ఉన్నవారు 18-35 సంవత్సరాల వయసుగల నిరుద్యోగ యువతీ యువకులు బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ల జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చని తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు ఆర్.కిరణ్‌నాయక్ 7842747682, పి.శ్రీకాంత్ 9492158153 నంబర్లలో సంప్రదించాలన్నారు.



# విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకోవాలి: హెచ్ఎం షకీనా

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకోవాలని జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం షకీనా అన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్‌ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో, కళాశాలలో 'భారతజాతికి నా హితవు అనే పుస్తకం ఆధారంగా విద్యార్థినీ విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ఎం షకీనా మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేలా పరీక్షలు నిర్వహించడం చాలా ఆనందకరమన్నారు. స్వామి వివేకానంద కలలు కన్న నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందేలా స్వామి వివేకానందని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# పూడికతీత పనులను పరిశీలించిన మునిసిపల్ ఛైర్మన్

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** పట్టణంలోని 9, 10 వార్డులలో కాలువ పూడికతీత పనులను మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు సోమవారం పరిశీలించారు. అనంతరం 28, 29, 30 వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి మున్సిపల్ కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పారిశుద్ధ్య పనులు చేసే సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ త్వరితగతిన పనులు చేసేలా చూస్తున్నామన్నారు. మాచర్ల పట్టణ అభివృద్ధే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా వార్డుల కౌన్సిలర్లు, కార్యకర్తలు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు: సీఐ ప్రభాకర్

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే (డ్రంక్ అండ్ డ్రైవ్) కఠిన చర్యలు తప్పవని మాచర్ల పట్టణ సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం ప్రమాదకరమన్నారు. మైనర్లకు బైకులు ఇవ్వొద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతమైన రక్తదాన శిబిరం

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో



సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, మరియదాసు తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పల్నాడు జిల్లా మొదటి కలెక్టర్ ఎల్.శివశంకర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం నిర్వహించడం సంతోషంగా ఉందని డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లాకు కలెక్టర్‌గా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. అన్నివర్గాల ప్రజలకు దగ్గరగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ సిఈవోగా సేవలందిస్తూ తన మంచితనం కొనసాగిస్తున్నారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు స్థలాన్ని కేటాయింపు చేసిన ఐఏఎస్ శివశంకర్‌ను ఎప్పటికి మర్చిపోమని ఈ సందర్భంగా డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను స్థానిక బరంపేటలోని కాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని రోటరీ ప్రతినిధులు సుమిత్ర కుమార్, కపలవాయి రాజేంద్రప్రసాద్, ఎస్.శివ కుమార్‌లు, ఎస్.కె.జిలానీమాలిక్ పర్యవేక్షించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.చెంచిరెడ్డి తమ సిబ్బందితో కంటి పరీక్షలను విద్యార్థులకు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి సైతం పరీక్షలు జరిగాయి. మొత్తం 400 మందికి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ చెంచిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకట్లో సెల్‌ఫోన్ చూడవద్దన్నారు. మంచి పౌష్టికాహారం చిన్నారులు తీసుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా మ్యాక్సివిజన్ వైద్యులు అందజేశారు.



# మండలస్థాయి అవగాహన కార్యక్రమం

**నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఐటిసి బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సెర్ఫ్ సంస్థ సోమవారం నకరికల్లు మండల కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిడిఓ కాశయ్య, ఈవోపిఆర్‌డి కె.వి.శివప్రసాద్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య భీమా, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించామన్నారు. ట్రైనర్ బొల్లయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్రయోజన, ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకాల గురించి ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని క్రాప్ మిత్రలు, సెర్ఫ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు



**ఇంఫాల్, నవంబరు 18:** మణిపూర్‌లోని జిరిబాం జిల్లాలో నెలకొన్న తీవ్రస్థాయి ఉద్రిక్తతలను చల్లార్చేందుకు కేంద్రం 50 కంపెనీల కేంద్ర సాయుధదళాలను పంపించింది. ప్రస్తుతం ఈశాన్యరాష్ట్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా మారడంతో ఇప్పటికే ఆరుపోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని మళ్లీ అమలుచేసింది. హింసాత్మక ప్రాంతాల్లో మంత్రిత్వశాఖ పంపించిన టీమ్ పరనయటిస్తుందని, పరిస్థితిని క్రోడీకరించి సమగ్ర నివేదిక ఇస్తుందని హోంశాఖ వెల్లడించింది. ముందురోజే కేంద్రహోంమంత్రి అమిత్‌షా తన ఎన్నికలప్రచారపర్యటనను రద్దుచేసుకుని రాజధానిలో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. అదేవిధంగా మరో ఈశాన్యరాష్ట్రంలోని ప్రముఖ పార్టీ మేఘాలయ ముఖ్యమంత్రి నేతృత్వంలో నడుస్తున్న ఎన్పీపీ మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. హిం దూతెగకు చెందిన మైయిటీ జాతికి, క్రైస్తవులుగా ఉన్న కుకీ జాతిమధ్య నడుస్తున్న ఈవైరం గత ఏడాదినుంచే కొనసాగుతోంది. జాతుల ఆధారంగా వారినిసైతం ఎస్టీలుగా పరిగణించేందుకు నిర్ణయించడంతోనే ఈ వివాదం లేచింది. తాజాగా వెల్లువెత్తిన హింస బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులే లక్ష్యంగా సాగింది. నలుగురు ఎమ్మెల్యేలు, ఆరోగ్యమంత్రి సపంరంజన్ ఇంటిపైనా మిలిటెంట్లు దాడులకు దిగారు. గతవారంలోనే ఆరుగురిని కిడ్నాప్‌చేసిన మిలిటెంట్లు చివరికి వారిని హతమార్చడంతో హింస మనరింతగా పెరిగింది. ఆరుగురులో ముగ్గురు మహిళలు, మరోముగ్గురుచిన్నారులు కూడా ఉన్నారు. వీరిని కుకీ మిలిటెంట్లే కిడ్నాప్‌చేసారని, జిరిబామ్ జిల్లానుంచి వీరిని తీసుకెళ్లినవారిని ఐదురోజుల తర్వాత పొరుగనే ఉన్న అస్సాంలో హత్యచేసి పడేసినట్లు మణిపూర్‌ప్రభుత్వం ప్రకటించింది. దీనితోమణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వం, నిరసనకారులమధ్య భీకర పోరు సాగుతోంది. ఆదివారం ఒక 21 ఏళ్ల ఒక నిరసనకారుడు కాల్పుల్లో చనిపోయాడు. అయితే ఎవరు ఆతడిపై కాల్పులుజరిపారన్నది తెలియరాలేదు. పోలీస్ కమాండోలు అల్లరిమూకలను చెదరగొట్టేందుకు గాలిలోకి కాల్పులు జరిపారు. ఇదే అదనుగా కొందరు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారని, ఆ కాల్పుల్లోనే 21 ఏళ్ల అతౌంబా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో నిరసనకారుల గ్రూప్ సిఆర్‌పిఎఫ్‌తో తలపడింది. పదిమంది కుకీ మలిటెంట్లు ఈ కాల్పుల్లో చనిపోయారు. ఈమిలిటెంట్లు శవాలు భద్రపరిచిన ఆసుపత్రిచుట్టూ కుకీ తెగ ప్రజలు చుట్టుముట్టి నిరసన తెలిపారు. రవాణాను స్తంభింపచేసారు. చనిపోయిన పదిమంది కూడా గ్రామ వలంటీర్లని వారిని చంపేసారని చెపుతున్నారు. ఇక రాజకీయాలపరంగాచూస్తే మేఘాలయ నేషనల్ పీపుల్స్ పార్టీ బిజెపికి మద్దతు ఉపసంహరించింది. ఈ సంక్షోభం నివారించడంలో పూర్తిగా విఫలం అయిందని అందువల్లనే తాము మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్పీపికి 60 మంది సభ్యులున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపికి 32 మంది ఎన్నిక కావడంతో మద్దతు పెరిగింది.



# ఫాల్కన్-9 రాకెట్ ద్వారా జిశాట్-20ప్రయోగం

## స్పేస్ ఎక్స్‌తో ఇస్రో తొలి వాణిజ్య ఒప్పందం

### ఇక మారుమూల పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 18 ప్రభాత వార్త:** దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద ఉపగ్రహాన్ని రూపొందించింది. 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్-20 ఉపగ్రహం మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి అంతా సిద్ధం చేశారు. స్పేస్ ఎక్స్‌తో ఇస్రోకి వాణిజ్య ప్రయోగమిది. మన బాహుబలి రాకెట్ మార్క్3 నాలుగువేల కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోని భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగి ఉంది. అయితే ఇస్రో తాజాగా రూపొందించిన కమ్యూనికేషన్ శాటిలైట్ జిశాట్-20.. 4,700 కిలోల బరువు ఉండటంతో ఇతర దేశం ప్రైవేటు రాకెట్ ద్వారా ప్రయోగించాల్సి వచ్చింది. ఎలాన్ మస్క్ ప్రైవేటు రాకెట్లు ఇటీవల ప్రపంచంలో ఎన్నో సరికొత్త అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రంగా నిలిచాయి. ఇప్పుడు ఆ సంస్థ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మన ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను ఇతర రాకెట్ ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగించినప్పటికీ స్పేస్ ఎక్స్‌తో ఇది తొలి ప్రయోగంకావడం విశేషం. అంతా సక్రమంగా జరిగితే మంగళవారం ఉదయానికల్లా మన ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యకు చేరి తీపి కబురు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

ఈ ఉపగ్రహంలోని శక్తివంతమైన ఉపకరణాలువిమానాలలో ఇంటర్నెట్ సేవలకు కూడా ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన ఆప్ మాజీ మంత్రి




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆప్ ఎమ్మెల్యే, ఢిల్లీ సర్కారులో రవాణా మంత్రిగా పనిచేసిన కైలాస గెహ్లోత్ పార్టీకి రాజీనామాచేసిన మరుసటిరోజే బిజెపిలో చేరిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని సీనియర్ అయిన నాయకుడు దారిమార్చుకుని కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్‌ఖట్టర్, హర్ష్ మల్హోత్రాల సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. సోమవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమం రెండుపార్టీల్లోను ప్రకంపనలు రేపింది. పార్టీలోచేరిన తర్వాత కైలాష్ మాట్లాడుతూ తనకు ఈ మార్పు అంత సులువైనది కాదని, అన్నాహజారే ఉద్యమం సమయం నుంచి కూడా తాను ఆమ్ ఆద్మీపార్టీతో ఉన్నానని, ఢిల్లీ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగాను మంత్రిగా కూడా విరామం లేకుండా పనిచేసానని గెహ్లోత్ అన్నారు. కొందరు చెపుతున్నట్లు ఇదేమీ రాత్రికిరాత్రి తీసుకున్న నిర్ణయం కాదని, ఒత్తిడితో తీసు కోలేదని, అలాంటి నిర్ణయాలకు తాను దూరం అని అన్నారు. అలాగే దర్యాప్తు సంస్థలనుంచి కూడా తనకు ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. 2015నుంచి తాను ఆప్‌లో సభ్యుడినని, ఎమ్మెల్యే ఆ తర్వాత మంత్రిని అయ్యానన్నారు.

ఒత్తిడికి లొంగి తానేమీ ఎప్పుడూ ఏపనికూడా చేయలేదన్నారు. పార్టీ విలువల్లో ఆప్ రాజీ పడిపోయిందని కేజ్రీవాల్‌కు ప్రధాని కావాలన్న అభిలాష పెరిగిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేయడంలేదన్నారు. సిబిఐ, ఇడి వంటి దర్యాప్తు ఏజెన్సీలకు భయ పడి తాను పార్టీ మారినట్లుచేసిన ఆరోపణల్లో కూడా ఎంత మాత్రం వాస్తవంలేదన్నారు. అనేక అంశాలకు సంబంధించి ఆప్ తన ప్రతిష్టను కోల్పోతున్న దన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం ఈ రాజీనామాపై ఇప్పటివరకూ మౌనం గానే ఉన్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపట్ల ఆయన స్పందించలేదు. సీనియర్ నాయకుడు దుర్గేష్ పాఠక్‌కు మైక్ ఇచ్చేసారు.

పాథక్ మాట్లాడుతూ కొన్ని నేలలపాటు గెహ్లోత్‌పై దాడిచేసి ప్రశ్నలు వర్షం కురిపించారని, ఈ ఒత్తిడికి తట్టుకోలేకనే పార్టీ మారాడని స్పష్టంచేసారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడునెలల గడువు మాత్రమే ఉన్న తరుణంలో గెహ్లోత్ రాజీనామా ఇపుడు ఆప్ రాజకీయాల్లో చర్చకు తావిచ్చింది. అదేవిధంగా బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే మీనా కూడా రాజీ నామాచేసి ఆప్‌లో చేరడం కొంత ఊరటనిచ్చే అంశం.

# సీనియర్ల ర్యాగింగ్‌కు వైద్యవిద్యార్థి మృతి

## గుజరాత్‌లో దారుణఘటన

**న్యూఢిల్లీ, నవంబరు 18:** గుజరాత్‌కేంద్రంగా కొన సాగుతున్నవైద్యకళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థి రాగింగ్‌కు గురయి స్పృహతప్పి చికిత్స పొందుతూ చనిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అనిల్‌మెథానియా అనే విద్యార్థి ధర్పూర్‌పటాన్‌లోని వైద్యకళాశాలలో చేరాడు. జిఎంఇఆర్ఎస్ మెడికల్‌కళాశాలలో చేరినట్లు ఆతడి తల్లితండ్రులు తెలిపారు. మూడో సంవత్సరం విద్యార్థులు, హాస్టల్‌లో మూడు గంటల పాటు నిల్చుండబెట్టి వేధింపులకు గురిచేసినట్లు తేలింది. పరిచయం, లేదా ఇంట్రోపేరిట ఇటీవలికాలంలో రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో సీనియర్లు ర్యాగింగ్ తీవ్ర అయిందని ఫ్రెషర్లను పదేపదే వేధిస్తున్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు గంటలపాటు అలాగే నిలుచోవడంతో 18ఏళ్ల అనిల్ స్పృహ తప్పి పడిపోయాడు. ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు వాంగ్మూలమిస్తూ తనను మూడు గంటలపాటు నిల్చోబెట్టారని చెప్పాడు. వెనువెంటనే ఆసుపత్రిలోనే చనిపోయినట్లు తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం పంపించామని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అనిల్ సోదరుడు ధర్మేంద్ర మాట్లాడుతూ కుటుంబం గుజరాత్‌లోని సురేంద్రనగర్‌జిల్లాలో ఉంటున్నదని, పటాన్‌కు 150 కిలోమీటర్లదూరం అని కాలేజినుంచి ఫోన్‌కాల్ వచ్చినవెంటనే తాము అక్కడకు వెళ్లామని, మూడో సంవత్సరం సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లనే ఇలా జరిగిందని వాపోయాడు. విద్యార్థి స్పృహతప్పినట్లు తెలియగానే తాము ఆతడిని ఆసుపత్రిలో చేర్చామని పరిస్థితి విషమించి చనిపోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చామని కఠిన చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. సీనియర్ పోలీస్ అధికారి కెకె పాండ్య మాట్లాడుతూ విద్యార్థి తండ్రి ఒక ఫిర్యాదుచేసారని ప్రమాదవశాత్తూ మృతికింద కేసు నమోదు చేసామన్నారు. పోస్టుమార్టం నివేదికరాగానే విచారణ వేగవంతంచేసి నివేదిక ఇస్తామన్నారు. పూర్తి వివరాలు అందగానే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. అలాగే కళాశాలనుంచి కూడా సమగ్ర సమాచారం రాబడుతున్నట్లు తెలిపారు. కాగా ర్యాగింగ్‌కు సంబంధించి 15 మంది విద్యార్థుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఓపక్క యుజిసి, ఉన్నతవిద్యాశాఖలు కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిషేధించినప్పటికీ అన్ని రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో కొనసాగుతూనే ఉండటం గమనార్హం.



# పెళ్లికొడుకు కోసం 3 గంటలు నిలిచిన ఎక్స్‌ప్రెస్ ట్రైన్




**గువాహతి, నవంబరు 18:** పెళ్లికొడుకు కోసం బస్సులు ఆపిన సంఘటనలు కోకొల్లలుగా చూసాం.కానీ ఒక రైలును గంటలకొద్దీ నిలిపి ఉంచడం బహుశా దేశ చరిత్రలోనే ఇదే మొదటిసారి అని చెప్పాలి. పశ్చిమబెంగాల్‌లో ఈ అరుదైన సంఘటన జరిగింది. ముంబయికి చెందిన చంద్రశేఖర్ వాఘ్ అనే యువకుడి వివాహం అస్సాంలోని గువాహతి అమ్మాయితో నిశ్చయించారు. చంద్రశేఖర్ ఈనెల 14న 34 మంది కుటుంబసభ్యులతో కలిసిముంబలో బయలుదేరి 15న హౌరా చేరుకుని అక్కడినుంచి గువాహతి వెళ్లేందుకు రైలు టికెట్లు బుక్ చేసుకున్నారు. అక్కడివరకూ బాగానే ఉన్నా ఆ తర్వాతనే అసలు సమస్య మొదలైంది. వారు ఎక్కిన గీతాంజలి ఎక్స్‌ప్రెస్ మూడున్నర గంటలు ఆలశ్యం అయింది. ఇంత లేటుగా వెళితే హౌరాలో వారు ఎక్కాల్సిన సరైఘాట్ ఎక్స్‌ప్రెస్ అందుకోలేమని అదే జరిగితే సమయానికి గువాహతి చేరుకోలేమని భావించినచంద్రశేఖర్ వెంటనే అత్యవసర సాయం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేశాఖను ట్యాగ్‌చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు. చంద్రశేఖర్‌కు కలిగిన అసౌకర్యానికి స్పందించిన రైల్వేశాఖ గీతాంజలి ఎక్స్‌ప్రెస్ వచ్చేవరకూ హౌరాలో సరైఘాట్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి ఉంచాలని రైల్వేఅధికారులను ఆదేశించింది.చంద్రశేఖర్ బృందం హౌరా చేరుకున్నాక సరైఘాట్‌ఎక్స్‌ప్రెస్ కదిలింది. తన పెళ్లికి సమయానికిచేరుకునేలా సహకరించినందుకు రైల్వేశాఖకు, అధికారులకు చంద్రశేఖర్ థ్యాంక్స్ చెప్పాడు. అయితే 30 మందికోసం వందలమిదిని వేచిచూసేలా చేసిన రైల్వేపై ప్రయాణీకులు నెటిజన్లు మండిపడుతున్నారు. ఒకరైలు ఆలస్యమైందని ఇంకో రైలును ఎక్కువ గంటలు ఆలస్యంగా నడపడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గీతాంజలి ఎక్స్‌ప్రెస్ విషయంలో సమయపాలన పాటించడంలో విఫలం అయి ఈ రకంగా క్రెడిట్ తీసుకుంటున్నారంటూ నెటిజన్లు మండిపడ్డారు.

# రాజభవనంలో దొంగలు పడ్డారు!



## ప్రిన్స్‌చార్లెస్ దంపతుల విండ్సర్ ప్యాలెస్ నుంచి ట్రక్కు, బైక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

**లండన్, నవంబరు 18:** బ్రిటన్‌రాజు కింగ్ ఛార్లెస్ నివాసంలో దొంగలు పడ్డారు. ఒక ట్రక్కు, మరో క్వాడ్‌బైకు (నాలుగు చక్రాల బైకు)ను ఎత్తుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్యాలెస్‌లో చోరీజరగడం కలకలం రేపింది. భద్రతా వైఫల్యంపై అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అక్టోబరులో జరిగిన ఈ చోరీకి సంబంధించినవివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం ప్రిన్స్ ఛార్లెస్ దంపతులు వారంలో రెండురోజులు విండ్సర్ ప్యాలెస్‌లో గడుపుతుంటారు. ఈ భవనానికిజస్ట్ ఐదు నిమిషాల నడకదూరంలోయువరాజు ప్రిన్స్ విలియమ్స్ దంపతుల నివాసం అడిలైడ్ కాటేజి ఉంది. ఈ క్రమంలోనే అక్టోబరు 13న విండ్సర్ క్యాజిల్‌లో దొంగతనం జరిగింది. అర్ధరాత్రి ప్రాంంలో ఇద్దరు దొంగలు ఫెన్సింగ్‌దూకి విండ్సర్ క్యాజిల్ ఎస్టేట్‌లోకి ప్రవేశించారు. నేరుగా సెక్యూరిటీజోన్‌లోని ఓ ఫామ్ వద్దకు వెళ్లి అక్కడున్న ట్రక్కును, బైక్‌ను ఎత్తుకెళ్లారు. ట్రక్కుతోగేటును ఢీకొట్టి పారిపోయారు. ఆ సమయంలో రాజదంపతులు క్యాజిల్‌లో లేరని తెలుస్తోంది. అయినా కూడా తరచూ రాజ దంపతులు వచ్చిపోయే భవనం కావడంతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. రాత్రిపగలు తేడా లేకుండా సిబ్బంది పహారా కాస్తుంటారు. ఎస్టేట్‌లో సెక్యూరిటీ అలారం కూడా ఉంటుంది. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే అలారం మోగుతుంది. ఇంతభద్రత ఉన్నప్పటికీ దొంగతనం జరగడంపై అధికారుల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. దొంగలు ట్రక్కును తీసుకెళుతుంటే అలారం ఎందుకు మోగలేదు. దొంగలు ఫెన్సింగ్ దూకినా సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై భద్రతా సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు సమాచారం.



# 110 మందిలో 99 మందిని తొలగించిన సిఇఒ

**వాషింగ్టన్, నవంబరు 18:** అమెరికాలోని ఒక కంపెనీ బాస్ తన ఉద్యోగుల్లో 99మందిని తొలగించాడు. తాను ఏర్పాటుచేసిన సమావేశానికి రాకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సిఇఒ ఏకంగా 99 మందికి తొలగింపు లేఖలు పంపించాడు. కంపెనీలో పనిచేస్తున్నదే 110 మంది కాగా అందులో 99 మందిని తొలగించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన గతనెల 13న చోటుచేసుకోగా అదే కంపెనీలో పనిచేస్తున్న ఓ తాత్కాలిక ఉద్యోగి సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోప్రముఖ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ రెడ్డిట్ పోస్టుప్రకారం ఓ మ్యూజిక్ కంపెనీ సిఇఒ బాల్డ్విన్ అక్టోబరు 13న తన ఉద్యోగులతో మీటింగ్‌పెట్టాడు. దీనిపై కంపెనీలోని మొత్తం 110 మంది ఉద్యోగులకు సమాచారం ఇచ్చాడు. అయితే మీటింగ్‌కు కేవలం 11 మంది మాత్రమే రావడంతో ఆగ్రహానికిగురైన బాల్డ్విన్ మీటింగ్‌కు రానివాళ్లందరినీ ఉద్యోగంలోనుంచి తీసేసాడు. ఉద్యోగులకు ఒక సందేశం ఇస్తూ ఈరోజు ఉదయం మీటింగ్‌కు రానివారిని ఉద్యోగంలోనుంచి తీసేస్తున్నానంటూ అధికారికంగా ప్రకటించాడు. మీటింగ్‌కు రాని 99 మంది ఉద్యోగులు వెంటనే తమ దగ్గర ఉన్న కంపెనీ వస్తువులను అప్పగించి అన్ని అకౌంట్లనుంచి లాగౌట్ కావాలనిచ ఎప్పాడు ఆ తర్వాత క్షణం కూడా ఆఫీసులో ఉండకూడదని వారంతా బయటకు వెళ్లిపోవాలని ఆదేశించాడు. సిఇఒ బాల్డ్విన్ పెట్టిన ఈ సందేశం ఓ తాత్కాలిక ఉద్యోగి స్క్రీన్‌షాట్ తీసి రెడ్డిట్‌లో పోస్టుసాడు. ఈ పోస్ట్‌కాస్తా వైరల్ కావడంతో సదరు కంపెనీ బాస్‌తీరు అమెరికాలో తీవ్ర విమర్శల పాలయింది.

# బిజెపి ఎంపి విందులో గందరగోళం..

## మటన్ వార్ అంటూ విమర్శించిన సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్

**లక్నో, నవంబరు 18:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఇటీవల బిజెపి ఎంపి ఇచ్చిన విందులో గందరగోళపరిస్థితులు చోటుచేసుకున్నాయి. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడమే అందుకు కారణమైంది. ఇది కాస్త రాజకీయంగా విమర్శలకు దారితీసింది. వివిధ రకాల యుద్ధాలను చూశానని, కానీ ఈ మటన్ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. మీర్జాపుర్ లోని తన ఆఫీస్‌లో బిజెపి ఎంపి వినోద్‌కుమార్ బింద్ ఇటీవల విందు ఇచ్చారు. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరైతే ఏకంగా వడ్డించేవారిపై చేయి కూడా చేసుకున్నారు. తర్వాత కొందరు బిజెపి నేతలు జోక్యంతో ఆ గొడవ సద్దుమణిగింది. దీనిపై ఎంపి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కానీ వినోద్ కుమార్ కార్యాలయానికి చెందిన వ్యక్తి ఒకరు మాట్లాడుతూ ఇదంతా మద్యం తాగిన కొందరు వ్యక్తులు చేసిన హంగామా అని అన్నారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో అఖిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. మీ నియోజకవర్గంలో ఎన్నో ఘటనలు వెలుగుచూశాయి. కానీ మటన్ వార్ కూడా జరిగిందని నాకు తెలియనేలేదు. నేను ఎన్నో యుద్ధాలను చూశానుకానీ ఈ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుంది అని సెటైర్లు వేశారు. వినోద్‌కుమార్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, సార్వత్రిక ఎన్నికల్లో ఎంపిగా విజయం సాధించడంతో మీర్జాపూర్‌లోని మజావాన్ అసెంబ్లీస్థానం ఖాళీ అయింది. దాంతో నవంబర్ 20న అక్కడ ఉప ఎన్నిక జరగనుంది. ఆ స్థానంలో విజయం కోసం సమాజ్‌వాది పార్టీ, బిజెపి మధ్య పోటీ నెలకొంది.



# అదానీ కోసమే మోడీ ఏక్‌హైతో సేఫ్‌హై..

## రాహుల్ గాంధీ విమర్శలు




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం కేవలం ఆయన వ్యాపారమిత్రుల కోసమేనని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలతో ధ్వజమెత్తారు. మహారాష్ట్రప్రయోజనాలకంటే ఆయన మిత్రుడు బిజినెస్ టైకూన్‌గౌతమ్ ఆదాని ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని అన్నారు. ఈనెల 20వ తేదీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మీడియాతో మాట్లాడిన రాహుల్ తన వాదనకు బలం చేకూర్చే రెండు పోస్టర్లను ప్రదర్శించారు. మొదటి ఫోటోలో ప్రధానిమోడీ ఆదాని ఉన్నారు. దానిపై ఏక్‌హైతో సేఫ్ హై అనే క్యాప్షన్ ఉంది. ఒకరితో ఒకరు కలిసి ఉన్నంతవరకూ వారిద్దరూ సేఫ్‌గా ఉంటారని రాహుల్ ఈఫోటోపై వ్యాఖ్యలు చేసారు. రెండో ఫోటోలో ఆదాని గ్రూప్ వివాదాస్పద ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించింది. సురక్షితంగా ఉండటం అంటే ముంబై సంపదకు సంబంధించిన విషయమని బిజెపి సారథ్యంలోని ప్రభుత్వం మద్దతుతో ఆ సంపదను ఆదాని టార్గెట్ చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయ యంత్రాంగం యావత్తు ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు అసంబద్ధమైన రీతిలో ఒక వ్యక్తికే ప్రయోజనంచేకూర్చిపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని టెండర్ల విధానంతో తాము ఏకీభవించడంలేదని దేశంలోని అన్ని నౌకాశ్రయాలు విమానాశ్రయాలు దేశసంపద ఒకే వ్యక్తికి కట్టబడెతున్నారని రాహుల్ విమర్శించారు. ఎంవిఎ కూటమి అధికారంలోకి రాగానే ధారావి ప్రాజెక్టు టెండర్‌ను రద్దుచేస్తామని థాకరే చేసిన హామీకి కట్టుబడి ఉంటామన్నారు.

# మా తప్పులను కొందరు ఉపయోగించుకున్నారు

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**ఒట్టావో, నవంబరు 18:** కెనడా వలసల నియంత్రణ విధానంలో సహేతుకతను ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. ఈ మేరకు 7 నిమిషాల విడియోను విడుదల చేశారు. కొందరు దుర్మార్గులు వ్యవస్థలోని లోపాలను వాడుకొని ప్రజలను దోచుకుంటున్నారని ట్రూడక్ష ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమాయ కులైన వలసదారులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డిప్లొమాలు పూర్తి చేయిస్తామని, పౌరసత్వం తేలిగ్గా లభిస్తుందని ఆశలు చూపి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కరిం చడానికే సరికొత్త పాలసీని తీసుకొచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న మూడేళ్లలో తాత్కాలిక, శాశ్వత నివాసాల కోసం వచ్చే వారి సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. కొవిడ్ తర్వాత ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు వలస విధానంలో చేసిన మార్పులను ఫేక్ కాలేజీలు, భారీ కార్పొరేషన్లు తమ లాభాల కోసం దానిని దుర్వినియోగం చేశా యన్నారు. 'ఇక తాత్కాలిక ఉద్యోగులు కూడా మా శ్రామికశక్తిలో భాగమయ్యారు. దీంతో మేము ఇమ్మిగ్రేషన్‌ను ప్లాన్ చేసేవేళ వారిని చేర్చకపోవడం తప్పుతుంది. డిమాండ్ ఆధారం గానే మా వలస విధానం ఉంటుంది. ప్రస్తుత మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకుని దీనిని సమతౌల్యంగా ఉండేట్లు చూసుకోవాలి. చాలా సంస్థలు, పరిశ్రమలు వలస కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. కానీ, ఇక్కడి హౌసింగ్, ఆరోగ్య సౌకర్యాలు, సోషల్ సర్వీస్ అంతే వేగంగా విస్తరించడం లేదు. వలస విధానంలో తాజా మార్పులతో ఇక్కడి కమ్యూనిటీలు లక్షలకొద్దీ ఇళ్లు నిర్మించి సిద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది' అని ట్రూడో వివరించారు.



# అత్యధికంగా అణ్వస్త్రాలను సిద్ధం చేయండి

## ఉత్తర కొరియా నియంత కిమ్ ఆదేశాలు

**ప్యాంగ్యాన్, నవంబరు 18:** అపరిమిత సంఖ్యలో అణ్వాయుధాలను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ తన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమెరికాను అడ్డుకునేందుకు ఈ వ్యూహాన్ని అనుసరించాలని సూచించినట్లు తెలుస్తోంది. అమెరికాలో ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి కిమ్ మరింత దూకుడు పెంచారు. ఇటీవల తన అధికారులతో ఉత్తరకొరియా అధినేత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతో కలిసి అమెరికా అణ్వస్త్ర వ్యూహాలకు పదును పెట్టడాన్ని ఖండించారు. జపాన్‌తో కలిసి ఆసినా నాటో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలను ఆయన తప్పుపట్టారు.

మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు వాషింగ్టన్ సహకరించాన్ని ఆయన విమర్శించారు. మాస్కోపై ఉక్రెయిన్‌ను పశ్చిమదేశాలు పావుగా వాడుకొంటున్నాయన్నారు. అమెరికా సైన్యం తన పలుకుబడిని పెంచుకోవడానికి ఈ యుద్ధాన్ని ఆయుధంగా మలుచుకొందని ఆరోపించారు. ఇటీవల కాలంలో కిమ్-పుతిన్ బంధం బలపడింది. సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి తెరతీసేలా ఈ యుద్ధంలో ఇరుదేశాల సేనలు ఉక్రెయిన్‌పై పోరాడుతున్నాయి. కాకపోతే రష్యాకు సహకారంపై ప్రత్యక్షంగా ఇప్పటివరకు కిమ్‌జోంగ్ ఉన్ బహిరంగంగా అంగీకరించలేదు. మరోవైపు దక్షిణ కొరియా, అమెరికాపై దాడి చేయడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను కిమ్ సేనలు వేగంగా పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులను వేగంగా తయారుచేస్తోంది. కిమ్ సాయానికి ప్రతిగా రష్యాకు చెందిన నిపుణులు ఉత్తర కొరియా అణ్వాయుధాల అభివృద్ధి, క్షిపణుల తయారీలో సాయం చేస్తున్నారని ఇటీవల అమెరికా ఎన్ఎస్ఎ జాక్‌సులీవాన్ వ్యాఖ్యానించారు. అంతేకాదు ఉత్తర కొరియా త్వరలోనే న్యూక్లియర్ పరీక్ష నిర్వహించవచ్చని దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థలు రెండు వారాల క్రితం నివేదికలు ఇచ్చాయి. దీనికి తగ్గట్లే తాజాగా కిమ్ ప్రకటన వెలువడంతో కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు మరింత రాజేసినట్టయింది.



19-11Pg6exHMNWJQE.qxd:19-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:57 AM Page 1



# మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యం

## తిరుపతి ఐఐటిలో జాతీయ మానవ హక్కుల కమిషన్



ఐఐటి సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ భట్నాగర్

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యమని సోమవారం తిరుపతి ఐఐటిలోజరిగిన నీతిబోధ్‌క్లబ్, ఎన్ఎస్ఎస్‌టీల జ్ఞానోదయ కార్యక్రమంలో జాతీయ మానవహక్కుల కమిషనర్ తాత్కాలిక చైర్‌పర్సన్ ఎస్.విజయభారతి సాయిని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడులో వెలసిన ఐఐటిలో పలు సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులను చైతన్యపరచే కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సారథ్యంలో నీతిబోధ్‌క్లబ్,నేషనల్ సీర్వీస్‌స్కీమ్ సహకారంతో విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బందికి క్లిష్టమైన చర్చ పై విశిష్ట ఉపన్యాసాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు డైరెక్టర్ సత్యనారాయణ అధ్యక్షత వహించి సమావేశం ప్రాధాన్యతను వివరించారు. ఈసమావేశానికి హాజరైన ఇద్దరు అతిధులను డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ పరిచయం చేసారు. మానవ హక్కులు మహిళల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది.జాతీయమానవ హక్కుల కమిషనర్ చైర్మెన్ విజయభారతి సాయి మాట్లాడుతూ మహిళల హక్కులకు సంబంధించి ప్రభుత్వాలు స్పష్టంగా దిశదేశ నిర్దేశం చేస్తున్నారు. మహిళ ల హక్కులు,ఆహార భద్రత,పౌష్టికాహార హక్కు అనే అంశంపై అంతర్ దృష్టితో కూడిన చర్చను సాగించారు. ఆహార భద్రత విస్తృత ఏజెండా మధ్య అంతర్గత సంబంధాన్ని తెలిపింది. మహిళలు వారి శ్రేయస్సు సాధికారితకు ప్రాథమిక వనరులకు సమాన ప్రాప్తిని కలిగి ఉండేలా సమిష్టి కృషి అవసరాన్ని స్పష్టం చేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్విస్టిగేషన్ అజయ్ భట్నాగర్ మాట్లాడుతూ మానవ హక్కులు,మహిళల భద్రత గురించి చర్చించటానికి వేదికపై వచ్చారు. ఆయన మహిళల భద్రత వివిధ కోణాలను చట్టపరమైన ఫ్రేమ్ వర్కుల నుంచి సామాజిక వైఖరుల వరకు మహిళల గౌరవం,హక్కుల సమర్థించటంలో చట్టాన్ని అమలు చేసే పాత్రను పరిశోధించారు.సమాజంలో మహిళల భద్రతను పెంపొందించటానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖాముఖి నిర్వహించారు. సమావేశంలో డైరెక్టర్ ప్రొఫోసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి ప్రారంభం నుంచి సామాజిక బాధ్యతగా విద్యార్థులకు అవగాహన కల్పించుటకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులతో సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సామాజిక స్పృహ బాధ్యతతో కూడిన వాతావరణాన్ని పెంపొందించటంలో నిబద్దతతో నిర్వహిస్తున్నామనటానికి ఇలాంటి కార్యక్రమాలేనిదర్శనం అన్నారు.నేటి సామాజిక రంగంలో బహుముఖ సవాళ్ళను పరిష్కరించటంలో ఐఐటి తమ వంతు భాధ్యతను అంకిత భావంతో నిర్వహిస్తున్నామని వివరించారు.ప్రముఖుల ప్రసంగాలే కాకుండా చర్చలు, పరిష్కారాలకు అవకాశం వస్తుందన్నారు.నేడు సమాజంలో మహిళల హక్కులకు సంబంధించి అవగాహన కొరవడిందన్నారు. ఎన్నో అంశాలను నేటి సమావేశంలో చర్చకు రావటం విద్యార్థులకు దీనిపై అవగాహన కల్గటం గమనించదగ్గ విషయం అన్నారు.అతిథులుగా వచ్చిన వారు ఐఐటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు.విద్యార్థులకు కేవలం విద్యే కాకుండా సమాజిక పరంగా విద్యార్థులకు అవగాహన కల్పించటం ప్రధాన లక్ష్యంగా డైరెక్టర్ వివరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రమాణస్వీకారం



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి యువత సామాజిక స్పృహ కలిగి ఉండటంతోపాటు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ గా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వేలాది మంది అభిమానుల మధ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మా తండ్రి కొమ్మారెడ్డి దుర్గా ప్రసాద్ క్రమశిక్షణతో నన్ను పెంచారన్నారు. చిన్నప్పటి నుంచే పుస్తక పఠనం, పత్రికలు చదవటం పై గురించే కాకుండా దేశ, విదేశాల్లో జరిగే వర్తమాన విషయాలు మాకు చెప్పేవారన్నారు. స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు పై అభిమానంతో కుటుంబంలో అందరం పనిచేసామన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి పోలింగ్ ఏజెంట్ వరకు వివిధ స్థాయిల్లో నేను పనిచేసానన్నారు. నేటి యువతలో ఫైర్ అనేది లేకుండా పోతుందని, సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించడంతోపాటు ఎదురొడ్డి పోరాడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2012 లో ప్రారంభించిన పాదయాత్ర తో నా రాజకీయ జీవితం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన నెల నుంచే రాష్ట్రాన్ని లూటీ చేయడం ప్రారంభించిందని, ప్రజలను ఇబ్బందికి గురిచేయడంతో నా గళం వినిపించానన్నారు. నేను ఎప్పుడూ నిరాధారంగా, అసత్య ఆరోపణలతో మాట్లాడలేదని, వాస్తవాలను చూపిస్తూ ఘాటుగానే మాట్లాడానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాస్తవాలను మాట్లాడాలని ఎప్పుడూ చెపుతారన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలోనే ముందుకు వెళ్లతున్నామన్నారు. రాజకీయాల్లో ఎవరైనా రాణించగల్గుతారని, చదువుకున్న వారు కొద్దిమంది అయినా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 సంవత్సరాల నుంచి నన్ను నేను నిరూపించుకునేందుకు కృషి చేస్తున్నానన్నారు. స్వయం కృషితో అందరి సహకారంతో ఈ స్థాయికి వచ్చానన్నారు. చెత్త నుంచి సంపద తయారీతోపాటు విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజులపాటు ఏదైనా గ్రామంలో చెత్త తీయడం మానేస్తే ఆ గ్రామంలో ఉండలేమన్నారు. అలాంటి చెత్తపై పన్ను వేసారన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వచ్చేలా కృషి చేస్తానన్నారు. రాజకీయ క్రీడా మైదానంలో మొన్నటి వరకు చెత్తను క్లీన్ చేశానని, నేడు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేసే బాధ్యత ముఖ్యమంత్రి నాకు అప్పగించారని, దానికి నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వచ్చే అక్టోబర్ 2, గాంధీ జయంతి నాటికి దేశంలోనే రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రలో నెంబర్ 1 గా చేస్తానన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ గా పట్టాభి పని చేయడం ఆనందంగా ఉందన్నారు.

## ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం కొనసాగిస్తాం: మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇమామ్‌ల, మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో ఈ మేరకు ఆయన వెల్లడించారు. పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం తెదేపా ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తుచేశారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తే ఇచ్చే ఆర్థిక సాయాన్ని కొనసాగిస్తామన్నారు. గతంలో యాత్రకు వెళ్లి వచ్చినవారికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికే రూ.లక్ష అందజేస్తామని ఫరూక్ తెలిపారు.

# వ్యవసాయం కోసం వినియోగించే మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు

## మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగ సంస్థలపై సుమారు రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పీపీఏ ల రద్దు అంశం చాలా వివాదాస్పదం అయినట్లు మంత్రి పేర్కొన్నారు. కేవలం పీపీఏ ల రద్దు కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయినట్లు పేర్కొన్నారు. నాడు జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం స్వయంగా లేఖ రాసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ప్రతీ ఏడాది వినియోగదారుల సంఖ్య 5 నుంచి 6 శాతం పెరుగుతున్నా కానీ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క మెగా వాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేసిన పాపన పోలేదని విమర్శించారు. విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పాలసీ తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీ తీసుకొచ్చిన పాలసీ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు క్రమంగా వస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టం లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (రెండో సవరణ), 2024 బిల్లు తీసుకువస్తున్నాట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ సవరణ వల్ల వినియోగదారులపై కొత్తగా అదనపు భారం గానీ, విద్యుత్ సుంకం కానీ విధించడం లేదని స్పష్టం చేశారు.

# నాట్యంలో 10 ప్రపంచ రికార్డులు సాధించిన బెజవాడ సిస్టర్స్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఇద్దరు చిన్నారులు నృత్యంలో అతి చిన్నతనంలో అత్యంత ప్రతిభను కన్పరుస్తున్నాయి.రాష్ట్రీయ,జాతీయ స్ధాయిలో వీరు నృత్య ప్రదర్శనలు చేస్తూ ముఖ్యంగా కూచిపూడి నృత్యాభినంతో ప్రేక్షకులను తన్మయానికి లోను చేస్తున్నారు.నాట్యం సర్వజీవన వేదం. సమాజాన్ని,ప్రకృతిని తనలో అంతర్లీనంశాలుగా నర్తనం నిభీకృతం చేస్తోంది.చిరు ప్రాయంలోనే నాట్యం.అందున కూచిపూడి,ఆంధ్ర నాట్యాలు సృజనకు పదను పెడతాయి.ఆ నాట్యాన్ని నమ్ముకున్న,ప్రేమిస్తున్నా ఇద్దరు చిన్నారులు హావభావాలతో అందర్ని తవ నృత్యంతో మంత్రముగ్దుల్ని చేస్తున్నారు హేమ వైష్ణవి, మహిమ. వీరు విజయవాడకు చెందిన రాంప్రసాద్‌కనకదుర్గ దంపతుల కుమార్తెలు.హేమ వైష్ణవి ఎనిమిదోవ తరగతి, మహిమ ఆరోవ తరగతి చదువుతున్నారు. కరోనా సమయంలో ఖాళీగా ఉండటం ఎందుకని కూచిపూడి నృత్యం నేర్చుకోవాలని భావించారు ఈ అక్కాచెల్లెళ్లు. ఈ విషయాన్ని తల్లికి చెప్పారు. పిల్లల ఇష్ట ప్రకారం ఆన్ లైన్ లో నృత్యంలో శిక్షణ ఇప్పించారు. అలా దాదాపు నాలుగు సంవత్సారాలుగా గురువురాలు అనూషానాయుడు దగ్గర తర్ఫీదు పొందుతున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వందకు పైగా ప్రదర్శనలు చేశారు. హావభావాలు, మనసు దోచే నృత్య భంగిమలతో ఆహుతులను అలరించి ప్రముఖుల చేత ప్రశంసలు అందుకున్నారు.

## 30 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు డెలివరి

### మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో దీపం 2 పథకం కింద ఇప్పటికే 30 లక్షల గ్యాస్‌సిలండర్లు పంపిణీ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శాసనమండలి సమావేశాల్లో బొత్స సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సూపర్‌సిక్స్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అక్టోబర్ 31న ప్రారంభించిన దీపం2 పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నేటికి 40లక్షల మంది గ్యాస్ బుకింగ్ చేసుకున్నారని, వారిలో 30 లక్షల మందికి పంపిణీ చేశామన్నారు. లబ్ధిదారుల జీవితాల్లో దీపం2 ద్వారా కూటమి ప్రభుత్వం వెలుగులు నింపాలని చూస్తున్నారన్నారు. కానీ, కొందరు అపోహలు ద్వారా ప్రజల జీవితాల్లో అంధకారంలో మగ్గేలా చేసే విషప్రచారాలను నమ్మవద్దన్నారు. రాష్ట్రంలోని 55 లక్షల మంది కార్డుదారులకు అర్హత వుండేలా రూపొందించిన ఈ పథకం కోసం ప్రభుత్వం రు.2,684 కోట్లు కేటాయించగా ఇప్పటికే రు.894 కోట్లు పెట్రోలియం సంస్థలకందించామన్నారు. ఈ అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31 వరకు ఈ సిలిండర్‌కు ముందుగా డబ్బు చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరి ఇస్తున్నారన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం హోంగార్డులను ఎస్‌పికి సరెండర్

## సంస్కరణలు అమలు పరచని సిబ్బందిపై సస్పెన్షన్ కొరడా!

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శక పాలనకు అధికారులు, పాలకులు కొన్ని సంస్కరణలు చేపడుతున్నారు. గతంలో పని చేసిన ఆర్‌జెసి కొన్ని సంస్కరణలు అమలు చేసారు.ఆ విధానాలను అమలు చేయని వారిపై ప్రస్తుత ఇఓ టి.బాపిరెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ప్రస్తుత ఇఓ బాపిరెడ్డి ఆలయంలో దళారులను ఆటకట్టించుటకు సిబ్బందికి దళారుల మధ్య సమాచారాన్ని కట్ చేయటానికి ఆలయంలో సెల్ ఫోన్లను నిషేధించారు. సిబ్బంది, అర్చకులు,సెక్యూరిటి హోంగార్డులు ఆలయ అధికారుల నిర్ణయాన్ని తిరస్కరించారు. నిబంధనలను అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్లను నిషేధించినా ఖాతరు చేయక సెల్ ఫోన్లు వాడుతున్న సెక్యూరిటి సిబ్బంది కె.సుబ్బయ్య, వి.సుబ్రమణ్యం, రాధా, టి.జికృష్ణమూర్తిలను ఇంటికి పంపారు. అలాగే అటెండర్ మునిరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలను అధికారులు అమలు చేస్తుంటే కొందరు సిబ్బంది లెక్కలేని తనంతో వ్యవహారించటంతో ఇఓ ఆగ్రహానికి గురయ్యారు. దాంతో సోమవారం రద్దీ సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టారు. కార్తీక మాసం మూడో సోమవారం ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది.అయితే బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన హోంగార్డులు అధికారులకు సమాచారం ఇవ్వక అనధికారికంగా విధులకు డుమ్మా కొట్టారు.దాంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహారించిన హోం గార్డులు మహేంద్ర, పెరుమాళ్, కుమార్‌లను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శకత పాలన కోసం కొన్ని సంస్కరణలు అమలు చేస్తున్నామని ఇఓ బాపిరెడ్డి అన్నారు. అయితే సంస్కరణలకు సహాకరించని ఉద్యోగులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఇప్పటికే సెక్యూరిటి, హోంగార్డులపై చర్యలు తీసుకున్నామని ఉద్యోగులు ఎవరైనా దళారులతో మిలాఖత్ అయితే వేటు తప్పదని ఇఓ స్పష్టం చేసారు. ఆలయాలు నీతి నిజాయితికి నిలయాలుగా ఉండాలని అందుకు పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు ఇంకొన్ని ప్రత్యేక రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** శబరిమల అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి ఇంకొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్–కొట్టాయం–హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి కొట్టయం వెళ్లే నంబరు 07135 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్(నేటి) ఈ నెల 19,26వ తేదీల్లో మంగళవారాల్లో మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి బుధవారం సాయంత్రం 4.10గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి హైదరాబాద్ వెళ్లే నంబరు 07136 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో సాయంత్రం 6.10గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలుమార్గమధ్యబేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం,యాద్గీర్,క్రిష్ణా,రాయచూరు,మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు,గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూర్,పాల్ఘాట్,అలువ,ఎర్నాకులంలలో నిలుస్తాయి. మచిలీపట్నం నుంచి కొల్లం వెళ్లే నంబరు 07145 ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3.15గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి మంగళవారం రాత్రి 9.20గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి మచిలీపట్నం వెళ్లే నంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 7గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గమద్యలో పెదన, గుడివాడ, విజయవాడ, న్యూ గుంటూరు,తెనాలి,బాపట్ల,చీరాల,ఒంగోలు,సింగరాయకొండ,కావలి,నెల్లూరు,గూడూరు,రేణిగుంట,కాట్పాడి,జోలార్ పేట్,సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల, చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. కాచిగూడ–కొట్టయాం ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నంబరు 07131 ప్రత్యేక రైలు ఈ నెల 24వ తేదీన ఆదివారం మద్యాహ్నం 12.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6.30గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07132ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీన సోమవారం రాత్రి 8.50గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 1గంటకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమద్యలో మాల్కాజ్‌గిరి,చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి,పిడుగురాళ్ల,సత్తెనపల్లి,గుంటూరు,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు,రేణిగుంట, కాట్పాడి,జోలార్ పేట్,సేలం,ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్ స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మసేవలో తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ





వెండికిరీటం అందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని సోమవారం తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య దర్శించుకున్నారు. అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సోమవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా ప్రత్యేక బిల్వార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ కెవెస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెవెస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెవెస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు అలంకరించడానికి 1300 గ్రాముల బరువైన వెండి కిరీటాన్ని సోమవారం దక్షారామంకు చెందిన కొమ్ముల స్వామి నాయుడు, కుటుంబసభ్యులతో కలిసి కానుకగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మెమొంటోలను అందించారు.

# మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంతో ఎన్డీఏ కూటమికి జోష్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి ఎన్డీఏ కూటమి తరఫున ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ క్రేజ్ బీజేపీ కూటమికి ఊపు నిచ్చింది ఆయన రెండ్రోజుల ఎన్నికల పర్యటన బీజేపీ కూటమికి భారీగా ప్రయోజనం చేకూర్చనున్నది.పవన్ కల్యాణ్ మహారాష్ట్ర ఎన్డీఏ అనుకూల ప్రచారంపై జనసేన ఏపీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది..పవన్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంలో జనసేన ఈ సమాచారం వెల్లడించింది. బీజేపీని కలుపుకొని కూటమిగా ఏర్పడిన టీడీపీ, జనసేన.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టాప్ లేపిన సంగతి ఇప్పటికే అందరికీ తెలిసిందే. అద్భుతమైన మెజారిటీతో సర్కార్ ఏర్పాటు చేసింది. పొత్తులో ఉన్న పార్టీలుగా.. ఒకరికి ఒకరం సహకారం అందించుకోవాలి అన్నట్లుగా.. బీజేపీ పెద్దల అభ్యర్థనను గౌరవించిన పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలోని తెలుగు ప్రాంతాల్లో రెండ్రోజులపాటు ప్రచారం చేశారు.మరట్వాడా, విదర్భ, పశ్చిమ రీజియన్లలో జనసునామి..:మహారాష్ట్రలో రెండురోజుల పాటు.. 5 సభలు, 2 రోడ్‌షోలలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. మరట్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర రీజియన్లలోఎన్డీఏ మహాయుతి అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేశారు. 16న నాందేడ్ జిల్లా డెగ్లూర్ నియోజకవర్గం బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. తర్వాత అదే జిల్లాలోని భోకర్ నియోజకవర్గంలో.. ఆ తర్వాత లాతూర్‌లో జరిగే మరో బహిరంగ సభకు హాజరయ్యారు. అదే రోజు రాత్రి షోలాపూర్ సిటీలో రోడ్‌షోలో పాల్గొన్నారు. 17న విదర్భ ప్రాంతం, చంద్రపూర్ జిల్లాలోని బల్లార్‌పూర్‌లో బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పుణె కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో రోడ్ షోలో.. అక్కడి నుంచి కస్బాపేట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు.మిన్నంటిన తెలుగు ప్రజల ఆదరణ: మహారాష్ట్రలో తెలుగు ప్రజలతో పాటు మరాఠీలు పవన్ కళ్యాణ్ పర్యటనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహాయుతి కూటమి ఫ్లెక్సీల్లో ఆంధ్రా డిప్యూటీ సీఎం, జనసేనాని ఫోటోలకు ప్రాధాన్యతనిచ్చి వాడుకున్నారు. సభల్లో పవన్ ప్రసంగాన్ని ఆసాంతం శ్రద్ధగా ఆలకించారు. గతంలోనూ కర్ణాటకలో బీజేపీ కోసం పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. వారు పర్యటించిన ప్రాంతాల్లో తెలుగు వాళ్ల ఎక్కువగా ఉన్నారు. పైగా పవన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో పవన్ సభలతో అక్కడ ఓట్లు మరింతగా పెరిగే అవకాశాలు తప్పకుండా ఉంటాయి. గతంలో తెలంగాణలోనూ ఎన్డీఏకు అనుకూలంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. ఆకట్టుకున్న ఖిపవన్ఖి ప్రసంగాలు:"నేను నా పిల్లలు ఇద్దరితో మరాఠీలో మాట్లాడుతాను. భాష మీద గౌరవంతో నేర్చుకున్నాను. విదేశీ భాషలు నేర్చుకునే మనం, మన సరిహద్దు రాష్ట్రాల భాషలు నేర్చుకోవాలి కదా. కనీసం 5 ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలి. మన భాష, సంస్కృతిని నేర్చుకోవాలి" అని పవన్ కళ్యాణ్ చెప్పారు."నేను ఆంధ్రలో మార్పు తీసుకొచ్చి చూపించాను, వైసీపీని ఓడించలేరు అంటే ఓడించి చూపించాను. మీరు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధం కావాలి.

## పిర్యాదు దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త:** .ఫిర్యాదిదారులు సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని



జిల్లా పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు.. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ తుషార్డూడి స్వయంగా స్వీకరించి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యల ను చట్టపరిధిలో విచారించి సంతృప్తికార రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించా రు.కుటుంబ కలహాలు, భూ వివాదాలు,ఇతర సమస్యలపై 33 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను విన్నవవించు కున్నారు.తమ సమస్యచెప్పుకోవడానికి కార్యాలయానికి వచ్చిన దివ్యాంగుడు నడవడానికి ఇబ్బంది పడుతుండడం తో సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకు వెల్లి అతడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యను వేగవంతంగా చట్ట పరిధిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.వి విఠలేశ్వర్ పి.జి.ఆర్.ఎస్ ఇంఛార్జ్ సిఐ శ్రీనివాసరావు ఇతర అధికారుల పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ వేధింపులతో విద్యార్థినులు ఆత్మహత్యాయత్నం

### - హాస్పటల్‌లో విద్యార్థిలను పరామర్శించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** వెంకటపతికాలనీలోని సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలికల వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ వేధింపులతో ఇద్దరు బాలికలు సోమవారం ఆత్మహత్యాయత్నం చేశారు. భోజనం బాగాలేదని చెప్పినందుకు వార్డెన్ తమను ఇబ్బంది పెడుతుందన్నారు. వార్డెన్ తీరుపై రెండు రోజుల క్రితం విద్యార్థినుల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే వార్డెన్ వేధింపులకు దిగినట్లు విద్యార్థినులు తెలిపారు. తహశీల్దార్ చక్రవర్తి, మెడికల్ సిబ్బంది హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నుండి ఫిర్యాదును అధికారులు స్వీకరించారు.

**విద్యార్థినులకు ఎమ్మెల్యే పరామర్శ:** స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో వెంకపతికాలనీ సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థినులను సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న విద్యార్థినులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం బాగాలేదని ఫిర్యాదు చేసినందుకు తమను ఇబ్బందిపెడుతున్నారని విద్యార్థినులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు.



## విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అత్యున్నత స్థాయికి చేర్చడమే లక్ష్యం

### -ఏపి మెడికల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు -పవన్ కల్యాణ్,చంద్రబాబు,లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం గా పనిచేస్తానని ఏపి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం స్థానిక ఆటోనగర్‌లోని ఏపిఎంఎస్ఐడిసి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ,తనకు ఈ పదవిని కేటాయించిన దైవసమానులు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదవి కేటాయింపు ద్వారా పేదలకు సేవ చేసే భాగ్యాన్ని పవన్‌కళ్యాణ్ కల్పించారన్నారు.తన ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన జనసైనికులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.ఎమ్మెల్సీ



హరిప్రసాద్ హాజరయ్యారు .కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పురవీధుల్లో భారీ ర్యాలీ :** చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రాంగణానికి ర్యాలీగా చేరుకున్నారు.తొలుత పాత మంగళగిరిలో నివాసం నుంచి పాదయాత్రగా మిద్దె సెంటర్‌కు చేరుకున్నారు.అక్కడ అంజనేయస్వామి, వినాయకుడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అనంతరం కాలినడకన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకొని అక్కడి నుంచి ఓపెన్ టాప్ వాహనంపై గౌతమబుద్ధ రోడ్డు మీదుగా ఆటోనగర్‌లోని ఏపిఎంఎస్ ఐడిసి ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రాంగణానికి చేరుకున్నారు .ర్యాలీలో జనసైనికులు పెద్దసంఖ్యలో హాజరై చిల్లపల్లికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనకు పుష్పగుచ్చాలు,దుశ్శాలు వాలతో ఘనంగా సత్కరించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తపై దాడి

### - సీడీపీఓ సూపర్‌వైజర్ దాడి చేయించారని ఆరోపణ



**దుర్గి, నవంబరు 18 ప్రభాతవార్త:** ఎన్ని ఇబ్బందులు పెట్టినా విధుల నుంచి తప్పుకోవడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తపై దాడికి పాల్పడిన సంఘటన దుర్గి మండలం పోలేపల్లిలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... మాచర్ల ఐసీడీఎస్ పరిధిలోని దుర్గి మండలం పోలేపల్లి గ్రామంలో 3వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తగా పిచ్చమ్మ పనిచేస్తుంది. కొంతమంది మహిళలు సోమవారం మధ్యాహ్నం అక్కడికి చేరుకొని పిచ్చమ్మను దూషిస్తూ, చేతులతో, కర్రతో దాడి చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా బాధితురాలు పిచ్చమ్మ మాట్లాడుతూ సీడీపీఓ సూపర్‌వైజర్ కావాలనే దాడి చేయించారని ఆరోపించారు. విధుల నుంచి తప్పుకోవాలంటూ నాపై ఒత్తిడి చేస్తున్నారని ఆమె విలపించింది. గాయపడిన ఆమెను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. తనకు న్యాయం చేయాలని అంగన్‌వాడీ కార్యకర్త పిచ్చమ్మ వేడుకుంది.



## ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలి

**పెదకాకాని,నవంబర్18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గల గ్రామ సచివాలయంలలో పెదకాకాని మండల భారతకమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో నివేశన స్థలాల కొరకు సోమవారం అర్జీలను ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమానికి పెదకాకాని సిపిఐ గ్రామకార్యదర్శి డేవిడ్‌రాజు అధ్యక్షతన,పోన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధనకోసం సిపిఐ మరియు వ్యవస్థాయ కార్మికసంఘం రాష్ట్రపిలుపులో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామ




సచివాలయంలలో లబ్ధిదారులు అర్జీలు ఇవ్వటం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సంధర్భంగా ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలోరెండు శెంట్లు,గ్రామాలలో మూడు శెంట్లు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్యకార్యదర్శి రెంటల కుమారి ,రామిశెట్టి శ్రీనివాసరావు,సిహెచ్.విజయలక్ష్మి,ఆలా వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పాల్గొన్నారు. పట్టణంలోని అచ్చంపేట రోడ్డు శివాలయం సెంటర్‌లో విఘ్నేశ్వర అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అయ్యప్పస్వామి తృతీయ మండల పూజా మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. అయ్యప్పస్వామి మహిమతో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు.



## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ట్రయల్‌రన్

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 23 నుంచి రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పాఠశాల మైదానంలో సోమవారం ట్రయల్ రన్ నిర్వహించారు. క్రీడల్లో తమకంటూ ఒకస్థానం కల్పించుకోవడానికి క్రీడలు దోహదపడతాయనే ఉద్దేశంతో ముందస్తుగా క్రీడాకారులు కారంపూడికి చేరుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహించారు. అంతేకాకుండా వారికి కావాల్సిన వసతులు ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



## సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** క్రోసూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో 2024-25 సంవత్సరానికి పత్తి కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయి. కార్యదర్శి కె.ఈశ్వర రావు మాట్లాడుతూ తేమశాతం 8 నుండి 12 శాతం లోపు ఉన్న పత్తికి మద్దతు ధర రూ.7121 - రూ.7521ల వరకు కొనుగోలు చేస్తామన్నారు. 12 శాతం దాటితే సిసిఐ కొనుగోలు చేయదన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందే విధంగా రైతులు పత్తిని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. క్రోసూరు మార్కెట్‌యార్డు పరిధిలోని బెల్లంకొండ, పెదకూరపాడు, అచ్చంపేట, అమరావతి మండలాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి ఈశ్వరరావు కోరారు.



## భక్తులతో పోటెత్తిన పంచారామక్షేత్రం

**అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త :** పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా అమరేశ్వరస్వామి ఆలయం కార్తీక మూడవ సోమవారం భక్తులతో పోటెత్తింది. అమరావతి




శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం కనుక శ్రీ బాల చాముండిగ సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ అర్చక స్వాములు స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మూడవ కార్తీక సోమవారం కుక తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో కార్తీక నది



స్నానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి భక్తులు భక్తిని చాటుకున్నారు. సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు. రాష్ట్ర నలుమూలల పంచారామ లా బస్సులు రాత్రి 12 గంటల నుండి మెయిన్ రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజా



సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు అందినట్లు డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం తెలిపారు. ఈ వేదికలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, వెలుగు సీసీ మల్లేశ్వరరావు, విద్యుత్ ఏఈ వీరాంజనేయులు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, వీఆర్వో పలిశెట్టి కొండ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆందోళన

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మూడు సెంట్లు, పట్టణవాసులకు 2 సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైకాపా ప్రభుత్వం నివేశన స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం మరచిపోయారన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇళ్లస్థలాలు కేటాయించి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కే సైదా, నున్న వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఏకే నాగమణి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బిక్షాటన చేస్తున్న చిన్నారులకు కౌన్సిలింగ్

**అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఏఎల్ఓ సుకన్య కోరారు. సోమవారం దేవాలయాలు, పలు చోట్ల బిక్షాటన చేస్తున్న చిన్నారులను కలిసి వారి తల్లిదండ్రులతో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. బిక్షాటన చేయించడం నేరమని వారిని బడికి పంపించాలని తెలిపారు. అమరావతి పోలీస్‌స్టేషన్‌కు తరలించి తల్లిదండ్రులకు బైండోవర్ రాయించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోమారు బిక్షాటన చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఆమె కోరారు. స్థానికంగా ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మహిళా పోలీసులతో కలిసి నెలకు ఒక్కసారైనా ఫీల్డ్ వర్క్‌లో బాల కార్మికులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. బాలలకు విద్య ఒక హక్కు అని ఆ హక్కును వినియోగించుకోవాలే తప్ప దుర్వినియోగం చేసుకొని వివిధ రకాల పనుల్లో చేరరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పిఓ ప్రశాంతి, డిసిపిఓ శౌరీలు, ఏ.హెచ్.టి.యు.శివకోటేశ్వరరావు, గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది పవన్‌కుమార్, బాబు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భారతీదేవి, కార్యకర్తలు ప్రసన్న, భారతీయ తదితరులు పాల్గొన్నారు.



## చిల్లపల్లికి ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ శుభాకాంక్షలు

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాష్ట్రచేనేత వికాస విభాగం చైర్మన్,మంగళగిరి నియోజకవర్గం ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కారొ ్పరేషన్ చైర్మన్‌గా సోమవారం ఏపిఎంఎస్ఐడిసి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్ర రా ష్ట్ర ఆరోగ్యశాఖ సత్యకుమార్ యాదవ్,ఎమ్మెల్సీ హరిప్రసాద్ తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## సత్యసాయి మందిరంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలోని శ్రీసత్యసాయి మందిరంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం సోమవారం ఘనంగా జరిగింది. కార్తీకమాసంలో ఈ వ్రతం చేపట్టడం శుభపరిణామమని అర్చకులు అన్నారు. సామూహిక వ్రతంలో పాల్గొన్న పలువురు దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల ఎత్తిపోతల పోలంపల్లి మునేరు డ్యామ్ ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలి

### -జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలం ముక్త్యాలలో కృష్ణానదిపై నిర్మించ తలబెట్టిన ఎత్తిపోతల పథకం, వత్సవాయి మండలంలోని పోలంపల్లి మునేటి డ్యామ్‌లను జలవనరుల శాఖ మంత్రి పరిశీలించి అవసరమైన పనులకు ఆమోదం తెలపాలని, రెండు ప్రాజెక్టుల ఆయకట్టు రైతులను ఆదుకోవాలని స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ కోరారు. సోమవారం శాసనసభలో రాజగోపాల్ మాట్లాడుతూ 2019కి ముందు అప్పటి సిఎంగా నేటి సిఎం చంద్రబాబునాయుడు ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయటంతోపాటు, ప్రాజెక్టు పనులను కూడా ప్రారంభించారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు స్థలం మార్చి, ఆర్భాటాలు చేసిందేగాని రవ్వంత పని కూడా జరుగలేదని విమర్శిం చారు. అలాగే పోలంపల్లి మునేటి డ్యామ్‌ను ఎనిమిది దశాబ్ధాల క్రితం నిర్మించగా వైఎస్ఆర్ సిఎంగా ఉన్నప్పుడు డ్యామ్ రూపురేఖలు మార్చాలని చేసిన అత్యుత్సాహ పనులతో ఇప్పటికీ ఈ డ్యామ్ సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈరెండు ప్రాజెక్టులను జనవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించి ఒక పరిష్కార మార్గం చూపాలని రాజగోపాల్ అసెంబ్లీ సాక్షిగా కోరారు.

## శ్రీ అమరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే భాష్యం

**అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త :** కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ బాల చాముండిక సమేత అమర లింగేశ్వరస్వామిని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. వేద పండితులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రవీణ్ అమర లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే ప్రవీణ్ తెలియజేశారు.



## నారా రామ్మూర్తినాయుడు మృతికి తెదేపా నాయకులు సంతాపం

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు,చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టిడిపి నాయకులు అన్నారు.టిడిపి కార్యాలయంలో ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆయన మృతిపట్ల సంతాప కార్యక్రమం నిర్వహించి,ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌తోట పార్థసారధి మాట్లాడుతూ ఆయన మృతి నారా కుటుంబానికి తీరని లోటన్నారు.కార్యక్రమంలో తోట పార్థసారధి,తెదేపా పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి,నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎర్రగుంట్ల భాగ్యరావు,మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర,తోట సాంబశివరావు,పేరం ఏడుకొండలు,జొన్నాదుల బాలకృష్ణ,రంగశెట్టి పెద్దబ్బాయి,సీనియర్ మహిళా నాయకురాలు ఎలమంచిలి పద్మజ,వాసా పద్మ తదితరులు పాల్గొన్నారు.



## భారీ గజమాలతో చిల్లపల్లిని సత్కరించిన చిట్టెం అవినాష్

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** ఏపి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన మిద్దె సెంటర్ నుంచి భారీ ర్యాలీగా ఆటోనగర్‌లోని ఏపిఎంఎస్ఐడిసి కార్యాలయానికి చేరుకున్నారు.జన సైనికులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ ఆకుట్టుకున్నారు.ఆల్ఫాహోటల్ వద్ద చిల్లపల్లి శ్రీనివాసరావును భారీ గజమాలతో ఘనంగా సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీలో చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు.యూత్‌లో మంచి ఫాలోయింగ్ కలిగిన అవినాష్‌కు చిల్లపల్లి కి విధేయుడుగా పవన్ కళ్యాణ్ భక్తుడిగా పేరుంది.

## 108 వాహనానికి సైడ్ ఇవ్వని ఆర్టీసీ బస్సు

అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త : అత్యవసర సేవల నిమిత్తం 108 సహాయంతో రోగులను వివిధ హాస్పటల్స్‌కు తరలించే 108 వాహనానికి గన్నవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అమరావతి చార్మినార్ సెంటర్ నుంచి మద్దూరు డౌన్ వరకు సైడ్ ఇవ్వకుండా బస్సు నడిపారని స్థానిక ప్రజలు మండిపడ్డారు. 108 వాహనం కుయ్..కుయ్..కుయ్ మంటూ గోల పెట్టుకున్నా ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని ప్రజలు అంటున్నారు. 108 వాహనానికి ప్రతి ఒక్క వాహనం సైడ్ ఇవ్వాలని మనం గౌరవించాలని ప్రజలు అంటున్నారు. ఇలాంటి సంఘటన కేరళలో 108 వాహనానికి సైడ్ ఇవ్వకుండా ఓ కారు వ్యక్తి ప్రయాణించడంతో సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు కారు యాజమాని ఇంటికి వెళ్ళి రూ.రెండున్న లక్షలు జరిమానా విధించిన ఘటన మరువకముందే ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో కార్తీకమాసం మూడో సోమవారం చార్మినార్ సెంటర్ నుండి మద్దూరు డౌన్ వరకు ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఇవ్వకపోవడంతో స్థానిక ప్రజలు మండిపడ్డారు. డిపో మేనేజర్ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని డ్రైవర్ పై క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## విజ్ఞానదాయక సమాజ నిర్మాణానికి గ్రంథాలయాలు దోహదం

**గుంటూరు విద్య,నవంబర్ 18,ప్రభాతవార్త :** ప్రజల్లో విజ్ఞానాన్ని పెంచి మంచి ఆలోచనలను పంచడంలో గ్రంధాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని,విజ్ఞానదాయక సమాజ నిర్మాణానికి గ్రంధాలయాలు వారధిగా పనిచేస్తున్నాయని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు.57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖాగ్రంధాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాటాడుతూ జాతీయ స్ఫూర్తికి,విద్యావ్యాప్తికి,ప్రజల్లో ఐక్యతను పెంపొందించడానికి గ్రంధాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు.విశ్రాంత ఉపాధ్యాయిని కొర్రపాటి సువార్త సుహాసిని,విశ్రాంత ఉపాధ్యాయులు బోరుగడ్డ శాంసన్ లు కవులు జంధ్యాల పాపయ్యశాస్త్రి,కొర్రపాటి జేమ్స్ గురించి పరిచయం చేశారు.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గారపాటి రమేష్,మంజుల,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



19-11pg10exHMNWJQE.qxd:19-11pg10exHMNWJQE.qxd 01/01/01 8:14 AM Page 1





# లోపించిన వ్యూహం

## మిడిలార్డర్, పేస్ బౌలింగ్‌లో ఫెయిల్యూర్


## భారత్ జట్టును వెంటాడుతున్న సమస్యలు

**ఢిల్లీ:** భారత్ జట్టులో సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా వ్యూహాత్యంగా వ్యవహరించాల్సి న సమయంలో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవడంలో వెనుకబడిపోతోంది. ఫలితంగా తరచూఅపజయాలను ఎదుర్కొంటోంది. టీమిండియా దక్షిణాఫ్రికాతో 3-1తో టీ20 సిరీస్ గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ జట్టులో ఎక్కువ మంది యువఆటగాళ్లు ఉన్నారు. అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు భారతన వీరిని ఉపయోగించుకుంది. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఇందులో అద్భుత ప్రదర్శన చేసింది. అయితే సిరీస్ గెలిచిన తర్వాతకూడా కొన్ని సమస్యలు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మిడిలార్డర్ తో పాటు, పేస్ బౌలింగ్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. మిడిలార్డర్ విషయంలో భారత్ జట్టు మరింత రాణించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాలో భారత్ గెలిచిన మూడు మ్యాచ్‌ల్లోనూ టాప్ ఆర్డర్ ప్రదర్శనే నిర్ణయాత్మకమైంది. తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ చేయగా, మూడో మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీతో హీరోగా నిలిచాడు. నాలుగో మ్యాచ్‌లో సంజు, తిలక్ ఇద్దరూ సెంచరీతో రాణించారు. బ్యాటింగ్‌తో భారత్ విజయాల్లో టాప్ ఆర్డర్ ఆటగాళ్లు నిర్ణయాత్మకంగా నిలిచారు. అయితే భారతన మిడిలార్డర్ ప్రదర్శన నిరాశపరిచింది. బ్యాటింగ్‌లో రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా ఆశించిన మేర రానించలేకపోతున్నారు. ఈ స్థితిలో మిడిలార్డర్ ఆట తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా సిరీస్ గెలిచినప్పుడు బౌలింగ్‌లో ప్రధానంగా స్పిన్నర్ల బలం ఉంది. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. పేస్ లైన్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఉన్నా కానీ భారత్ జట్టుకు తొలిసారి ఎంపికయిన విజయకుమార్, వైశాఖ్, యశ్‌దయాళ్‌లకు ఆడే అవాకాశం దక్కలేదు. ఖరత్ తదుపరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తో జరగనుంది. ఇందులో భారత్ సీనియర్ ఆటగాళ్లు తిరిగి రానున్నారు. అప్పుడు భారత్ యువ పేసర్లను దూరం పెట్టాల్సి ఉంటుంది. ఇక మిడిలార్డర్‌లో రింకూ సింగ్‌పై టీమిండియా నమ్మకంతో ఉంది. కానీ దక్షిణాఫ్రికాలో మాత్రం మెరవలేకపోయాడు. తిలక్ వర్మ రెండు సెంచరీల ఫామ్‌తో భారత్ రింకూను ఈ ఆటగాడితో భర్తీ చేయవచ్చు. రింకూ సింగ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌తో పాటు, స్పిన్నర్లుగా ఉపయెగపడుతున్నారు. అయితే ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, భారత్ తిలక్ వర్మకు మద్దతు నిచ్చి రింకూ సింగ్‌ను జట్టును తొలగించే అవకాశం ఉంది.

## సిఎం ట్రోఫీ ఇండియా ఛాంపియన్‌గా శివాని, రోహన్



**ఢిల్లీ:** సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా రుత్విక, రోహన్ ద్వయం నిలిచింది. ఈ టోర్నమెంట్ డబుల్‌న విభాగంలో తెలంగాణ అమ్మాయా గద్దె రుత్విక శివాని, రోహన్ కపూర్ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో శివాని-రోహన్ జంట అదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో 21-16,, 19-21, 21-12తో టాప్ సీడ్ అమృత ప్రముదేశ్-అశిత్ సూర్య ద్వయంపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీ దక్కడం విశేషం. మహిళల సింగిల్స్ టైటిల్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ కైవసం చేసుకుంది. గత వారం హైదరాబాద్ వేదికగా జరిగిన ఎన్ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలోనూ ఈ ఐదు విభాగాలోలన భారత్ ఆటగాళ్లకు విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు లభించాయి. తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గా నిలిచిన శివాని, రోహన్ జంట, ఇప్పుడు సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్ టైటిల్‌ను దక్కించుకోవడం గమనార్హం.



# జపాన్‌పై 3-0తో జయభేరి

## ఎదురు లేని భారత్ హాకీ అమ్మాయిల టీమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ లీగ్‌లో ఎదురు లేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. బీహార్‌లో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3-0తో జపాన్‌పై ఘన విజయం సాధించింది. భారత్‌తరపున నవనీత్‌కౌర్ 37వ నిముషం, దీపిక కుమారి 47వ నిముషం, 48వ నిముషంలో గోల్స్ నమోదు చేశారు. ఈ పోరులో తొలి క్వార్టర్ నుంచే భారత్ స్ట్రయికర్లు తమ దాడులకు పదును పెట్టడంతో 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించాయి. 8వ నిముషంలో దీపిక తొలి ప్రయత్నాన్ని ప్రత్యర్థి గోల్‌కీపర్ యూ కుడో చాకచక్యంగా అడ్డుకుంది. మిడ్‌ఫీల్డర్లు కెవేటన్ సలీమా టేటీ, నేహా, షర్మిలా దేవి రెండో క్వార్టర్‌లో చక్కని సమన్వయంతో ఫార్వర్డ్ లైన్‌కు గోల్స్ అవకాశాలు సృష్టించారు.. కానీ జపాన్ రక్షణ పంక్తి అడ్డుకోగలిగింది. దీంతో దీపికి రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో భారత్ ఖాతా తెరచింది. వైస్‌కెప్టెన్ నవనీత్ కౌర్ రివర్స్ షాట్ కొట్టి ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆఖరి క్వార్టర్ మొదలవగానే దీపికి చెలరేగింది. ప్రత్యర్థి రక్షణ శ్రేణిని ఛేదించుకుని గోల్ పోస్టు లక్ష్యంగా దాడులు చేసింది. ఈ క్రమంలో వరుస పెనాల్టీ కార్నర్లను దీపిక గోల్స్‌గా మలిచి భారత్‌ను గెలిచే స్థితిలో నిలిపింది. చివరి వరకూ ఇదే ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్ ప్రత్యర్థికి మాత్రం ఒక్క గోల్ కొట్టకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో దీపిక దూకుడుకు ప్రత్యర్థి డిఫెండర్లు చేతులెత్తేస్తున్నారు. ఈ టోర్నీలోనే ఆమెది అసాధరాణ ప్రదర్శనగా నిలిచింది. నాకౌట్‌కు ముందే దీపిక 10 గోల్స్ సాధించగా, అందులో 4 ఫీల్డ్ గోల్స్, 5 పెనాల్టీ కార్నర్ గోల్స్ ఉన్నాయ. మరొకటి పెనాల్టీ స్ట్రోక్‌తో చేసింది. ఇక ఆడిన మూడు గెలిచిన భారత్ 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలువగా, పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, రజత పతక విజేత చైనా 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# పాక్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవిచూపింది. టీ20లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో 3-0తో ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ అరుమ్ 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, హసీబుల్లా ఖాన్ 24 పరుగులు, షాహిన్ అఫ్రిది 16 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. అరోన్ హార్డీ 3 వికెట్లుతో పాకిస్థాన్ నడ్డి విరచగా, ఆడమ్ జంపా 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్ 2 వికెట్లు, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఇల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 3 వికెట్లు కోల్పోయి కేవలం 11.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. మార్కస్ స్టోయినిస్ 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 61 పరుగులు చేసి పాక్ బౌలర్లను చీల్చిచెండాడు. జోష్ ఇంగ్లిస్ 24 బంతుల్లో 27 పరుగులు, జేక్ ఫ్రెజర్ 11 బంతుల్లో 18 పరుగులు, టీమ్ డేవిడ్ 3 బంతుల్లో 7 పరుగులు, మాథ్యూ షార్ట్ 4 బంతుల్లో 2 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, జహాన్‌దాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచ్‌ల్లో కూడా గెలుపొంది సిరీస్‌ను దక్కించుకోగా, సోమవారం నాటి నామినల్ మ్యాచ్‌లో సైతం పాకిస్థాన్‌ను చిత్తు చిత్తు చేసి పూర్తి ఆధిక్యాన్ని సంపాదించింది.







## రెండో వన్డేలో శ్రీలంక విక్టరీ

### 3 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆతిథ్య శ్రీలంక సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 45.1 ఓవర్లలో 209 పరుగులకే ఆలౌట్ అయింది. మార్క్ చాప్‌మన్ 81 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సలతో 76 పరుగులు, మిచెల్ హే 62 బంతుల్లో 4 ఫోర్లుతో 49 పరుగులు చేసి రాణించారు. లంకక బౌలర్లలో వాండర్సే, తీక్షణ చెరో 3 వికెట్లు తీయగా, అసిత ఫెర్నాండో 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 210 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు లంకేయులు తీవ్రంగా శ్రమించారు. చివరకు 46 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండిస్ 102 బంతుల్లో 6 ఫోర్లు చేసి 74 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీ చేయగా, మిగిలిన వారిలో ఓపెనర్ నిసాంక 28 రుగులు, అవిష్క ఫెర్నాండో 5 పరుగులు, అలసంక 13 పరుగులు, సమరవిక్రమ 8 పరుగులు, కమిందు 0 పరుగులతో విఫమవడంతో లంక 163 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. 83 బంతుల్లో 47 పరుగులు చేయాల్సి ఉండగా, కుశాల్, మహీశ్ తీక్షణ 44 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27 పరుగులు చేయగా, అభేధ్యమైన 8వ వికెట్‌కు అవసరమైన 47 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. బ్రాస్‌వెల్ 4 వికెట్లు, సాంట్నర్, ఫిలిప్స్, స్మిత్ తలా ఒక వికెట్ తీశారు. ఈ నెల 19వ తేదీన ఇదే వేదికపై ఆఖరి వన్డే జరగనుంది. కాగా 2012 తర్వాత న్యూజిలాండ్‌పై శ్రీలంక వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.

# ఇంకెంతకాలం ఈక్విటీ నష్టాలు?

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీనష్టాలను చూస్తున్నాయి. గడచిన వారం రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఈ క్రమంలో వరుస నష్టాలు దేశీయస్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్లను కుదేలు చేశాయి. ఇప్పుడు చాలా మందిలో ఉన్న అనుమానాలు ఏంటంటే ఇంకెన్నాళ్లు ఈ పతనం కొనసాగుతుంది అనేదే. ఈ యేడాది ప్రారంభం నుంచి సెప్టెంబర్ వరకు మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 20శాతం వరకు భారీ ర్యాలీని చూశాయి. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడుదడుకులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్లు ఇటీవలి కాలంలో 10 శాతం మేర కరెక్షన్ చూశాయి. వాస్తవానికి రెండవ త్రైమాసికంలో కార్పొరేట్‌కంపెనీల ఫలితాలు మార్కెట్లను ఇంప్రెస్ చేయలేకపోయాయి. ఇదే క్రమంలో భారతదేశం నుంచి పక్కనే ఉన్న చైనా మార్కెట్లకు విదేశీసంస్థాగత ఇన్వెస్టర్లు తమ డబ్బును తరలించటంతో మార్కెట్లుపతనాన్ని చూస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ట్రంప్ విక్టరీతో డాలర్ సైతం భారీగా బలపడటం మార్కెట్లలో సెంటిమెంట్లను పూర్తిగామార్చేశాయి. గతనెల చివర్లో అంటే సెప్టెంబర్ 29న బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ తన గరిష్ఠస్థాయి నుంచి ఇప్పటివరకు దాదాపు 10 శాతం అంటే 8,553.44 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో మరో సూచి నిఫ్టీ సైతం 10శాతానికిపైగా కరెక్షన్ చూసింది. ఈ క్రమంలో కొందరు మార్కెట్‌నిపుణులు మాత్రం ఓవర్ వాల్యుయే షన్లే దీనికి కారణంగా చెబుతున్నారు. 2024లో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ల నుంచి 2,413 మిలియన్ డాలర్లను వెనక్కితీసుకోగా, తైవాన్‌మార్కెట్ల నుంచి 14,122 మిలియన్ డాలర్లు, థాయ్‌లాండ్ మార్కెట్లనుంచి 3,606 మిలియన్ డాలర్లు వెనక్కి తీసుకున్నారు. అయితే కొరియన్ మార్కెట్లో 5,965 మిలియన్ డాలర్లు, ఇండోనేషియాలో 2,025 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. ప్రస్తుతం విదేశీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల మొత్తం పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో ఏకంగా 12యేళ్ల కనిష్ఠానికి దిగజారాయి. రానున్న కొద్ది రోజుల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెలలో మొదటి 15 రోజుల కాలంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏకంగా రూ.22,420 కోట్ల మేర అమ్మకాలు చేపట్టారు. అదే గత నెలలో వీరి అమ్మకాలు రూ.94,017 కోట్లుగా ఉన్నాయి.



# హోండా కార్లపై డిస్కౌంట్ జాతర



**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం హోండాకార్స్ అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి కార్లపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ జెడ్‌ఎక్స్ ట్రిమ్‌పై రూ.1.26 లక్షల వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఎస్ ట్రిమ్ రూ.96,000 తగ్గింపుతో లభిస్తుండగా, అమేజ్ రూ. 86,000 తగ్గింపును అందిస్తుస్తాయి. సిటీ ఈ హెచ్‌ఈవీ కూడా రూ.65,000 వరకు ఇయర్ ఎండ్ తగ్గింపుతో అందుబాటులో ఉంది. భారత దేశంలో హోండాకు సంబం ధించిన ఫ్లాగ్లిప్ ఉత్పత్తి అయిన ఎలివేట్ ఎస్‌యూవీ జెడ్‌ఎక్స్ ట్రిమ్‌పై రూ.86,000 తగ్గింపును అందిస్తుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీకు సంబంధించిన ఎస్‌వీ, వీ, జెడ్ ట్రిమ్స్‌పై రూ.76,000 వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ భారతదేశంలో రూ.7.19 లక్షల నుంచి రూ.9.95 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హోండా సిటీ రూ.11.82 లక్షల నుండి రూ.16.35 లక్షల (ఎక్స్ షోరూమ్), సిటీ ఈహెచ్‌వీ రూ.19 లక్షల నుండి రూ. 20.55లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులోఉన్నాయి. హోండా ఎలివేట్ ధరలు రూ.11.69 లక్షల నుంచి ప్రారంభమై రూ.16.43 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉన్నాయి. హోండా అమేజ్‌ను భారతదేశంలో పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. బ్రాండ్ ఇటీవలే సబ్ కాంపాక్ట్ సెడాన్‌కు సంబంధించిన కొత్తవెర్షన్ డిజైన్‌స్కెచ్‌లను షేర్ చేసింది. కొత్త అకార్డ్, సివిక్, సిటీవంటి బిగ్ సెడాన్లు హోండా లైనప్‌లను కొత్తఅమేజ్ డిజైన్ తలపించేలా ఉంది. 2024 అమేజ్ ఇంటీరియర్ కూడా సవరించేఅవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కొత్త లేఅవుట్ ఉంటుంది. హోండాఅమేజ్ లేటెస్‌వెర్షన్ కొన్ని నెలల్లోనే భారత దేశంలో లాంచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. హోండా సిటీకు సంబంధించిన జెడ్‌ఎక్స్ ట్రిమ్ రూ.1.07లక్షల తగ్గింపుతో లభిస్తుంది. అయితే ప్రీమియం సెడాన్ యొక్క ఇతర ట్రిమ్‌లు రూ.92,000 వరకు ప్రయోజనాలను అందిస్తున్నారు.

# చైనాలో 5.9% తగ్గిన ఇళ్ల ధరలు



**చైనా, నవంబరు 18:** చైనాలో కొత్త ఇళ్ల ధరలు భారీగా తగ్గుతున్నాయి. గతేడాది అక్టోబరు నెలతో పోలిస్తే ఈ సారి గృహాల ధరలు 5.9 శాతం పడిపోయాయి. అంతకుముందు సెప్టెంబరులో ఇది 5.8 శాతం పడిపోయింది. వరుసగా గత 16 నెలల నుంచి కొత్త ఇళ్లధరలు తగ్గుతుండడం విశేషం. 2015 అక్టోబరు నెలతో పోలిస్తే యేడాది ప్రాతిపదికన గత తొమ్మిదేళ్లుగా వీటి ధరలు భారీగా తగ్గిపోతున్నాయి. అయితే చైనా ప్రభుత్వం వీటి ధరలను స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఒక నివేదిక ప్రకారం, చైనాలోని ప్రధాన నగరాలతోపాటు టైర్2, టైర్3 పట్టణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా తగ్గిపోయింది. దాంతో కొత్త ఇళ్ల ధరలు క్షీణిస్తున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో ఇది మారనుంది. రానున్న రోజుల్లో గృహాల ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని 75.9శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇటీవల చేసిన సర్వేలో 70 నగరాల్లో కేవలం మూడింటిలో మాత్రమే అక్టోబరు నెలలో గృహాల ధరలు పెరిగాయి. చైనాలోనే అతిపెద్ద కంపెనీగా పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థ ఎవర్‌గ్రాండ్ గ్రూప్ 2021లో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దాని ప్రభావం చైనాపై బలంగానే ఉంది. ఆ సంక్షోభం తర్వాత చైనా ప్రాపర్టీ సెక్టార్‌కు మద్దతుగా కొన్ని విధానాలు ప్రవేశపెట్టింది. ఈ విధానాల ప్రభావం త్వరలోచూడబోతున్నామని ప్రభుత్వం తెలిపింది. రానున్నరోజుల్లో ప్రాపర్టీ మార్కెట్ స్థిరీకరించబడుతుందని ధీమావ్యక్తం చేసింది.

# ఓపెన్‌ఎఐతో పోటీకి సరికొత్త ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా.. చైనాతో పోటీ పడేందుకు కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ఓపెన్ఎఐ పిలుపునిచ్చింది. దీనికోసం యూఎస్ దాని మిత్రదేశాలు కలిసి పనిచేయాలని కోరింది. వాషింగ్టన్‌లో జరిగిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన ఓపెన్ ఎఐ కొత్త పాలసీ బ్లూప్రింట్‌లో ఈప్రతిపాదన. ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్‌లో అమెరికా తన అధిక్యాన్ని ఎలా కొనసాగించాలో ఓపెన్ఎఐ వివరించింది. ఇదే జరిగితే ఎస్ మిత్ర దేశాలు లేదా యూదులు గ్లోబల్ నెట్ వర్క్ కూడా పెరుగు తుంది. చైనానుంచి మనదేశాన్ని, మిత్ర దేశాలను రక్షించుకోవడానికి ఎఐ అవశ్యకతను కూడా ఓపెన్ఎఐ ఫ్లోర్. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి ఎఐఒ అద్భుతమైన అవకాశం అని, ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఎఐను అందించడం, ఇంకా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడం కూడా ఎఐ ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. ఎఐను అభివృద్ధి చేయడానికి అవసరమైన చిప్పపవర్, డేటా సెంటర్ల సరఫరాను విస్తరించేందుకు ఓపెన్ఏఐ గతంలో కూడా ప్రయత్నించింది. దీనికోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సామ్ ఆల్ట్మన్ యూఎస్ అధికారులతో సమావేశమైప్రణాళికను రూపొందించారు. ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎఐను అభివృద్ధి చేయడానికి సుముఖతచూపిస్తున్నారు.




# ఐపిఓకు సిఐఇఎల్ హెచ్‌ఆర్

**ముంబై, నవంబరు 18:** సిఐఇఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ కంపెనీ ఐపీవోకు వస్తోంది. వాస్తవానికి ఇదొక హ్యూమన్ రిసోర్సెస్ కంపెనీ. ఈ ఇండస్ట్రీ నుంచి వస్తున్న రెండవ ఐపీవో కావటం దీని ప్రత్యేకత. దీనికి ముందు తొలుత హెచ్‌ఆర్ సొల్యూషన్ సంస్థ టీమ్‌లీజ్ సర్వీసెస్ మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా మార్కెట్ల నుంచి రూ.450 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీమ్ లీజ్ కంపెనీ కేవలం రిక్రూట్మెంట్ సేవలను మాత్రమే అందిస్తుంది. అందుబాటులో ఉన్న ఐపీవో ఫైలింగ్స్ సమాచారం ప్రకారం కంపెనీ మొత్తం రూ.450 కోట్లను సమీకరించాలని చూస్తుండగా, ఇందులో దాదాపు రూ.350 కోట్లకు ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని తెలుస్తోంది. మిగిలిన భాగం ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐపీవోకి ముందు కంపెనీ తొలిసారిగా తన వార్షిక ఆదాయం రూ.1000కోట్ల మార్కును దాటడం గమనార్హం. అలాగే దాదాపు నెల కిందట కంపెనీ ముంబైకి చెందిన థామస్ ఎసెస్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కొనుగోలు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 3సంస్థలను కొనుగోలుచేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. పాండియరాజన్ కరుప్పసామి, హేమలత రాజన్, ఆదిత్య నారాయణ్ మిశ్రా, సంతోష్ కుమార్ నాయర్, దొరైస్వామి రాజీవ్ కృష్ణన్ కంపెనీ ప్రమోటర్లుగా ఉన్నారు. వాస్తవానికి 2015లో స్థాపించబడిన సిఐఇఎల్ కంపెనీ చెన్నై కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. కేవలం 9 ఏళ్ల కాలంలోనే కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి తన ఐపీవోను ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశ వ్యాప్తంగా 43 నగరాల్లో 92 కార్యాలయాలు ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వివిధ రంగాల్లోని 3,958 కంపెనీలకు సేవలను అందించింది. కంపెనీ ఆదాయంలో 52 శాతం ప్రస్తుతం టాప్20 మంది కస్టమర్ల నుంచి పొందుతోంది. కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1.12 కోట్లు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.4.14 కోట్ల రుణ చెల్లింపులను కలిగి ఉంది. తన అనుబంధ సంస్థల్లో మిగిలిన వాటాను కొనుగోలు చేయడానికి కంపెనీ 2527 ఆర్థిక సంవత్సరంలో మరో రూ.22 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇక్రా పేర్కొంది.




# వాణిజ్యం

## ఎన్‌పిఎస్ స్కీమ్ కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 18:** కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగమైన వారందరికీ అలర్ట్. ఎన్‌పీఎస్ పథకానికి సంబంధించి కేంద్రం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (ఎన్‌పీఎస్ అమలు)రూల్స్ 2021 పరిధిలోని రూల్ 10 కచ్చితంగా పాటించాలని సెంట్రల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ విభాగం. ఈ ఆదేశాల ప్రకారం నేషనల్ పెన్షన్ సిస్టమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా పాత పెన్షన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందాలంటే సూచించిన పనులను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఉద్యోగి రెండు ఫామ్స్ సబ్మిట్‌చేయాల్సి ఉంటుందని డీఓపీపీడబ్ల్యూ స్పష్టం చేసింది. వాటి గురించి తెలుసుకుందాం. ఈ మేరకు అక్టోబర్ 25, 2024 రోజునే ఆఫీస్ మెమోరండం జారీ చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021లోని రూల్10 ప్రకారం, ఎన్‌పీఎస్ పథకంలోకి వచ్చే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరే సమయంలోనే తమకు పెన్షన్ ఏ విధంగా రావాలనేదానిపై ఆప్షన్ ఎంచుకోవాలి. ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ ఎక్స్‌ట్రార్డినరీ పెన్షన్ రూల్స్ కింద పెన్షన్ అందుకునేందుకు ఫామ్1 సబ్మిట్ చేయాలి. విధుల్లో చేరేసమయంలోనే ఫామ్1 సబ్మిట్ చేయడం ద్వారా సర్వీసులో ఉండగ మరణించినా, రిటైర్మెంట్ సమయంలో రావాల్సినబెనిఫిట్స్, పెన్షన్ వస్తుందనిపేర్కొంది. మరోవైపు, కొత్తగా ఉద్యోగంలో చేరిన వారైనా లేదా ఇప్పటికే చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారైనా నేషనల్‌పెన్షన్‌సిస్టమ్‌లో ఉన్నట్లయితే వారు సైతం ఫామ్ 1 సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ విధుల్లో చేసేటప్పుడు పెన్షన్ బెనిఫిట్స్ ఆప్షన్ ఎంచుకునేందుకు ఈ ఫామ్ 1 అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలు సైతం వేరే ఫామ్‌ద్వారా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అందుకు వారు ఫామ్2ను ఎంచుకోవాలి. ఫామ్1తో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో ఫామ్ 2 హెడ్ ఆఫీసులో అందించాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14